Issued on 18-10-1957

VOL. V
No. 8

26th July, 1957
(Friday)

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Part II—PROCEEDINGS OTHER THAN QUESTIONS AND ANSWERS

CONTENTS

	PAGES
ADJOURNMENT MOTION RE: PRESENCE OF WILD ANIMALS IN YELLANDU TQ. —*Disallowed*	... 658
BUDGET-DEMANDS FOR GRANTS	... 659-753
Demand No. XXIII-Industries—Rs. 1,63,49,200	
Demand No. XXXIV-R.T.D.—Rs. 1,85,37,500	
Demand No. XI-Capital Outlay on Industrial Development—Rs. 2,09,08,800	
Demand No. XLIV-Other State Works—Rs. 69,08,800	
Demand No. XLV-R.T.D.—Rs. 40,60,500 —Passed	

NOTE: *At the commencement of the speech denotes confirmation from the Member not received in time.

PRINTED BY AJANTA PRINTERS, SECUNDERABAD
FOR THE DIRECTOR, GOVERNMENT PRINTING PRESS
ANDHRA PRADESH, HYDERABAD.

1957

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[*Part II—Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Fortieth Day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 26th July, 1957

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

ADJOURNMENT MOTION RE: PRESENCE OF WILD ANIMALS IN YELLENDU TALUK

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు ఒక వాయిదా తీర్మానాన్ని శ్రీ కె. యల్. నరసింహారావుగారు యిచ్చారు.

"ఈ సంవత్సరం అన్నిప్రాంతాలలోనూ అప్పుడే క్రూరమృగముల దాడి ప్రారంభమైనది. ఇల్లెందు తాలూకా, చీమలపాడు అనే గ్రామంలో బంజాడి రాములు అనేవానిని పెద్దపులి చంపివేసినది. అడవిప్రాంతంలోనివారు ఆత్మరక్షణకుగాను ఆయుధాల నుంచుకొనుటకు ప్రభుత్వంవారు licence లు ఇవ్వ నిరాకరించడం సర్వసామాన్యమైనది. ఇది ప్రజలలో తీవ్రఅలజడికి, ఆందోళనకూ కారణభూతమైనది. ఇది చాలా ముఖ్యం, అత్యవసరమైన విషయం, కావున సభాసమావేశమును వాయిదావేసి ఈ విషయమై చర్చించుటకు అవకాశ మీయవలెను."

It is not a matter of urgent public importance. ఇది మామూలు ప్రశ్న. పెద్దపులులు ప్రతి ఏటా వస్తున్నాయి, మనుష్యులు ప్రతి ఏటా చస్తున్నారు.

ఆయుధాల ప్రశ్న ఎప్పుడూ వుండనేవున్నది. ఈ విషయంలో ప్రభుత్వంవారు ఆలోచిస్తారు. అయినా పోలీసు డిమాండు వచ్చినప్పుడు general గా సభ్యులు ప్రశ్నలువేస్తే, హోంశాఖా మంత్రిగారు ఆయుధాలను ఎవరికిస్తారో, ఎవరికి ఇవ్వరో ప్రభుత్వ పాలసీ ఏమిటో— అన్నీ చెబుతారని తలుస్తాను. అందువల్ల ఇది యిప్పుడు కొట్టివేయడమైనది.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లందు-జనరల్) : ఈ విషయంలో మంత్రిగారు ఏమి చెబుతారో......

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు ఏమి చెబుతారో ఇప్పుడు అడగవలసిన పనిలేదు. పోలీసు డిమాండు వచ్చినప్పుడు general గా అడగండి, మంత్రిగారు general గా సమాధానం చెబుతారు. కాబట్టి యిది వాయిదా తీర్మానం కాదని నేను declare చేశాను. అందువల్ల మంత్రిగారిని ఇప్పుడు పిలవవలసిన అవసరంలేదు.

BUDGET — DEMANDS FOR GRANTS

Mr. Speaker: The hon. Chief Minister will now move his Demands,

The Chief Minister (Sri N. Sanjeeva Reddi): Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move:

"That a sum not exceeding Rs. 1,63,49,200 be granted to the Government under Demand No. XXIII—Industries."

"That a sum not exceeding Rs. 1,85,37,500 be granted to the Government under Demand No. XXXIV — Road Transport Department."

"That a sum not exceeding Rs. 2,09,08,800 be granted to the Government under Demand No. XL—Capital Outlay on Industrial Development."

"That a sum not exceeding Rs. 69,08,000 be granted to the Government under Demand No. XLIV—Other State Workers."

"That a sum not exceeding Rs. 40,60,500 be granted to the Government under Demand No. XLV–Road Transport Department."

Mr. Speaker: Motions moved.

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, ఈ డిమాండులోని ముఖ్యమైన విషయాలు సభ్యులందరికీ ముందుగానే తెలియాలనే ఉద్దేశంతో detailed information అంతా నిన్ననే సభ్యులకు అందజేశాను. ముఖ్యంగా, పెద్దపెద్ద పరిశ్రమలు ఎట్లా ఉన్నాయి; ఏయే పరిశ్రమలలో ప్రభుత్వడబ్బు ఎంత ఉన్నది; అవి ఎట్లా పనిచేస్తున్నవి, ఏమైనా ఆదాయం వస్తున్నదా, అవే విషయాలన్నీ

చిన్న పరిశ్రమలను గురించీ పెద్దపరిశ్రమలను గురించీ ఏమీ దాపరికం లేకుండా **detailed** గా సభ్యులకు అందజేశాను. మిత్రులు చదివేవుంటారనుకొంటాను. ఇందులో కొన్నిపరిశ్రమలు బాగానే పనిచేస్తున్నాయి. సింగరేణి, బోధన్ లాంటివి కొద్దిగా పనిచేస్తున్నాయి. ప్రాగాటూల్సు బాగా పనిచేస్తున్నదని చెప్పడానికి వీలులేదు కాని సర్దైనదారిలో పడే పరిస్థితులున్నాయి. **Sir Silk,** సిరిపూర్ పేపర్ మిల్స్ మొదలైనవాటిలో ఇప్పుడిప్పుడే బాగా జరపడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని పరిశ్రమలు చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నాయి, యాజ్ బెస్టాస్, ఆల్విన్ మెటల్ వర్క్సు, గ్లాస్ ఫ్యాక్టరీస్ వీటికి మూలధనాన్ని కూడా రద్దుచేసికొనే పరిస్థితి ఏర్పడినట్లు కనబడుతున్నది. మూలధనాన్ని రద్దు చేయకపోయినా, కనీసం వాటికివున్న విలువ పూర్తిగా తగ్గించి కొత్తగా మూలధనం ఏర్పాటు చేస్తేతప్ప ఆ పరిశ్రమలు నడిచేటట్లు లేవు. అభివృద్ధి అంతకంటేకావు. ఈ విషయాలన్నీ సభ్యులకు ముందుగానే తెలియచేశాను.

ఇక నేను చిన్నపరిశ్రమల గురించి చెబుతాను. గృహ పరిశ్రమలు, **Small Scale Industries** గురించి ప్రశ్నలరూపకంగా అడిగినప్పుడు నేను సమాధానాలు చెప్పాను. అఖిలభారత ప్రభుత్వం వీటికి కొద్దిగా సహాయం చేస్తోంది, ఈ పరిశ్రమలకు వచ్చే సహాయం చాలా తక్కువ. సంవత్సరానికి దాదాపు 4 లక్షలు మాత్రమే మనకు ఈ పరిశ్రమలకుగాను కేటాయించడం జరుగుతున్నది. అందులో 6 లక్షలు **grant** క్రింద, మిగిలిన 18 లక్షలు అప్పుగానూ మంజూరు చేయడమైనది. ఇది చాలా చిన్నమొత్తం. అప్పు, గ్రాంటు రెండూకలిపి దాదాపు 24 లక్షల రూపాయలు మాత్రమే యిస్తే, పరిశ్రమలు నడవడం కష్టమౌతున్నది. మొన్న ప్రశ్నలరూపంగా వచ్చినప్పుడు జవాబు చెబుతూ, వీటికి, మరికొన్ని **small scale industries** కూ ఇంకా హెచ్చుసహాయం కావాలని చెప్పాను. **Radio spare parts, cycle spare parts** విషయమై వాటిని తయారుచేసుకోడానికి ఫ్యాక్టరీ పెట్టించాలనీ, **fractional horse power engines** కూడా తయారు చేయించేందుకు చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పాలనీ, నెల్లూరులోనో, విజయవాడలోనూ, హైదరాబాదులోనూ పెట్టవచ్చునని చెప్పాను. ఇవన్నీ మేము **recommend** చేసి పంపినాము. ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. వారు అప్పుగానో, గ్రాంటుగానో మనకు యిచ్చే విషయమై త్వరగా ఉత్తరువులు వస్తే యిప్పుడు మనం అనుకున్న పరిశ్రమల కంటె హెచ్చుగా ప్రారంభించడానికి వీలవుతుంది. **Cottage Industries** విషయమై కూడా **schemes** పంపినాము. కాని అందులోని కొన్ని **schemes** మాత్రమే**sanction** చేయబడినాయి. ఎక్కువ డబ్బు లేనందువల్ల హెచ్చు స్కీములు **sanction** చేయడం జరగలేదు. ఇది తెలంగాణా పరిస్థితి. మేజర్ ఇండస్ట్రీస్ గురించిన విషయాలన్నీ నిన్న **circulate** చేశాను కనుక వాటి విషయమై ఇప్పుడు నే నేమీ చెప్పుటలేదు.

ఆంధ్ర ప్రాంతంలో చక్కెర, సిమెంటు ఫ్యాక్టరీలు ముఖ్యమైన పరిశ్రమలు. ఇంకా ఆంధ్ర పేపర్ మిల్లు, సిరమిక్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అక్కడ చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఆ రెండే. మిగిలినవన్నీ public sector లో గాని, private sector లో గాని co-operative basis మీదగాని నడుస్తున్నాయి. ఇప్పటి కప్పుడే production లో వున్న Cement Factories రెండు. అవి మంగళగిరి దగ్గర ఒకటి, విజయవాడ దగ్గర మరొకటి ఉన్నాయి. ఇవిగాక, అయిదారు సిమెంటు కంపెనీలు licences సంపాదించు కొన్నాయి. కాని ఇంకా production ప్రారంభించలేదు. అవి ఎక్కడెక్కడ పెట్టినది, ఎవరెవరికి licences యిచ్చినదీ నేను నిన్న circulate చేసిన statement లో లేవు కాబట్టి వాటి విషయం చెబుతాను. రామకృష్ణ సిమెంట్ లిమిటెడ్, మాచర్ల- లక్ష టన్నులు; ఆంధ్ర సిమెంట్స్, నడికూడి- 1,95,000 టన్నులు. మెసర్స్. పి. యస్. నారాయణ, ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, విజయనగరం- లక్ష టన్నులు. రాయలసీమ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కమలాపురం, కడప జిల్లా- 1,26,000 టన్నులు. పాండ్యం సిమెంట్స్ లిమిటెడ్- 62,740 టన్నులు. Associated Cements Limited, యర్రగుంట్ల-6,700 టన్నులు, Associated Cement Company Limited, అదిలాబాదు జిల్లా- 1,30,000 టన్నులు. ఈ కంపెనీలు ఆయాస్థలాలలో ఏర్పాటు చేయడానికి licences యివ్వబడినాయి. అవి ఏర్పడి, త్వరలోనే పని ప్రారంభిస్తాయని ఆశిస్తున్నాము. కొన్ని కంపెనీలకు మొత్తాలు రావడం, వాటికి కావలసిన బిల్డింగ్స్ కట్టుకోవడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఇన్ని సిమెంటు కంపెనీలను, స్థాపించుకున్నా సిమెంటు ధర పెరిగిపోతుందే? అన్న ప్రశ్న వస్తుంది. Black market లో హెచ్చు ధరలకు అమ్ముతున్నారనే ప్రశ్న కూడా వస్తుంది. ఇది మన ఒక్క రాష్ట్రానికే సంబంధించినది కాదు. All India Pool లో మనకు వచ్చిన allotment ను బట్టి తీసుకోవాలి గాని మనరాష్ట్రంలో హెచ్చుగా ఉత్పత్తిచేస్తున్నాము, కాబట్టి సిమెంటు అంతా మనమే వాడుకోవచ్చు అనే పద్ధతి నమసరించడానికి వీలులేదు. అయినా మన రాష్ట్రంలో ఈ సిమెంటు కంపెనీలన్నీ త్వరలోనే ఏర్పడి ఉత్పత్తి ప్రారంభిస్తున్నందుకు మనం సంతోషపడాలి. పంచదార మిల్లుల విషయం అందరకూ తెల్సినదే. ఇప్పుడున్న మిల్లులు చాలా బాగాపనిచేస్తున్నాయి. మంచి లాభాలు సంపాదిస్తున్నాయంటున్నారు. బోధన్ చక్కెరమిల్లుకు కూడా హెచ్చులాభాలు వస్తున్నట్లు నిన్న నేను circulate చేసినదాంట్లో తెలియజేశాను. సంవత్సరానికి దాదాపు 40 లేక 50 మిలియనులు లాభంవస్తున్నది. డివిడెండ్సు కూడా హెచ్చుగానే పంచబడుతున్న విషయం మీకందరికి తెలుసును. "వచ్చేలాభం అంతేనా? దానికి రెండు రెట్లు రావచ్చునే" అని చెప్పవచ్చు. కాని అది వేరు విషయం. బోధన్ ఫ్యాక్టరీనిగురించి ఎంతో కాలా పరిశీలనచేసి, అది చక్కగానే నడుస్తున్నప్పటికిన్నీ చాలా complaints వస్తున్నందు

వల్ల దానిలోని సత్యాసత్యాలను తెల్సుకొనడం కష్టమై, అందులో ప్రభుత్వం shares హెచ్చుగా ఉన్నందువల్ల ప్రభుత్వం స్వాధీనములోనే ఎందుకు వుంచుకో కూడదు అనే ఉద్దేశంతో ప్రభుత్వం పరిశీలిస్తోంది. దానిని Hyderabad Construction Company కివ్వటం ఏమిటి, వారు మళ్ళా ఇంకెవరికో ఇవ్వడం ఏమిటి ! ఈ రకంగా మారుతూంటే ఏ వ్యక్తో దానికి సర్వాధికారిగా ఉండడం మంచిది కాదేమోనని, ప్రభుత్వధనం అధికంగానున్నది కాబట్టి ప్రభుత్వమే స్వాధీనంచేసు కోడం బాగుంటుందని మంత్రులందరమూ కలిసి ఆలోచించాము. Managing Agencies ను 2, 3 ఏండ్లముందుగానే తొలగించి అనవసరంగా తొందరపడి తీసుకోవడంకంటే, ఇప్పుడు మన ఉద్యోగస్థుని ఒకనిని ఆ factory ని manage చేయుటకు అక్కడ నియమించి, managing agents కు 1 సంవత్సరం నోటీసు యిచ్చి terminate చేస్తే, తరువాత రెండు ఏండ్లు మాత్రమే ఉంటుంది కాబట్టి మనం నియమించిన ప్రభుత్వోద్యోగి ద్వారానే కార్యక్రమాన్ని నడిపించుతూ, వారి దగ్గరనే ఆ మిల్లుపై సర్వాధికారాలు కలిగిఉండేటట్లు చేస్తే మనం అను కున్నపని బాగా నడవవచ్చు. హెచ్చుఆదాయం రావచ్చు. కాబట్టి మేనేజింగ్ ఏజంట్లను ఒక ప్రభుత్వోద్యోగిని ఆ కార్యకలాపాలు నడిపించేందుకు అక్కడ నియమించడం మంచిదనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.

ఇక Bodhan Sugar factory కి సంబంధించిన 15, 16 వేల ఎకరాలలో, అక్కడ sugar cane ఉత్పత్తి అవుతున్నది. దానికిగాను managing agents అందరు ఏర్పాటుచేసుకున్న అధికార్లు ఎంతోమంది ఉన్నారు. అక్కడ ఉత్పత్తి చేస్తున్న చెరకుయొక్కధర చుట్టుప్రక్కలరైతులు తెస్తున్నధరలతో పోల్చిచూస్తే factory వారు ఉత్పత్తిచేస్తున్న చెరకుయొక్కధర హెచ్చుగాఉంది. Cost of production విపరీతంగావుంది. వేలకువేలు ఎకరాలు సాగుచేస్తున్నప్పుడు cost of production న్యాయంగా తగ్గాలి. కాని తగ్గకుండా రైతుచేసుకునే దానికంటే హెచ్చుగాఉన్నది. దానికికారణమేమో విచారిస్తే, top heavy administration అని జీతభత్యాలు ఎక్కువగా ఉన్నవని తెలిసింది. అక్కడ సంపూర్ణంగా పరిశీలనచేశామని చెప్పకపోయినా, మొత్తానికి అలాంటిలోపాలు కొన్ని ఉన్నవని తెలియవచ్చింది. దాన్ని manage చేయడానికి, ఈ factory కి వుండే 15 వేలఎకరాలు వేరుచేసి, అంటే factory కి ఎలైడ్ (allied) పెట్టకుండా దాని administration కి పూర్తిగా వేరుచేసి, దానిని control చేయడానికి అక్కడ ఒక ప్రభుత్వోద్యోగిని నియమిస్తే బాగుంటుందనే నిశ్చయానికి ప్రభుత్వంవచ్చింది.

ఇక సింగరేణి విషయంలో అక్కడ ఉత్పత్తిబాగానేఉన్నది, ఆదాయం కూడా బాగానేఉన్నది. దానిని ప్రభుత్వం ఎవరికీ ఒప్పచెప్పలేదు. ఒక ప్రభుత్వో ద్యోగిద్వారా ఈపనిఅంతా చూడబడుతోంది. వారు కొన్నిఏళ్ళుగా అక్కడ

ఉన్నారు. Three months notice తో వారి serviceను terminate చేయవచ్చు. Production బాగానేఉందిగాని cost of production విపరీతంగా ఉన్నది. అందువలన బీహార్ నుంచి మంచిబొగ్గు తెచ్చుకొనడం ఎక్కువఅవుతున్నది. ఇక్కడ తయారవుతున్నబొగ్గు అంతమంచిదికాదు అంటున్నారు. కనుక యింకా హెచ్చుగా production increase చేస్తే ఎక్కువ లాభకరంగా ఉంటుంది. అందువలన యిప్పుడు జరుగుతున్నదానికన్నా production ఎక్కువ చేయడానికిగాను అఖిలభారత ప్రభుత్వంవారు దానికి కావలసిన డబ్బుయివ్వడానికి దాదాపు అంగీకరించారని చెప్పవచ్చు. దాదాపు 6 కోట్ల రూ॥లు అధికంగా మనం invest చేస్తే production పెంచి, హెచ్చులాభంవచ్చేటట్లు చేయవచ్చు. ఈ సం॥రం మెషినరీకి, తదితర ఖర్చులకు 65 లక్షల రూ॥లు కావలసియుంటుంది. ఈ విషయాన్ని వెంటనే ఢిల్లీప్రభుత్వానికి తెలియబరచినాము. అందుకుకావలసిన పరికరాలకు 10 లక్షల రూ॥లు కావాలని వ్రాస్తే ఆ మొత్తం వెంటనే వచ్చింది. ఆ మొత్తంయివ్వడంవల్ల ఢిల్లీప్రభుత్వం commit అయిందన్నమాట. తాముకూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్పత్తి పెంచడానికి అంగీకరించారని యిందువలన దృఢంగా చెప్పవచ్చు. నేనుచెప్పినట్లు ఈ అల్విన్ మెటల్ వర్క్సు, ఎస్ బెస్టాస్ మొదలైనవి యింకా 3, 4 ఫ్యాక్టరీలు వున్నవి వాటిని సరిచేసేమార్గంకొరకు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. షేర్ మొత్తాన్ని పూర్తిగా తగ్గించి, రద్దుచేశారు. ఏదో ఒకటి చేయాలి. ప్రభుత్వం అప్పుగా యిచ్చిన షేర్ మొత్తాలుగాక, వాటిని బాగుపర్చాలని యిచ్చిన అప్పు మొత్తాలైనా వెనక్కు వచ్చేమార్గం కనబడడంలేదు. అందుకుగాను నాకు రెండు మార్గాలు కనిపిస్తున్నవి. ఒకటి, share మొత్తాన్ని రద్దుచేసో, తగ్గించో, కొత్తవాళ్ళను share holders గా తీసుకోడం అంటే కొత్తగా మొత్తంవచ్చే మార్గాల్ని ఏర్పరచడం. ఇప్పుడు మనం shares కు call for చేస్తే ఎవరూరారు. Insolvency అవుతున్న company లకు కొత్తగా shares కొనే వ్యాపారస్థులెవరూ ఉండరు. ఆ షేర్ యొక్క వెలను దాదాపు పూర్తిగా తగ్గిస్తే అప్పుడు ఎవరైనా రావడానికి అవకాశం ఉంటుంది. ఆ మొత్తంతో ఏమైనా బాగుపరచే మార్గాలుంటే చూచుకోవడం ఒక మార్గం.

ఇక ప్రభుత్వమే invest చేసి, యిప్పుడు మనం direct గా తీసుకున్న కొన్ని లక్షలు వాటిపైన ఖర్చుపెట్టి managing agency స్వాధీనం చేసుకొనడం రెండవ పద్ధతి. కాని నూటికి నూరు పాళ్ళు ఈ company ప్రభుత్వానిది కాదు. లేకపోతే ప్రభుత్వమే ధైర్యంచేసి, 25, 30 లక్షల వరకు ఖర్చుపెట్టి develope చేయడానికి కూడా మార్గాలున్నవి. మేజర్ షేర్లు ప్రభుత్వానికి ఉన్నవిగాని, total గా మనది కాదది. యింకా లక్షల రూ. లు sink చేస్తే అది వ్యాపార రీత్యా న్యాయమనిపించుకుంటుందా అనేది కూడా పరిశీలనలో ఉన్నది. మనం

షేరుయొక్క వెలను తగ్గిస్తే యిప్పుడిప్పుడు ధనంపెట్టి బాగుపర్చడానికి అనేక మంది సిద్ధంగా ఉన్నారు. పూర్తిగా తగ్గించి ఈనాడు మనం నష్టపడితే రేపు ప్రొద్దున్న ఈ వ్యాపారం అభివృద్ధియై ఈ company లు బాగాలాభం సంపాదించే నాటికి మనషేర్లు అన్నిపోయి ఉంటవి. ఈ సందిగ్ధావస్థలో యేమీ నిర్ణయం తీసుకోలేదు. Shares తగ్గించాలనే సలహానచ్చిన ప్రభుత్వం దానిని యింకా అంగీకరించడంలేదు.

సిర్ సిల్కు, సిరిపూర్ పేపర్ మిల్సులో షేర్లు ప్రభుత్వానికి 26%, ఉన్నవి. వాటి విషయం అంతా తెలియచేశాను. Share మొత్తమే కాకుండా ప్రభుత్వం హెచ్చుగా ఆ కంపెనీలకు అప్పులు యిచ్చింది. ఆ అప్పు మొత్తం మాత్రం యిప్పుడు దాదాపు కొద్దికొద్దిగా వస్తున్నది. ఈ 6,3 సం. లలో బిర్లాగారు స్వాధీనంచేసుకున్న తరువాత 30,40 లక్షల రూ. లు అప్పు తీర్చినారు. ఇంకా అప్పుగా రావలసింది చాలాఉంది. దీనిని అభివృద్ధి చేయడానికి యింకా 1,2 కోట్ల రూ. లు ఖర్చుపెడితే అభివృద్ధి చేయడానికి మార్గాలున్నవని చెప్పారు. ప్రభుత్వానికి majority of shares లేవు కాబట్టి ప్రభుత్వం ఖర్చుపెట్ట లేదు. బిర్లావారికి దానిలో shares గాని, interest గాని హెచ్చుగా లేకపోవడంవల్ల వాళ్ళుకూడా డబ్బు invest చేయలేదు. అభివృద్ధి చేయడానికి possibility ఉంది. 50% కన్న ఎక్కువ తీసుకొనడానికి ప్రభుత్వం ఎక్కువ shares కొనాలా లేక మరెక్కడైనా loan సంపాదించాలా అనే విషయాలు కూడా ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది. ఇంతవరకూ ఒక నిర్ణయానికి రాలేదు. ఇప్పటికి మేము తీసుకొన్న నిర్ణయాలు major things ను గురించి మాత్రమే. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, ప్రాగాటూల్సు, సింగరేణి, ఈ మూడింటిలో major shares ఉన్నవి. అందువలన ఈ విధంగా నడపాలని ఒక నిర్ణయానికి వచ్చాము.

ఈ ఇండస్ట్రీస్‌ను మూడు కేటగిరీస్‌గా విభజించవచ్చును. గవర్న మెంటుకు మెజారిటీ షేర్సు ఉన్నవి మొదటి కేటగిరి. మెజారిటీషేర్లు కాకుండా 20 శాతము, 30 శాతము షేర్లు ఉండడం తరువాత లక్షల అప్పులు ఇవ్వడం జరిగినవి రెండవ కేటగిరి. షేర్లు ఏమీ లేవుగాని ఊరికే అప్పులిచ్చినవి మూడవ కేటగిరి. ఆ రకంగా మూడులక్షలో, 4 లక్షలో అప్పులిచ్చిన కంపెనీలు చాలా ఉన్నాయి. నేను నిన్న ఇచ్చిన స్టేటుమెంటులో గౌరవసభ్యులు చూచేఉంటారు. అసలవి తిరిగి వస్తాయని మనకేమీ ఆశలేదు. కృష్ణార్పణమే. వాటివల్ల మనకేదో వస్తుందనికాని ఆ పరిశ్రమలు అభివృద్ధి అవుతవనిగాని ఆశలేదు, అలాంటివి కొద్దిగా ఉన్నాయి. ఐతే అదృష్టమేమంటే, ఇటువంటివాటికి ఇచ్చినవి చిన్న మొత్తాలు. ఒక లక్షో, రెండు లక్షలో, మూడు లక్షలో మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఉన్న పెద్దపరిశ్రమలను సేవ్ చేసుకుంటే వాటిని ఇంకా మంచిపద్ధతులలో నడపటానికి ప్రయత్నంచేస్తూ చిన్నచిన్నవి నిదానంగా చూచుకుందామనే

దృష్టితో పరిశీలన చేస్తున్నాము. దేశంలో పెద్దపెద్ద పరిశ్రమలు తయారవుతుంటే మనకు ఏమీ లేవే అని విచారము పట్టుకున్నది. అన్ని రాష్ట్రములలో ఏవేవో పరిశ్రమలు తయారవుతున్నాయి. మనరాష్ట్రంలో ఒక్కటైనా మేజరు ఇండస్ట్రి పెట్టుకొనలేక పోయినామే అనే బాధకూడా లేకపోలేదు. ఈ విషయములో పూర్వపు హైదరాబాదు ప్రభుత్వము వ్రాసినది. ఢిల్లీకి మేమూ వ్రాశాము. యీ మధ్యన నాల్గయిదు నెలలకు పూర్వము హెవీ ఇండస్ట్రీస్ శాఖమంత్రి శ్రీ షా గారు ఇక్కడకు వచ్చినారు. వారేకాకుండా వారి శెక్రటరీలు ఉద్యోగులూ అంతాకూడా వచ్చారు. వారూ మేమూ కూర్చొని చర్చించుకున్నాము. ఒక విషయం మాత్రము వారు అంగీకరించారు. ఇప్పుడు రోతగా, చెడ్డగా ఉన్న ఇండస్ట్రీస్‌ను బాగుపరచడం ఒకటి. న్యూస్ప్రింటు ఫ్యాక్టరీని బోధన్‌లో పెట్టడానికి మంచి అవకాశాలు ఉన్నాయి కనుక అచ్చట ఆ ఫ్యాక్టరీని స్థాపించడానికి వారు వచ్చిన రోజుననే అంగీకరించారు. బోధన్‌లో న్యూస్ప్రింటు ఫ్యాక్టరీ పెట్టడానికి చాలా మంచి అవకాశాలున్నాయి. అక్కడ చెరుకుపిప్పి ఇప్పుడు బొగ్గుగా వాడుతున్నారు. ఆ పిప్పిని పొయ్యిలో వేసి వంట చెరుకుగా వాడుతున్నారు. ఆ పిప్పి కాగితము తయారుచేయడానికి చాలా మంచిదని అక్కడ పేపర్ మిల్లు పెడితే 20, 30, 50, 100 మైళ్ళనుండి ముడిపదార్థము తెచ్చుకోనక్కరలేదని భావించబడింది. రాజమండ్రి పేపరు మిల్లుకు ఎక్కడనుంచో ఒకటన్ను కేన్ తెస్తే దానికి దాదాపు 200 రూపాయలు ఖర్చు అవుతున్నది. బొంగుఖరీదు తక్కువగా ఉన్నా ట్రాన్సుపోర్టు ఛార్జీలు లేబరు ఖర్చులూ ఎక్కువ అవుతున్నవి. అలాంటి హెచ్చుఖర్చు లేకుండా ఆ పిప్పి బోధన్ వద్ద ప్రక్కనేఉన్నది. ఆ పిప్పితో పేపరు తయారుచేస్తే తక్కువ ఖరీదుతో తయారు కావడానికి వీలవుతుందని అంగీకరించారు. అందులో ఏ 10 ఫ్యాక్టరీలనుంచో పిప్పి తెచ్చుకోనక్కరలేకుండా ఒక పెద్ద గవర్నమెంటు ఫ్యాక్టరీలో ప్రక్కనే పిప్పి ఉండడం అనుకూలంగా కనిపించింది. కాబట్టి యీ కారణంవల్లనే, మనపైన అభిమానము లేకపోయినా, కనీసం అక్కడ న్యూస్ప్రింటు ఫ్యాక్టరీ పెట్టడానికి సదవకాశాలున్నాయని అంగీకరించారు. ఆ విధంగా అంగీకరించినా ఈ షుగర్ ఫ్యాక్టరీవారు కూడా ఏమైనా షేర్లు కొంటారా అని అడిగినారు. షుగరు ఫ్యాక్టరీవారు ఒక కోటిరూపాయల షేర్లు వారి ఫ్యాక్టరీ తరఫున తీసుకోవాలన్నారు. ఆ ఫ్యాక్టరీ తరఫున కోటిరూపాయల షేర్లు తీసుకునేపరిస్థితిలో లేము అని వారు చెప్పినప్పుడు నగదు రూపకంగా 25 లక్షలిచ్చి మిగిలిన 75 లక్షలూ యీ పిప్పికిఇచ్చే ఖరీదునుంచి కొంతభాగాన్ని షేరు కాపిటలుక్రింద అడ్జస్టు చేసేటట్లుగా అంగీకరించాము. అంటే ఈ పిప్పిని పేపరు ఫ్యాక్టరీకి ఇవ్వడమువల్ల షుగర్ ఫ్యాక్టరీకి ఫైర్ ఫుడ్ క్రింద వాడుతున్న మెటీరియల్ పోతుంది. ఆ మెటీరియలు పోవడమువల్ల బొగ్గుతో వర్కు చేయవలసి ఉంటుంది. బొగ్గు కావలసి వస్తున్నది. ఆ బొగ్గు

ఖరీదు పోను మిగిలినదంతా షేరు కాపిటలుక్రింద ఇవ్వడానికి ఒప్పుకున్నాం. అంటే బెగస్ ఖరీదులో మనము కొనవలసివచ్చే బొగ్గుఖరీదు తీసివేస్తే మిగిలినదంతా షేరు కాపిటలుక్రింద ఇవ్వడానికి - అది ఎప్పటికో ఒకప్పటికి 75 లక్షల రూపాయలు షేరు కాపిటలు అవుతుందికదా అని-ఒప్పుకున్నాము. ఆ రకంగా ఏర్పాటు చేసుకొన్నాము. దానిని ఢిల్లీప్రభుత్వంవారు అంగీకరించారు. అన్నిటికన్నా ముఖ్యముగా నేను పలుమార్లు చెబుతున్నాను, ఫర్టిలైజరు ఫ్యాక్టరీ మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కావలెనని. ఎక్కడెక్కడనుంచో ఇక్కడకు ఎరువులు ఇంపోర్టు చేయడంకన్నా, ట్రాన్సుపోర్టు బాటిల్ నెక్ వగైరాలన్నీ ఉన్న యీ సమయంలో ఫర్టిలైజర్సును సకాలంలో రైతులకు ఇవ్వకుండా ఏ రెండు నెలలో, 3 నెలలో ఐనతర్వాత పైరు కోతకు వచ్చే సమయంలో ఫర్టిలైజర్సును సప్లయిచేయడంకన్నా ఇక్కడనే ఫ్యాక్టరీని పెడితే ఇలాంటి ఇబ్బందిలేకుండా ఉంటుందని చెప్పాను. 2, 3, 4 లక్షల టన్నులవరకూ ఫర్టిలైజర్సును కన్స్యూమ్ చేసే కెపాసిటీ ఆంధ్రదేశంలో ఉన్నదని చెప్పాము. పూర్వపు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వము, హైదరాబాదు ప్రభుత్వము కలిసి ఈ విషయంలో వత్తిడిచేశాయి. కొత్తగూడెంలోకాని, విజయవాడలోకాని పెట్టమని కోరినాము. కట్టకడపట ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వములో ఉన్న గోపాలరెడ్డిగారి మంత్రివర్గము "మాకువద్దు విజయవాడలో, కొత్తగూడెంలోనే పెట్టండి, మాకు ఆక్షేపణలేదు" అని చెప్పారు. అటు కొత్తగూడెంకు రాలేదు, ఇటు విజయవాడకూ రాలేదు. ఏవో యితర చిన్న కారణములు పెట్టుకుని యితర రాష్ట్రములకు పోయినాయి. మద్రాసు రాష్ట్రంలోని నెయివెల్లిలో ప్రారంభిస్తామన్నారు, అక్కడ ఏదో రా మెటీరియల్ ఉన్నదనే కారణంవల్ల. కొత్తగూడెంలో పెడితే చాలా అనుకూలంగా ఉంటుందని అనుకుంటున్నాము. దానిని గురించి మరీమరి ప్రస్ చేశాము. కాని అది వచ్చే సూచనలు ఇపుడేమీ కనపడడంలేదు. ఇండస్ట్రియలిస్టును ఎవరైనా ప్రయివేటు సెక్టారులో పెట్టుకుంటే పర్మిషన్ తెప్పించడానికి ప్రయత్నం చేస్తామని మాత్రము చెబుతున్నాను. ఇదికాక ఆంధ్రా పేపరుమిల్లు యొక్క కెపాసిటీని పెంచటానికి మిత్రులు వెంకటరావుగారు ఆంధ్రరాష్ట్రములో ఇండస్ట్రీస్ మినిష్టరుగాఉన్న రోజులలోనే ఆ స్కీము తయారుచేశారు. దానిని గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు కూడా అప్రూవ్ చేశారు. అక్కడ ప్రొడక్షనును ఇంక్రీజు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదీ ఇండస్ట్రీస్ విషయం. మంచి ఇండస్ట్రీసును స్థాపించారిక్కడ. దేశానికి చాలా ఉపయోగకరమైన పరిశ్రమలను ప్రారంభించారు. సదుద్దేశములతో ప్రారంభించారు. ఇది సంతోషింపతగిన విషయం. కాని దురదృష్టవశాత్తూ అవి సరిఅయిన చేతులలో లేకపోవడంవల్లనో, ప్రాపర్ మేనేజిమెంటు లేకపోవడంవల్లనో కొద్దిగా చెడిపోయినాయి. చెడిపోయినదానికి విచారించడం కన్నా, పాతకాలాన్ని గురించి వాపోవడంకన్నా ముందుకాలాన్ని

దృష్టిలో ఉంచుకొని వాటిని బాగుపరచే అవకాశాలున్నాయని మనము సంతో షించవచ్చు.

ఇక మోటారు ట్రాన్సుపోర్టు విషయం ఉన్నది. హైదరాబాదు అన్నిటి లోనూ మునుపటి రోజులలో ముందంజవేసినది. మొట్టమొదటినుంచీ కూడా నేషనలైజ్డ్ ట్రాన్సుపోర్టు ఉన్నది ఇక్కడ. దానిని ప్రభుత్వమే నడుపుతున్నది. రైల్వేస్‌ను కూడా ప్రభుత్వమే నడుపుతుండేది ఆ రోజులలో. రైళ్ళు, మోటార్లు ఒక కంపెనీక్రింద ఫారమ్‌చేసి బాగా నడుపుతూవచ్చినారు. ఇతర రాష్ట్రి ములలో ప్రైవేటు ఓనరులు నడిపే పరిశ్రమకన్నా ఇక్కడ జాతీయంచేసి ఎఫిషెంటుగా నడుపుతున్నారని అనుకునేవారు. టైముకు సరిగా పోవడం, పాసింజెర్లకు సౌకర్యములు ఏర్పాటుచేయడం మంచి వర్కుషాపులను మేన్‌టేన్ చేయడం, డ్రైవర్సుకూ కండక్టర్సుకూ మంచి జీతాలు - ఏ రాష్ట్రములోనూ ఎక్కడా కూడా ఇవ్వలేనంత మంచిజీతాలు, హెచ్చుజీతాలు ఇవ్వడం జరుగుతు న్నాయి. ఇప్పటికీ ట్రాన్సుపోర్టు జాతిపరంగానే ఉన్నది. రైల్వేస్‌నుంచి విడ దీశారు. విడదీసిన దాని ఫలితమేమంటే — రైల్వేలో ఉన్న హెచ్చు జీతాలూ హెచ్చు ఖర్చులూ అట్లనే ఉండిపోయినాయి. చాలా మంది మిత్రులు ఇక్కడ ట్రాన్సుపోర్టు శాఖను గురించి మాట్లాడినారు, మద్రా సులో, ఒక్క పట్టణములో 25 లక్షల రూపాయలు బస్సు వ్యాపారము పైన ఆదాయము వస్తున్నప్పుడు హైదరాబాదు సిటీతో చేర్చి తెలంగాణా ప్రాంతమంతటిలో మోటారు ట్రాన్సుపోర్టును జాతీయం చేసినా, ఎందువల్ల ఇక్కడ ఆరేడు లక్షల రూపాయలు మాత్రమే వస్తున్నదని అడిగారు. ఈ ప్రశ్ననే నేనూ వేసుకున్నాను ముందు. ఇంత పెద్ద దేశంలో ఇన్ని బస్సులు పెడితే ఆరు లక్షలో, ఏడు లక్షలో ఆదాయంరావడం ఏమిటి ? ఒక్క మద్రాసు పట్టణంలో 20 లక్షలకు తగ్గకుండా 22 లక్షలవరకూ ప్రతి సంవత్సరమూ ఆదాయం ఏలావస్తున్నది ? అనేది నాకు అర్థంకావడం లేదు. నేనూ విచారిం చాను. ఇంకా డిటైల్డుగా చూడలేదు. చూడడానికి ఇంకా ప్రయత్నం చేస్తాను. రఫ్‌గా విచారిస్తే దానికి కారణాలు కొన్ని ఉన్నట్లు తోస్తున్నది. ఉద్యోగస్థు లకు, అంటే డ్రైవర్లకూ, కండక్టర్లకూ, క్లీనర్లకూ ఎవరైనా కాని మోటారు ఉన్న వర్కుమెన్‌కు మద్రాసులోగాని, బొంబాయిలోగాని, ట్రాన్సుపోర్టు శాఖలో పనిచేస్తున్న డ్రైవర్సు, కండక్టర్సు, క్లీనర్సు యొక్క జీతాలకన్న ఇక్కడ దాదాపు రెండింతల జీతమివ్వబడుతున్నది. రెండింతలంటే ఎగ్జాక్టుగా కాకపోవచ్చు. హెచ్చు జీతాలివ్వబడుతున్నాయి. కాబట్టి యీ వచ్చే ఆదాయం ఆ రకంగా పోతున్నది. మద్రాసులో చాలా తక్కువ జీతాలు ఉన్నాయి. అను కూలాలు సదుపాయాలు మిగిలిన వసతులు చాల తక్కువని చెప్పారు. దానికి నేను ఒకటి రెండు నిదర్శనాలు నావద్దకు ఫైల్సు వచ్చినప్పుడు చూచాను.

ఎవరో ఒక ఉద్యోగస్తుడు ఎక్కడో ఉంటే— ఆ ఉద్యోగస్తునికివంద రూపాయలు జీతము కావచ్చు. ట్రాన్సుపోర్టు శాఖలో— ఆ ఊరిలో సరయిన స్కూలు లేదన్న కారణంవల్ల ఆ ఉద్యోగస్తుడు తన పిల్లవాళ్ళను హైద్రాబాదుకు పంపిస్తే ఆ పిల్లవాళ్ళకు జీతాలేకాకుండా, మిగిలిన ఎలవెన్సులే కాకుండా, చదువు నిమిత్తం వేరే ఖర్చులు భరించాలి.

జీతాలు, allowances మాత్రమే కాకుండా, చదువు సంధ్యలు వంటి extra-ordinary benefits కొన్ని అందులో ఏర్పాటుచేశారు. ఖర్చుకూడా ఎక్కువగానేఉన్నది. మద్రాసుతోగాని, బొంబాయితోగాని పోల్చిచూచుకొంటె, మన transport ఖర్చు అధికంగానే ఉన్నది. ఈ drivers, conductors విషయములోనే నని నేను అనను. ఇంకా officials లోకూడా క్రిందనుంచి పైవరకుకూడా ఇట్లాగేఉంది. కాని ఆమాత్రానికే ఇంతతేడా రావలెనా, మద్రాసులో వారు ఒక సిటీలోనె ఇన్నిలక్షల రూపాయలు ఆదాయం సంపాదిస్తూంటె, తెలంగాణాలో, అంతాకూడ మనం transport ఏర్పాటుచేసుకొని, హైదరాబాదు సిటీమొత్తానికి buses పెట్టుకొని ఉంటున్నప్పుడు, ఇంతకొద్ది ఆదాయం తీసుకోడంలో ఏమైనా అర్థంఉన్నదా అనే ఆలోచన నాకుకలుగుతుంది. ఈవిషయంలో ఉద్యోగులు ఇచ్చేసమాధానం నాకు తృప్తికరంగాలేదని అనుకొంటున్నాను. దీనిని ఇంకా పరిశీలనచేయాలి. అనుభవజ్ఞుల నెవరినైనా పంపో లేక మన Department లో ఉన్న వారినెవరినైనా పంపో, అక్కడ ఏయే Loopholes ఉన్నాయి, ఎక్కడ ఎంత wastage ఉంది, ఏవిధంగా నష్టమవుతూంది. అని minute details అన్నీ, study చేయాలి. తరువాత మన ఆంధ్ర ప్రాంతములోకూడా బాగాలాభాలు వచ్చేటటువంటి క్రిష్ణా, గుంటూరు వగైరా జిల్లాలకుకూడా ఈ transport extend చేస్తే హెచ్చు లాభము సంపాదించడానికి వీలుఅవుతుంది అని పలువురు మిత్రులు చెప్పుతూఉంటారు. కాని ఇక్కడ transport అభివృద్ధిచేయడానికి ఇంకా హెచ్చుడబ్బుకావాలని కోరినప్పుడు ఢిల్లీప్రభుత్వము అప్పుఇవ్వడానికి అంగీకరిస్తూ దీనికి ఏదో కొన్ని conditions పెట్టారు. దీనిని ఈ రకంగా నడపాలి. దీనికి ఒక corporation పెట్టండి, అదిపెట్టండి ఇది పెట్టండి అని ఏవో conditions పెట్టారు. అప్పుడు ఆ ప్రభుత్వముఈ corporation పెట్టడానికి ఒప్పుకోలేదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత, ఈ ప్రశ్న మాముందుకు వచ్చినప్పుడు, ఈ ప్రభుత్వము కూడా వెంటనే ఈ corporation చేయడానికి అంగీకరించలేదు. కాని ప్రాంతీయ corporation చేయడంవల్ల లాభము ఉంటుందేమో, కొన్నిజిల్లాలలోనైనా బస్సులు జాతీయము చేయడానికి వీలుంటుందేమోనని, ఆవిషయము ఇప్పుడు పరిశీలన జరుగుతున్నది. ఏమైనాసరే, corporation అనండి, జాతీయం అనండి దేనికైన డబ్బుకావాలి. బస్సులు తీసుకొన్నప్పుడు, ఆ బస్సుల యజమానులకు

compensation ఇవ్వాలి. బస్సు రూట్లు అన్నీ స్వాధీనం చేసుకొన్నప్పుడు, రూట్లు మాత్రము తీసుకొని, వారి బస్సులు తీసుకోకపోవడం అన్యాయముగా అగుపడుతుంది. ఆ రూటుపైన ఉన్న బస్సును స్వాధీనం చేసుకోకుండా ఉండ డానికి వీలులేదేమో, అది చట్ట సమ్మతం కాదేమో అనుకుంటాను. కనుక ఆ బస్సు, రూటు, అన్ని స్వాధీనం చేసుకొని, ప్రతి owner కు ఏ లక్ష రూపాయలో pay చేసి, కనీసం కొందరిని share holders గా తీసుకొని corporation గా చేయాలన్నా, రెండు కోట్లు రూపాయలు అయిన ఉంటేనేగాని ఈ పని చేయ డానికి వీలులేదు అని సలహా ఇచ్చారు. ఇప్పటి పరిస్థితులలో దీనికిగాను రెండు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే స్థితిలో మనము లేమేమో అనుకొంటున్నాను. పోనీ, రెండు కోట్లకంటె తక్కువగా పెట్టి, ఏవో కొన్ని రూట్సు మాత్రం, అంటె మచిలీపట్నం లాంటి straight routes ఏవైన కొన్ని మాత్రం తీసుకో డానికి వీలుందేమో అది legal గా examine చేయించాలి. కాని, ఆ bus routes లో ఇప్పుడు ఉన్నవారిని తీసివేయడం అది ఎంతవరకు legal గా ఉం టుందో అదికూడా పరిశీలన చేయాలి. ఇదంతా కొంత confusion లో ఉన్నది. ఏదో file చదువుతూనే అర్థమయ్యే విషయం కాదిది. ఏ చెరువు కట్ట కట్టడమో, లేక ఏ hospital కట్టడమో వంటిది కాదిది. వెంటనే decision తీసుకోడానికి. ఇప్పుడు asbestos వగైరా కంపెనీలలోఉన్న shares యొక్క వెల తగ్గించవలెనా, లేక capital పెంచవలెనా, లేక ప్రభుత్వమే capital పెట్ట కలుగుతుందా అనే సమస్యలపై, నిజం చెప్పాలంటే, నేను ఈనాటికి ఏమి decision తీసుకోలేక పోతున్నాను. నేను ఏదైనా ఒక నిశ్చయానికి వస్తే దానిని Cabinet కు refer చేయడం, మిత్రుల సలహాలు తీసుకోవడం జరుగు తుంది. అవి కొంచెము చిన్న కంపెనీలు కాబట్టి వాటి విషయం తరువాత చూడవచ్చునని నెట్టివేస్తున్నాను. మొదట ఈ పెద్దవి కానిమ్మని, అందులో మనరాష్ట్రము Industries లో అనుభవముగల రాష్ట్రము కాదు. ఈనాడు అన్నీ స్వాధీనం చేసుకొంటె, ఎవరిని వేయాలి అక్కడ మనము? అక్కడ ఎవరినో M. L. As ను appoint చేయడమో, లేకపోతే ఒక కలెక్ట రును తీసుకొనిపోయి, 'ఇదిగో ఈ industries అన్నీ నీకు అప్పజెప్పు తున్నామని' చెప్పడమో కాదు. వారికి ఏమి అనుభవమున్నది? ఇప్పుడు బోధన్ ఫ్యాక్టరీ లో మనం ఒక ఉద్యోగస్థుని నియమించ దలచుకొన్నాము, కనుక అక్కడ ఎవరినో ఒక కలెక్టరునో, లేక, ఎక్కడో retire అయిన ఒక businessman నో, లేక honesty and integrity గల పెద్ద మనిషినో వేయడమా! పెద్దమనుష్యులను వేయవచ్చు, కాని కొంచెము adminis- tration and business experience ఉంటె ఉపయోగమౌంటుంది. ఇవిలేని వాళ్ళను అక్కడ తెచ్చిపెడితే చాలా కష్టము. ఈ industries అన్నీ ప్రభుత్వము స్వాధీనం చేసుకోవాలి అని సులభముగా చెప్పవచ్చుగాని, స్వాధీనం చేసుకొన్న

తరువాత ఏమి చేయాలి? అందులో ఈ కంపెనీలలో ఎంతో నష్టము వచ్చింది. అవి మురిగిపోయినాయి, capital లేదు. అటువంటప్పుడు వీటిని ఏవిధంగా చేయాలి! నిజంగా, ఇలాటి చిన్నచిన్న కంపెనీలను గురించి వెంటనే ఒక నిర్ణయానికి రాలేకపోతున్నానని మాత్రమే చెప్పుతున్నాను. మీరేమైనా సలహా ఇస్తే చాలా సంతోషిస్తాను. పెద్దవాటిని గురించి ఏదో ఒక నిర్ణయం తీసుకొన్నాము. తప్పో రైటో ఒక నిర్ణయం తీసుకొన్నాము. ఈ బోధన్ Factory గురించి, సింగరేణి Factory గురించి, ఈలాంటి వాటిలో ఇక Aluminium Metal Works ఇలాంటి మధ్యరకపు industries ఉన్నాయి. వాటిని ఎట్లాచేస్తే బాగుంటుంది? Critical గా కాకుంటే, constructive గా suggestion చెప్పండి. ఈ విషయంలో ప్రభుత్వానికి సలహా యివ్వడానికిగాను ఒక Advisory Committee ని appoint చేస్తామని నేను అనుకొంటున్నాను. ఈ Industries లోను, business లోను బాగా అనుభవము ఉన్నవాళ్ళను కొంతమందిని, ఇంకా కావలసివస్తే ఒకరిద్దరిని M. L. As. ను కూడా తీసుకొని ఒక Advisory Committee ని వేసుకొందామని అనుకుంటున్నాను, కనుక మీరు ఇచ్చే సలహాలు అటు ఉద్యోగస్థులు పరిశీలనచేస్తారు. ఇటు Advisory Committee పరిశీలన చేస్తుంది. తరువాత అవి మంత్రివర్గము ముందుకు పోతాయి, అప్పుడు అక్కడ ఏదో ఒక నిశ్చయానికి రావడానికి వీలవుతుంది. కనుక ఈ విషయాలలో నెమ్మదిగా ఏదైనా చేయవలసి యుంటుందేగాని వెంటనే అన్నిటిలోను ఒక decision తీసుకోవాలి. రేపు ప్రొద్దునకే ఇవన్నీ మార్చివేయాలి అని ఏదోఒకటిచేస్తే, ఇప్పుడు జరిగిన తప్పులకన్నా నాలుగింతలు తప్పులు జరుగుతాయి. ఎవరినో తీసుకొనిపోయి అక్కడపెట్టి ఏదో మంచి చేస్తున్నాము, మనము పెట్టినవారంతా న్యాయంగానే చేస్తారు, సక్రమంగానే చేస్తారు, అనుకోవడం పొరబాటు. ఇక్కడ మనఇంటిలోనే మన Secretariat లో, మన అసెంబ్లీలో ఎన్నో అక్రమాలు జరుగుతుంటె, వాటిని మనము కనుక్కోలేక ఏడుస్తూఉంటె, ఎక్కడనో పెట్టినటువంటివి అవన్నీ సక్రమంగా జరుగుతాయని అనుకోవడం పొరబాటు అవుతుంది. ఈ కారణంవల్లనే నేను తొందరపడి వెంటనే ఏమి చేయలేదు. నాకు తెలుసును. గౌ. సభ్యులు ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు, మీరు ఇన్నాళ్ళుగా పరిపాలన చేస్తున్నారు, మరి వీటి విషయంలో ఇంకా ఏమిచేయలేదే అని అంటారని. కాని తొందరపడి చేస్తే కష్టపడతాము అనే భయముతోనే ఈ నాటికి నేనేమి చేయలేదని చెప్పుతున్నాను. Decision తీసుకోవడం పెద్ద పనికాదు. ఏదో file వస్తే వెంటనే దస్కత్ పెడితే, ఏదోఒకటి అయిపోతుంది. కాని దానివల్ల ప్రయోజనంలేదు. కనుక ఈ విషయంలో తొందరపడకుండా, సరియైన సలహాలను తీసుకొని అందరు బాగా ఆలోచించిన తరువాత ఒక నిశ్చయానికి వస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. అందువల్ల గౌరవసభ్యులు ఇచ్చిన సలహాలను జాగ్రత్తగా

ఆలోచించి, Advisory Committee ద్వారా ఆలోచించి, industrialists యొక్క సలహాలు పొంది, తరువాత Cabinet లో decision తీసుకొని రానున్న సంవత్సరములోనైనా వీటిని ఏదో ఒకదారికి తీసుకొని రావలెనని అనుకుంటున్నాను. ఇవన్నీ ఒకదారికి తీసుకురాగలిగితే, కొత్త పరిశ్రమలు పది స్థాపించిన పుణ్యం వస్తుంది.

దీనికితోడు కొంతలాభము వస్తున్న factories లో Labour position బాగాలేదని నాకు complaints వచ్చాయి. వారికి జీతాలు భత్యాలు సరిగా ఇవ్వడంలేదని complaints వచ్చాయి. ఈ విషయం నాకు సంబంధం లేక పోయినా సంజీవయ్యగారు నాతో చెప్పారు. నేను ఈ విషయం గురించి ఆ పరిశ్రమలకు సంబంధించిన వారితో చెప్పాను. ఈ రకంగాచేస్తే బాగుండదని. రాజమండ్రిలోకూడ తగాదా వచ్చింది. ఒక ఉద్యోగస్తుని అక్కడకు పంపాను. న్యాయంగా లెక్కవేస్తే వచ్చిన ఆదాయములో workers bonus 4, 5 రోజులకే ఇవ్వవలసియుంటుందని వారు అన్నారు. కాని నేను చెప్పాను, 4, 5 రోజుల కెందుకిస్తారు, ఒకనెల రోజుల bonus అయినా ఇస్తాము. తరువాత లెక్కలేవో adjust చేసుకోవచ్చునని. 1948 సంవత్సరంలో ఈ factory స్థాపిస్తే, ఇప్పుడు మొదటిసారిగా ఆదాయం వచ్చింది. కాని కొంతమంది చెప్పారు, కనీసం last year వచ్చిన నష్టాన్నైనా తీసిపెట్టి మిగిలినటువంటిది bonus క్రిందను, లాభము క్రిందను పరిగణించాలి. వచ్చిందంతా లాభము అనేది తప్పు. అది proper accounting కాదు అని నేను చెప్పాను. "ఏమైనాసరే ఒకనెల యిస్తామని declare చేయండి. తరువాత లెక్కలు సర్దుకొందాము. Technical గా చూస్తే నాలుగు రోజులకు bonus ఇవ్వడమే న్యాయంకావచ్చు. కాని దీంట్లో frist time లాభము వచ్చింది, ఇన్నేళ్ళ తరువాత. కనుక ఒకనెల బోనసు సంతోషపూర్వకంగా ఇస్తామని" చెప్పాను. తరువాత ఆరు రూపాయలు వారికి ఇచ్చే విషయం నిన్ననే సంజీవయ్యగారు explain చేశారు. వారికికూడ ఈ ఆరు రూపాయలు ఇవ్వవచ్చునేమో అనుకొన్నాము మొదట. వారు గవర్నమెంటు labour కాబట్టి ఇప్పుడు అందరికి ఇస్తున్న ఆరు రూపాయలలో Gevernment of India వారు two - thirds భరిస్తుందనేవిషయం తమకు తెలుసు. One-third State Government భరిస్తుంది. ఆ one - third భరించేందుకే మనకు ఎంతో అవుతుంది, అంటె 70, 80 లక్షలు అవుతున్నది. అయినా వీరికి కూడా ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉండినాము కాని, వారికి ఇవ్వడానికి వీలులేదని యీ మధ్యనే Government of India వారినుంచి ఒక telegram వచ్చింది. One - third ఇవ్వడానికే మనకు కష్టంగా ఉన్నప్పుడు Government of India వారి సహాయంలేకుండా complete గా అదంతా మనమే భరించాలంటే ఎంత అవుతుందో ఆలోచించండి. కాబట్టి యివ్వాలని ఆశవున్నాసరే, industrial labour కు

temporary labour కు P. W. D. Workshop లో వున్నవారికి, యిది కవర్ (cover)కానందున, రు. 6/– లు యివ్వలేకపోతున్నాము. కొన్ని ఏండ్లుగా నిలబడి పనిచేస్తూ లాభమువస్తున్న ఫ్యాక్టరీలలో కొద్దిగా యివ్వవచ్చును. అటువంటి ఫ్యాక్టరీలలో వర్కర్లకు ఎక్కువ అనుకూలాలు కలుగచేయాలని, ఉద్దేశం వున్నది. అభివృద్ధిఅవుతున్న పరిశ్రమలలో పాటుబడుతున్న వ్యక్తులకు సానుభూతి చూపిస్తూ కొంతసహాయము చేయించాలని మాకు ఆశగావున్నది. గూడూరు సిరమిక్సు ఫ్యాక్టరీలోమాత్రం మంచి లాభంవచ్చింది. కార్మికులకు బోనస్ ఇచ్చారు. అక్కడనే గ్లాస్ బ్లాక్ ఫ్యాక్టరీ పెట్టారు. నష్టమువచ్చింది. పెట్టిన డబ్బు ఖర్చు అయిందిగాని పనిజరగడంలేదు. గడచిన సంవత్సరం మూసివేశారు. ఇవి ఆంధ్రప్రాంతములోవున్న పరిశ్రమలు.

ఈ పరిశ్రమల డిమాండు, ట్రాన్స్ పోర్టు డిమాండు మీముందు వుంచుతున్నాను. గౌ. సభ్యులు ఏమైనాసలహాలుయిస్తే వెంటనే అంగీకరిస్తానని చెప్పలేనుగాని పరిశీలిస్తానని చెప్పగలను. సభ్యులుకూడ యోచించి, కోట్లకొలది రూపాయలు వెచ్చించవలసిన సలహాలు కాకుండా, ఆచరణ యోగ్యమైన సలహాలు, ఏ పార్టీవారయినప్పటికీ, అటువంటి సుహృద్భావంతో యిస్తే, పరిశీలించి, అందులో అనుకూలమైనవాటిని అంగీకరించడానికి ప్రభుత్వంసిద్ధంగా వుంటుందని చెపుతూ, దీనిపైన చర్చ ప్రారంభించవలెనని కోరుతున్నాను.

శ్రీ టి. అంజయ్య (ఆర్మూరు):Taj Glass Works, Old Mills లాంటి close అయిన పరిశ్రమలవిషయంలో ముఖ్యమంత్రిగారు ఏమీచెప్పలేదు.

శ్రీ యన్. సంజీవరెడ్డి : గౌ. సభ్యులకు నిన్నఅందజేసిన కాగితంలో అన్ని విషయములున్నవి. ఆ వివరాలన్నీ సభ్యులుచదువుకొని, సంగతులు గ్రహించుటకు ముందుగా పంపివున్నాము. కాబట్టి మళ్ళీయిప్పుడు చెప్పుట అనవసరం.

DEMAND NO. XXIII - INDUSTRIES — *Rs.* 1,63,49,200

Sri. P. Sundarayya (Gannavaram): I beg to move :

To reduce the ollotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise the failure of the Government to start new Industries in the Public Sector to industrialise Andhra Pradesh and also their action in handing over the existing Industries to the Private Management of the Capitalists.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya (Buchireddipalem - Reserved): I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise the delay made by the Government to implement the terms of the conciliation regarding the dispute between the porcelin factory workers and the managements in Nellore district and in respect of the enhancement of the salaries of the labourers.

Mr. Speaker: Motion moved.

Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli): I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To constitute State Trading Corporation to trade with other States or Countries of the products of this State which are now being sent by individuals.)

Mr. Speaker: Motion moved.

Sri M. Nagi Reddy (Macherla): I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise the failure of the Government to take action on the petitions submitted by the Union against the removal of the labourers working from the beginning at cement factory Macherla and replacement of them by new workers.)

Mr. Speaker: Motion moved.

Sri S. Vemayya: I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To discuss the failure of the Government to amend the Act suitably so as to ensure quick settlement of disputes between the labour and the managements.)

Mr. Speaker: Motion moved.

Sri B. P. Sesha Reddi (Dhone): I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To discuss the maintenance of the technical experts for each and every concern of Industry.)

Mr. Speaker: Motion moved.

Sri Vavilala Gopalakrishnayya: I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To know the fuller details of the loans and subsidies given to the Cottage Industries and Medium Industries and other Industries.)

Mr. Speaker : Motion moved.

Sri B. Ratnasabhapathy (Badevel) : I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To criticise Government on its policy of affording huge loans to private industrialists at cheap rate of interest.)

Mr. Speaker: Motion moved.

Sri Vavilala Gopalakrishnayya : I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To criticise the Industrial policy of the Government.)

Mr. Speaker: Motion moved.

Sri B. Ratnasabhapathy : I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To criticise Government on its failure to nationalise the Bodhan Sugar Factory in which Government have 75% shares.)

Mr. Speaker : Motion moved.

Sri Vavilala Gopalakrishnayya : I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To impress upon the Government to start a cement factory at Vijaipuri, on public sector.)

Mr. Speaker: Motion moved.

Sri M. Nagi Reddi: I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To discuss the failure of the Government to take steps to start a cigarette factory in the State.)

Mr. Speaker : Motion moved.

Sri M. Nagi Reddi : I beg to move :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To discuss the failure of the Government to take steps to start a fertiliser factory in the State.)

Mr. Speaker: Motion moved.

Sri B. Ratnasabhapathy: I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise Government's policy.)

Mr. Speaker: Motion moved.

Sri S. V. K. Prasad (Chennur): I beg to move:

To reduce the allolment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To discuss:

(1) The wrong industrial policy of handing over Government concerns to private management and the mismanagement of Government Industries.

(2) Failure of Government to follow a policy of rapid industrialisation of Andhra Pradesh.)

Mr. Speaker: Motions moved.

Sri M. Nagi Reddi: I beg to move:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise the practice of the Maistries of the Cement Factory, Macherla, not to maintain the muster rolls for labourers and also their failure to recognise senority.

Mr. Speaker: Motion moved.

DEMAND NO. XXXIV for Road Transport Dept. Rs. 1,85,37,500

Sri B. Ratnasabhapathy: I beg to move:

To reduce allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To criticise Government policy.)

To reduce allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To criticise Government in giving preferential treatment to some with regard to the issue of Bus Routes.)

Mr. Speaker: Motions moved.

Sri M. Nagi Reddi: I beg to move:

To reduce allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to increase the number of State Buses.)

Mr. Speaker: Motion moved.

Sri Pillalamarri Venkateswarlu (Nandigama): I beg to move:

To reduce allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the inconvenience suffered by the passengers for want of proper seating arrangements in buses.)

To reduce allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to take steps to entrust the Road Transport in Andhra area to a Transport Corporation formed with share capital contributed by the bus owners and the Government jointly.)

Mr. Speaker: Motions moved.

Sri M. Nagi Reddi: I beg to move:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to raise the number of buses from Guntur, Narasaraopet & Vinukonda to Nagarjunasagar and from there to the said places in spite of the severe inadequacy felt with the increase of traffic on account of the construction of Nagarjunasagar.)

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to take any action on the petitions submitted regarding the inconvenience suffered by the public as a night halt for the buses between Vinukonda and Nagarjuna-Konda and between Vinukonda and Nagarjuna-sagar are at the same place.)

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to provide more facilities for travel by increasing the number of buses between Macherla and Nagarjunasagar.)

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to sanction a new bus route between Macherla and Nagarjunakonda and run buses to provide better facilities of travel for the passengers.)

Mr. Speaker: Motions moved.

Sri K. L. Narsimha Rao: I beg to move:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the working of the Road Transport Department and the failure of the Government to nationalise the same throughout the State.

Mr. Speaker: Motion moved.

Sri D. Narsaiah (Yellandu-Reserved): I beg to move:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to extend the Huzurnagar-Lingagiri bus service upto Yathâvakilla.)

Mr. Speaker: Motion moved:

Sri B. Dharma Bhiksham (Nakrekal) : I beg to move:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to increase the number of R. T. D. Buses in Nalgonda District, to nationalise the R.T.D. and the failure of the R. T. D. to introduce new bus routes in Telengana.)

Mr. Speaker: Motion moved.

Sri S. V. K. *Prasad:* I beg to move:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss (1) wastage and management of Road Transport Department in Andhra Pradesh (2) Not nationalising Road Transport in Andhra Region.

Mr. Speaker: Motion moved.

Sri K. V. S. Padmanabharaju (Revadi): I beg to move:

To reduce allotment of Rs. 1,85,37,500 for
R, T. D. by Rs. 100

(To discuss Government's failure to construct a road linking up Gurla-Kalavacharla, Kotagandredu and Garikavalasa villages in Vizayanagaram taluq of Vizag District.)

Mr. Speaker: Motion moved.

Sri K. V. S. Padmanabharaju : I beg to move:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss Government's failure to construct a road from Lakkavarapukota to Alamanda in Srungavarapukota taluk, Vizag District via. Kotyada village.)

Mr. Speaker : Motion moved.

DEMAND No. X L — Capital Outlay on Industrial Development - Rs. 2,09,08,800.

Sri B. P. Sesha Reddi: I beg to move:

To reduce the allotment of Rs. 2,09,08,800 for
Capital Outlay on Industrial Development by Rs. 100

(To impress upon the State Government to encourage certain industries where there is a possibility by giving to public sector a guarantee of certain percentage of Dividend and also providing adequate checking of the working.)

Mr. Speaker: Motion moved.

Sri Vavilala Gopalakrishnayya: I beg to move:

To reduce the allotment of Rs. 2,09,08,800 for
Capital Outlay on Industrial Development by Rs. 100

(To impress upon the Govornment to start a Cement Factory at Viziapuri in Public Sector with the permission of the Government of India.)

Mr. Speaker: Motion moved.

DEMAND No. XLIV — Other State Works Rs. 69,08,000

Sri Vavilala Gopala Krishnayya: I beg to move:

To reduce the allotment of Rs. 69,08,000 for
other State Works by Rs. 100

To impress upon the Government to undertake the manufacture of at least 500 Telugu Typewriters in this year.

Mr. Speaker: Motion moved.

DEMAND No. XLV — R. T. D. — Rs. 40,60,500

Sri S. V. K. Prasad: I beg to move:

To reduce the allotment of Rs. 40,60,500 for R. T. D. by Rs. 100

(To discuss the need for enough buses for transport of passengers in Telengana area and necessary facilities for the passengers.)

Mr. Speaker: Motion moved.

* శ్రీ బి. రత్నసభాపతి : అధ్యక్షా ! నిన్న ముఖ్యమంత్రి అన్ని పరిశ్రమల గురించి వివరములతో కూడిన ఒక నోటు యిచ్చారు. ఇంకా సందేహాలుంటే తీర్చుటకు యీరోజున గంభీరోపన్యాసముచేస్తూ చాలావరకు చెప్పారు. కాని రాష్ట్రంలో మొత్తం పరిశ్రమలగురించి ఇదమిద్ధమైన ప్రభుత్వపాలసీ ఏమిటో స్పష్టంగా సభ్యులకు తెలియపరచలేదు. మొత్తం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పరిశ్రమలపైన రు. 8,38,00,000 లు పెట్టుబడి పెట్టారు. ఇంత మొత్తం నాకు తెలిసినంతవరకు భారతదేశంలో ఏ రాష్ట్రప్రభుత్వం పరిశ్రమలలో పెట్టుబడి పెట్టలేదు. ఇందులో, యిది వరకు హైదరాబాదు ప్రభుత్వం ఎక్కువ భాగం పెట్టింది,—ప్రభుత్వషేర్ల రూపంలోగాని, అప్పులమూలంగాగాని 8 కోట్ల 22 లక్షలు పెట్టింది, పోతే, పూర్వపు ఆంధ్రరాష్ట్రప్రభుత్వం 15 లక్షలకు పైబడి పెట్టుబడి పెట్టినట్లు మా కిచ్చిన రిపోర్టులో వున్నది. ఈ మొత్తమున కంతకు $4\frac{1}{2}$% బ్యాంకురేటు ప్రకారం వడ్డీ లెక్కవేస్తే, సంవత్సరమునకు 55 లక్షల వడ్డీ రావాలి.

శ్రీ యన్. సంజీవరెడ్డి : ఈ పరిశ్రమలలో కొన్ని నష్టము వచ్చినవి వున్నాయి. Average న లెక్కవేస్తే 3.5 return వచ్చింది.

శ్రీ బి. రత్నసభాపతి : అప్పులపైన వడ్డీ, లాభాలు, అన్నిచేరి 3.5 కోట్లు అని మంత్రిగారు చెబుతున్నారు. షేర్సమీద డివిడెండ్సు మేనేజింగ్ ఏజన్సీ కమిషన్, మిగతా లాభాలు లెక్కవేస్తే 55 లక్షలకంటె ఎక్కువ రావడానికి అవకాశం వున్నది. నేను లెక్కవేసినది పెట్టుబడిపైన వడ్డీ 55 లక్షలు రావాలని చెప్పాను. ఇదివరకు ప్రభుత్వంగాని, యీ ప్రభుత్వంగాని, ఒక నిర్ణీతమైన పాలసీ ఏర్పరచుకొని, పరిశ్రమలను సక్రమంగా నడుపుటకు ప్రయత్నం చేసి యుంటే 3.5 కోట్లు మాత్రమే కాదు, అయిదారు కోట్లకు పైబడి రావలసిన అవకాశం వున్నది. దానికి ఏవిధంగా వస్తుందని ప్రశ్న అడిగితే, ఇతర రాష్ట్రా

లలో ప్రభుత్వ యాజమాన్యమున జరిగేటటువంటి పరిశ్రమలలోగాని, లేక ప్రయివేటు రంగములో జరిగే పరిశ్రమలలోగాని వచ్చేటటువంటి లాభాలు చూస్తే ఖచ్చితంగా అర్థం అవుతుంది. అవి నేను డిటైల్సుకు పోయినపుడు చెబుతాను. మనకు మూడున్నరకోట్ల రూపాయలుమాత్రమే వస్తోంది. మిగతాదంతా ఏవిధంగా పోతోందన్నది తెలుసుకోటానికి, ప్రతి పరిశ్రమలోను వున్న లోపాలను తెలుసుకొనడానికి ఒకనిర్ణిబద్ధమైన ఎంక్వయిరీ జరిపి, అవి సభ్యులకు ప్రజలకు చెప్పేటటువంటి వ్యవహారము ఇంతవరకు జరగలేదు. ప్రభుత్వానికి నూటికి ఏభయికంటె ఎక్కువ షేర్సు వున్నటువంటి కంపెనీలు ఆంధ్ర ప్రదేశ్‌లో ఏడు వున్నవి. ఈ ఏడు కంపెనీలలో కనీసం నాలుగు కంపెనీలు లాస్‌గా నడుస్తున్నాయి. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, సింగరేణి కాలరీస్, యీ రెండింటిలో మాత్రం లాభాలు కనబడుతున్నాయి. మిగతా కంపెనీలన్నీ పెద్ద నష్టముతో రన్ అవుతున్నట్లు ఇప్పుడు చూపుతున్న లెఖ్కలవల్ల తెలుస్తున్నది. ఇదివరకు ప్రభుత్వం యీ నష్టం రాకుండా చేయటానికి ఏమీచేయలేకపోయింది. ఇప్పటికయినా యీ ప్రభుత్వము ఒక విధమైన నిశ్చయానికి వచ్చి సీరియస్‌గా ఆలోచనచేసి, గట్టి ప్రయత్నాలు చేసి లాభాలు తీసుకురావడానికి ఏవిధంగా పనిచేస్తున్నారో తెలియదు. కంపెనీ లా ప్రకారం 617 సెక్షన్‌క్రింద, ప్రభుత్వ యాజమాన్యంక్రింద వున్నటువంటి పరిశ్రమలు గవర్నమెంటు కంపెనీలు అవుతాయి గనుక, వీటిలో లాభాలు తీసేదానికి ప్రయత్నించకపోతే, ప్రజలకు యీ పబ్లిక్ సెక్టార్ అనేదాంట్లో సంపూర్ణమైన విశ్వాసం పోతుందని ప్రభుత్వం గమనించిందా అని నేను అడుగుతున్నాను. ఈ పబ్లిక్ సెక్టార్‌లోగాని, ప్రభుత్వ కంపెనీలు మనం సృష్టించేదానికిగాని, లేదా భవిష్యత్‌లో మనం పరిశ్రమలు అభివృద్ధి చేసేదానికిగాని, ప్రజలలో విశ్వాసం పోతుందని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం చాలావున్నది. ప్రత్యేకించి మనం యీ రోజున డెఫిషిట్ బడ్జెటుతో ప్రభుత్వ తతంగాన్ని నడుపుతున్నాము ఈ డెఫిషిట్‌ను పూర్తిచేసుకోవటం ఎలా అని ఆలోచిస్తున్నాము. ఇవాళ ప్రభుత్వం కేవలం టాక్సులు వేసి డెఫిషిట్- పూర్తిచేసుకోటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏ ప్రభుత్వంకూడ, ఇప్పుడు మనం వున్న పరిస్థితులలో ఉన్నప్పుడు ఒక్క టాక్సెస్ వేయటం ద్వారానే డెఫిషిట్ పూర్తిచేసుకోటానికి ప్రయత్నించదు. డెఫిషిట్ పూర్తిచేసుకోవటానికి పన్నులు వేయటం మార్గం కాదు. పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్‌లో, ఎక్కువగా పరిశ్రమలు పెట్టి, ప్రభుత్వం షేర్సు ఎక్కువ తీసికొని, ఆ పరిశ్రమలో ఎక్కువ లాభాలు సంపాదించి, ఆ విధంగా డెఫిషిట్ పూర్తిచేసుకొనేవిధానాన్ని మన ప్రభుత్వం అనుసరించవలసిఉంటుంది. ప్రభుత్వం ప్రజల డబ్బుతో ఎక్కువషేర్సు తీసుకొని, ప్రభుత్వ యాజమాన్యమున నడుపుతూన్న ఇటువంటి పరిశ్రమలలో ఎక్కువ లాభాలు సంపాదించి యీ లోటు బడ్జెటును పూర్తిచేసుకోవటం లేదు. ఆ విధంగా పబ్లిక్ సెక్టార్‌లో

ప్రజలకు విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం ప్రభుత్వం చేయడం లేదు. ఇది వరకు ప్రభుత్వం యీవిధంగా చేయకపోగా, యీ ప్రభుత్వం అయినా ఆ విధముగా లాభాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందనే ఆశ కనిపించటంలేదు.

మనకు కొన్ని ఇండస్ట్రీస్ ఉన్నాయి. అందులో ప్రాగాటూల్స్ కంపినీ ఒకటి. ఈ ప్రాగాటూల్స్ కంపినీ ఆసియాఖండంలోగల కంపినీలన్నిట్లో పెద్ద కంపినీ అని అనుకొంటున్నారు. పెద్దపెద్ద ఎక్స్పర్ట్స్ టూల్స్, ఎయిర్ క్రాఫ్ట్స్ తయారుచేయటానికి కావలసిన మెషనరీ, కొన్ని పార్ట్స్ తయారుచేయటానికి కావలసిన మెషినరీ ఇక్కడ ఉన్నదని చెబుతున్నారు. ఇది చాలా పెద్ద ఫ్యాక్టరీ అని, దీనిని చాలా గొప్పగా తయారుచేశారని చెబుతున్నారు. కాని, ఇన్నాళ్ళనుండి యీ కంపెనీలో జరిగిన తతంగము, మేనేజిమెంటు చూస్తే, 1955 వ సంవత్సరములో ఒక లక్షా 80 వేల రూపాయల చిల్లర నష్టము వచ్చింది. ఈ మేనేజిమెంట్ను సక్రమంగా నడిపి, నష్టాన్ని పోగొట్టి, లాభాలు చేకూర్చటానికి ఇంతవరకు ప్రభుత్వం ప్రయత్నంచేయలేదు. ఇదివరకు ప్రభుత్వం కూడ ప్రయత్నం చేయలేదు. పోతే, 'యీ కంపెనీని నడపటానికి మాకు శక్తి సామర్థ్యాలు లేవు, మేము ఇన్కాంపిటెంట్' అని రుజువు చేసుకొంటున్నాము. ఈ నష్టాన్ని పూడ్చుకొని, మరొకవిధంగా దీనిని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వంనుండి డబ్బుతీసుకొని మేనేజిమెంటంతా వారిచేతికిస్తామంటున్నారు. కేంద్రప్రభుత్వమైనా ప్రభుత్వ యాజమాన్యాన్నే జరగాలిగదా. లేదా మేనేజింగ్ ఏజన్సీ, అక్కడున్న రిప్రజెంటిటివ్స్కో, ఇంకొకరికో ఇచ్చి, మరొకరకంగా ఇంకొకరి లాభంకొరకు కేంద్రప్రభుత్వం చేయాల్సిందే. రాష్ట్రప్రభుత్వం ఏ విధంగా చేస్తుందో, అదేవిధంగా కేంద్రప్రభుత్వంకూడ చేయగలుగుతుంది కాని, ప్రత్యేకంగా వాళ్లు స్వంతంగా వచ్చిగాని, లేదా కేంద్రమంత్రో, ప్రధాన మంత్రో వచ్చి కూర్చుని గాని, యీ పరిశ్రమను నడిపేమార్గం లేదు. ఈ పరిశ్రమకోసం కేంద్రప్రభుత్వంనుండి సహాయం మన ప్రభుత్వం తీసుకొంటున్నది. ఈవిధంగా తీసుకొన్నంతమాత్రాన, దానిపైన యాజమాన్యం, మేనేజిమెంటు వారికివ్వాల్సిన అవసరం ఏమి ఉన్నదని అడుగుతున్నాను. కేంద్రప్రభుత్వము యీరోజున పరిశ్రమలకు ఆర్థికసహాయము చేస్తున్నది. అందుకు వారు కొన్ని షరతులు ఏవీ అడగటము లేదు. ఈ ప్రభుత్వము కేంద్రమునుంచి ఆర్థిక సహాయము తీసుకొంటూ, మేనేజిమెంటు తనచేతిలో ఉంచుకొని, సక్రమంగా మేనేజ్ చేశారంటే ఎక్కువ లాభాలు వచ్చేదానికి అవకాశాలున్నాయి. అంతే కాకుండా, ఇక్కడ అనేకమైన పార్ట్స్ తయారుచేసి, ఇక్కడనుండి దేశం అంతటకు ఎగుమతి చేయగల ఒక సుప్రసిద్ధమైన పరిస్థితి ఏర్పడే అవకాశాలున్నాయి. అందుకు ప్రభుత్వము ఎందుకు ప్రయత్నం చేయకూడదో నాకు అర్థంకావడం లేదు. ఈ మేనేజిమెంటు కేంద్రప్రభుత్వానికి ఇచ్చినంతమాత్రాన అక్కడ

ఉన్న లోపాలు తొలగిపోతాయని నాకు నమ్మకం లేదు. ఇక్కడ ప్రభుత్వ యాజమాన్యంలో ఏమేమి లోటుపాట్లు జరిగాయో, కేంద్రప్రభుత్వ యాజమాన్యంలోకూడ అవే లోటుపాట్లు జరుగుతాయి. మేనేజిమెంటు కేంద్ర ప్రభుత్వం తీసుకొన్నంతమాత్రాన లాభం వస్తుందని నమ్మటానికి వీలులేదు. కాబట్టి యీ ప్రభుత్వమే తీసుకొని నిర్వహిస్తే ఎక్కువలాభాలు రావటానికి అవకాశాలున్నాయి. ఎక్కువ అభివృద్ధిచేయటానికి అవకాశాలున్నాయి. గాబట్టి యీ ప్రభుత్వమే నిర్వహించటానికి పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : మనకు డబ్బు ఎట్లా అని అడుగుతున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి : మేనేజిమెంటు ఇస్తేనే కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందా, లేకపోతే చేయదా, అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వంచేతికి దానిపైన మేనేజిమెంట్ ఇస్తేనేనా, వారు ఆర్థికసహాయం చేసేది? అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఊరికే ప్రతి కన్‌సర్న్‌కు ఇచ్చుకొంటూ పోతూ వుంటారా ఏమిటి ?

శ్రీ బి. రత్నసభాపతి : It is not a charitable institution. నిర్వహించే శక్తిలేదని, యీ ప్రభుత్వంయొక్క ఇన్‌కాంపిటెన్స్‌ను కన్‌ఫెస్ చేసుకొంటున్నారు. కేంద్రప్రభుత్వానికి పోయినంతమాత్రాన కాంపిటెన్సీ ఎట్లా పెరుగుతుందని ముఖ్యమంత్రిని అడుగుతున్నాను. దీనిని యీ ప్రభుత్వ మంత్రులుగాని ఆ ప్రభుత్వ మంత్రులుగాని నడపటంలేదు. అక్కడ ఉన్న ఆఫీసర్లే నడుపుతున్నారు. అంతమాత్రంచేత వచ్చినతేడా ఏమిటని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. సెంట్రల్ గవర్నమెంటు ఏ పరిస్థితులలో అయినా ఆర్థిక సహాయం చేయవచ్చు. కేవలం మేనేజిమెంట్ మారినంత మాత్రమున, దాని ఎఫిషియన్సీ, కాంపిటెన్సీ, ఎలా మారుతుందని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : గౌరవసభ్యులైనా వారి రూపాయలు ఇచ్చేటప్పుడు, వారి రూపాయలు భద్రంగా ఉన్నాయా లేవా అన్నది చూసుకొనే ఇస్తారు.

When one lends money to others, one will take care of one's property.

అదేవిధంగా కేంద్రప్రభుత్వంవారు ఇక్కడ కోట్ల రూపాయలు సింక్ చేస్తున్నప్పుడు, ఇది సక్రమంగా నడిచేటట్లు చూడవలసి ఉన్నది. వారికి పూల్ ఆఫ్ ఆఫీసర్సు ఉన్నారు.

They have been managing a number of industries in India.

ఇది ఒకటేకాదు. దీనికన్నా పది వంతులు పెద్దవి మేనేజ్ చేస్తున్నారు. అక్కడి పూల్ ఆఫ్ ఆఫీసర్సు నుంచి అప్పుడే ఒకరిని పంపారు. కేంద్రప్రభుత్వం తరపున వారు వచ్చి చార్జ్ తీసుకొన్నారు. వాళ్ళకున్న పూల్ ఆఫ్ ఆఫీసర్సు మనకు లేరు. 'రత్నసభాపతి ఏదో ఇంత స్పీచ్ ఇచ్చాడే, అతడు లాభాలు సంపాదించి పెట్టవచ్చు' అని వారిని నేను ఎపాయింట్ చేయవచ్చు. కాని యీ నాలుగునెలలో ఇప్పుడు పోయేదానికన్నా నాలుగురెట్లు ఎక్కువ పోతుంది.

శ్రీ బి. రత్నసభాపతి : కేంద్రప్రభుత్వంలో 'పూల్ ఆఫ్ ఆఫీసర్సు' ఉన్నది. లేదని నేననటము లేదు. కేంద్రప్రభుత్వం ఆర్థికసహాయము చేయవచ్చును! కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వంమీద అంతమాత్రం విశ్వాసం లేదా అని అడుగుతున్నాను, రాష్ట్రప్రభుత్వం మీద వారికివిశ్వాసం ఉండాలి. వారు పెట్టుబడి పెట్టినప్పుడు, ఇక్కడ కొంతమంది డైరక్టర్సును పెట్టవచ్చును. కాని మేనేజిమెంటును వారికి ఎందుకివ్వాలని అడుగుతున్నాను. ఏప్రభుత్వానికైనా యీపరిశ్రమలో ఆదాయం ఆపరిశ్రమను నడిపే మేనేజింగ్ కమిటీని బట్టి వస్తుంది. పరిశ్రమ సక్రమంగానడుస్తోందా లేదా అన్నది ఆ కమిటీమీద ఆధారపడి ఉంటుంది. ఆపరిశ్రమలో వచ్చే కమీషన్ కేంద్ర ప్రభుత్వానికే పోతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత డబ్బు నష్టము పెట్టుకొన్న తర్వాతకూడ, ఆ కమీషన్ కేంద్రప్రభుత్వానికి ఎందుకు పోవాలని అడుగుతున్నాను. డబ్బు విషయములో కేంద్రానికి రాష్ట్రప్రభుత్వంమీద సంపూర్ణమైన విశ్వాసం లేకపోతే, రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగానడపలేరు అనుకొన్నట్లయితే, వారు డైరక్టర్సును పెట్టవచ్చును. ఆ డైరక్టర్స డబ్బు సక్రమంగా ఖర్చగునట్లు చూడవచ్చును. కాబట్టి, యీ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వటం చాలా విచారకరమైన విషయమని చెబుతూ, దీని విషయంలో ప్రభుత్వం తిరిగి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

ఇక నిజాం Sugar Factory గురించి ముఖ్యమంత్రిగారు చాలావిషయాలు చెప్పారు. చాలమంది "ఇక్కడ 41 లక్షలరూపాయలు మాత్రమే లాభంవస్తున్నది. ఇంకాఎక్కువ రావడానికి వీలున్నది, రావచ్చుకదా, ఎందుకు రావడంలేదని" ప్రశ్నిస్తున్నారు. దానిని గురించి రాబోయేఅన్నిరకాల ప్రశ్నలను ఊహించి సమాధానాలుకూడా చెప్పారు. కాని కేవలం ఊహించినప్రశ్నేనా యిది ? అని అడుగుతున్నాను. ఈ రోజునవచ్చే 40 లక్షల రూపాయల లాభం చాలా తక్కువ, 80 లక్షల రూపాయలో, కోటి రూపాయలో లాభం రావలసినదని ఊహిస్తున్నారన్నారు. అది సరికాదు. ఇదేరకమైన Sugar Factories బొంబాయిలో వున్నాయి. మన ఆంధ్రలో వున్నాయి. వాటినీ వీటినీ సరిపోల్చి చూడండి. బొంబాయిలో బెల్లాపూర్ లో ఒక Sugar industry వుంది. ఆ పరిశ్రమ యొక్క పెట్టుబడి 46 లక్షల రూపాయలు. 1954 వ సంవత్సరంలో ఆ పరిశ్రమకు

వచ్చినటువంటి లాభం 30 లక్షల రూపాయలు. తరువాత ఉయ్యూరులో చక్కెర ఫ్యాక్టరీ వుంది. దానికి 16 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు. 1954 వ సంవత్సరంలో net profits 13 లక్షల 61 వేల రూపాయలు. తరువాత బోధన్ Sugar Factory ని చూడండి. ఒక కోటి నలభై అయిదు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టారు. 1954 వ సంవత్సరంలో సుమారు 40 లక్షల రూపాయల లాభం వచ్చింది. దీనికి కారణాలు ఏమిటని ఆలోచన చేయవలసి వుంది. దీనికి ఒక పెద్ద చరిత్ర వున్నది. ఆ చరిత్ర యిక్కడ చెప్ప డానికి పూనుకోడం లేదు. అది అందరికీ తెలిసిన విషయమే. తరువాత ఆ ప్రాంతానికి సంబంధించిన సభ్యులు దానిగురించి విపులంగా చెబుతారుకూడా. కాని ఒక కోటి నలభై అయిదు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, 40 లక్షల రూపాయలు మాత్రమే లాభం పొందు తున్నారు. బెల్లాపూర్ Sugar Factory 46లక్షల రూపాయలు పెట్టుబడిపెట్టి 30లక్షల రూపాయలు లాభం సంపాదిస్తు న్నది. ఉయ్యూరు sugar factory 16 లక్షలరూపాయలు పెట్టుబడిపెట్టి 13 లక్షల 61 వేల రూపాయలు లాభం పొందుతున్నది. దీంట్లో పెద్ద విషయాలేమీలేవు. Top heavy administration గురించికాక చిల్లరగాజరిగిన వ్యవహారాల గురించి ఆలోచనచేస్తాం అని చాలా చులకనగా చెప్పడం చాలా విచారకంగా వుంది. దీనినిగురించి చాలా దీర్ఘమైన విచారణ జరుపవలసిన అవసరం వుంది. తరువాత Managing Agents గురించి చెప్పారు. వారికి ఏదో ఒక నిర్ణీతమైన timeఉందనీ ఆ time లోపల మేము వారిని terminate చేయడానికి పూనుకోవడంలేదనీ చెప్పారు. ఇక్కడ Managing Agents రెండు రకాలు. ఒకటి : Managing రెండు : Agency, దాని ఉపసంఘంవారు Representatives. ఈ Representatives అనేవాళ్ళు Hyderabad Construction Company కి ఇచ్చారు. వాళ్ళకు యీ Managing Agents కి సంబంధంవుంది Managing Agents కు వచ్చే 10% కమిషనులో 8 భాగాలు Representatives కి పోతాయి. రెండుభాగాలు మాత్రమే ఆ మేనేజింగు ఏజెన్సీకి వస్తుంది. ఈ note ను బట్టిచూస్తే పరిశ్ర మల మేనేజింగు ఏజెన్సీని పరిశ్రమల డిపార్టుమెంటు చేతులలో పెట్టుకు న్నారు. అదేవిధంగా బోధన్ Sugar factory లో కూడా యీ మేనేజింగు ఏజెన్సీని వారి చేతులలో పెట్టుకోకుండా యింకొకరి చేతులలోకి ఎందుకు ఇవ్వ వలసిన అవసరం వచ్చిందో అర్థంకావడంలేదు. దీంట్లో ముఖ్యమైన విషయం ఈ managing agencies కి Representatives కి వచ్చే కమీషను నిష్పత్తి, 1954 వ సంవత్సరంలో 3 లక్షల రూపాయల చిల్లర Managing agency కి కమిషను వచ్చింది. ఈ సొమ్ములో ఈ హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కంపెనివాళ్ళు రిప్రజెంటేటివ్సుగా వున్నారు. కనుక వాళ్ళకు దాదాపు 8భాగాలు పోతాయి. పోతే ప్రభుత్వానికి మిగిలేది 2 భాగాలుమాత్రమే. ఈరిప్రజెంటేటివ్సును మళ్ళా మేనేజింగు ఏజెంట్సుగా ఎందుకు పెట్టుకోవలసివచ్చిందని అడుగుతున్నాను.

వీళ్ళకు ప్రతిసంవత్సరం 4, 5 లక్షల రూపాయలు ఎందుకివ్వవలసివచ్చిందని అడుగుతున్నాను. అది ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పలేకపోయారు. ఏమి ఆలోచన చేస్తున్నారో తెలియదు. ఇంతవరకు జరిగిన తతంగం అంతా యిది. 80 లక్షల రూపాయలో, కోటి రూపాయలో, బోధన్ Sugar factory కిలాభం రావలసి 40, 32 లక్షల రూపాయలు మాత్రమే చూపించారు. ప్రతిసంవత్సరం యీ మిగతా 50 లక్షలు, 40 లక్షలు ఏమవుతుందో ప్రపంచానికి తెలియదు. దీనికి బాధ్యులయిన ప్రజలకసలే తెలియదు. దీనిపై విచారణ జరిపించాలి. మూడు సంవత్సరాల తరువాత మాత్రమే చూస్తామంటున్నారు. ఈ మూడు సంవత్సరాలు యిట్లా ప్రతిసంవత్సరం 50 లక్షల రూపాయిలు ప్రభుత్వం వాళ్ళకు అప్పజెప్పవలసినదేనా అని అడుగుతున్నాను. ఇవన్నీ పాత ప్రభుత్వంపైన బాధ్యత వేస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగింది మాకు తెలియదు అనవచ్చు. కాని ఈ ప్రభుత్వం చేసిన పనికూడా ఒకటి వుంది. దానికి ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమని కోరుతున్నాను. శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి హయాంలో Bodhan Sugar Factory లో $2\frac{1}{2}$ లక్షల రూపాయలు అదృశ్యం అయిపోయాయి. రామగోపాలరెడ్డి అనే వ్యక్తిపైన prosecution launch చేశారు. అది కొంతవరకు జరుగుతూ వచ్చింది. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో యేమిజరిగినదీ మాకు తెలియదు, మేము శుభ్రపరుస్తాం అని చెబుతున్నారు. అటువంటి ఈ ప్రభుత్వం ఆ prosecution ను ఎందుకు withdraw చేసినదని అడుగుతున్నాను. అతడు రెండున్నరలక్షల రూపాయలు తినలేదనా ప్రభుత్వంయొక్క అభిప్రాయం ? ఆ prosecution ను withdraw చేయడానికి ప్రత్యేకమైన కారణాలు యేమున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇవన్నీ ప్రజలు తెలుసుకోవలసిన అవసరం వుంది. దానికి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకించి సమాధానం యిచ్చేటప్పుడు అంతా చెప్పమని కోరుతున్నాను. తరువాత ఆల్విన్ మెటల్‌వర్క్స్ గురించి ఆస్బెస్టాస్ గురించి మిగతా పరిశ్రమల గురించి చెప్పారు. ప్రతిదాంట్లోకూడా నష్టం వస్తుందన్నారు. వీటిలో ఎక్కువవాటాలు ప్రభుత్వానికున్నాయి కనుక, యివి సక్రమంగా జరుగుతున్నవో లేదో పరిశీలించాల్సిన అవసరం, బాధ్యత ప్రభుత్వానికున్నది. ఈ పరిశ్రమలన్నిటిలో ఒక విచిత్రమైన వ్యవహారం జరుగుతున్నది. ప్రభుత్వం పరిశ్రమలను నడిపేటప్పుడు managing agency మరొకరికి యివ్వడం జరుగుతున్నది. ఈ managing agency వాళ్ళు హైదరాబాదుకు సంబంధించినంత వరకు హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కంపెనీ, అలాడిన్ కంపెనీ. యీ రెండు గ్రూపులకు మాత్రమే యివ్వడం జరుగుతున్నది. ఈ note అంతా చూస్తే ఈ రెండు కంపెనీలు మినహాయిస్తే ఏ కంపెనీగాని, ఏ వ్యక్తిగాని కనిపించడం లేదు. పోతే ఒకటి రెండు పరిశ్రమలను ప్రభుత్వం నడుపుతున్నది. ఈ రెండు కంపెనీలు కూడా కొన్ని పరిస్థితులలో వాళ్ళకు లాభకరంగా

కనిపించకపోయినప్పుడు అది మరొకరికి Representatives గానో లేక Constituted power of attorney అని Birla Bhrothers కి యివ్వడం జరిగింది. ఈ managing Agents కు లాభకరంగా లేనప్పుడు మళ్లీ constituted power of attorney కి యివ్వవలసిన అవసరం యేముంది? వాళ్లు తీసుకోవడంలో రహస్యం యేముంది? మధ్యవర్తులు ఎవరో కొంతమంది ఆ వచ్చే కమిషనులో భాగం పంచుకొని మిగతావాళ్ళకు యివ్వడం జరుగుతున్నది. కాని 1956వ సంవత్సరంలో ప్యాసయిన Company Law ప్రకారం ప్రభుత్వం అనుమతి లేనిదే managing agencies ను transfer చేయడానికి ఎవరికీ అవకాశం లేదు. దానిని circument చేయడానికి bogus institution ను సృష్టించారు. Constituted power of attorney అనే యీ institution ద్వారా Company Law లో వున్న provisions ను circumvent చేశారు. వీటిద్వారా వచ్చిన కమిషనును పంచుకొని ప్రజలను, ప్రభుత్వాన్ని మోసము చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టముగా కన్పిస్తున్నది. ఈ constituted power of attorney అనే institutions ను ఈ managing agencies ను మిగతా కంపెనీలన్నిట్లో కూడా సంపూర్ణంగా terminate చేసి కేవలం ప్రభుత్వ డిపార్టుమెంటుకు యివ్వడం మంచిదని, సలహా కోరారు కనుక చెబుతున్నాను.

రవాణాగురించి ముఖ్యమంత్రి లెక్కలుచెప్పారు. మద్రాసులో వస్తున్న లాభాలకు హైదరాబాదులో వచ్చేలాభాలకు తేడాలు ఎందువల్లనో, ఇక్కడ తక్కువలాభాలు ఎందుకువస్తున్నవో, అక్కడ ఎక్కువలాభాలు ఎందుకు వస్తున్నవో, చెప్పారు. దీనినిగురించి ఎక్కువగా తెలిసిన మిత్రులు మాట్లాడుతారు. ఆంధ్రప్రాంతంలో రవాణాకు సంబంధించినంతవరకు బస్సురూట్లు విషయమై ఏమిజరుగుతున్నది మనకు తెలుసును. బడ్జెటుసమావేశాలలో ప్రశ్నోత్తరాల సమయంలో సక్రమమైన సలహాలు సభ్యులు యిచ్చారు. ఈ బస్సురూట్లను ప్రభుత్వయాజమాన్యంక్రింద తీసుకోవడం చాలా అవసరం. ఈప్రశ్న వచ్చినపుడు ప్రభుత్వానికి డబ్బుకొరత అనే జవాబువస్తుంది. డబ్బుకొరత పరిష్కారమైతే తరువాతచూస్తాము అంటారు. ఇపుడు ఎన్నిరకాలుగా బస్సురూట్లు పంపకం అవుతున్నాయో, దీనివల్ల ఎంతమంది లాభాలు సంపాదిస్తున్నారో, ఈ తతంగా అన్నీ public talk. ఎవరినిఅడిగినా చెబుతారు. బస్సుడ్రైవరు, కండక్టరునుంచి ప్యాసింజరువరకు ఎవరినిఅడిగినా చెబుతారు. కొన్నివేల రూపాయలు ఒక్కొక్కరూటు సంపాదించడానికి వ్యక్తులు ఖర్చుచేయడం, దీనిపై లాభాలు పొందడం మనం చూస్తున్నాము. డబ్బులేదని ఒకసమాధానంచెప్పి ప్రభుత్వ పక్షానికి సంబంధించినవారికి, వారిస్నేహితులకు బంధువులకు ఈ అవకాశాన్ని కలిగించడంతప్ప మరొకటికనిపించడంలేదు. ఇది చాలాతీవ్రమైనసమస్య. లక్షల కొలది రూపాయలను ప్రజలు ఈబస్సు ప్రయాణాలపై ఖర్చుచేస్తున్నారు,

రవాణా జాతీయం చేయడానికి ఒక కార్పొరేషన్ పర్పాటు చేయడానికి ప్రభుత్వానికి డబ్బులేకపోవచ్చును. నేరుగా యాజమాన్యం వహించడానికి డబ్బు లేకపోవచ్చును. ఇప్పుడు జరుగుతున్న తతంగాన్ని ఆపుచేసి నైతికపతనాన్ని నివారించడానికి ఒకసహకారపద్ధతిలోనైనా ప్రయత్నంచేస్తారా అని ప్రభుత్వం వారిని అడుగుతున్నాను. ఇందులో ప్రభుత్వానికి కొన్నిఇబ్బందులున్నాయి. నాకు తెలుసును. మీకు కావలసిన అభిమానాలు చెడవచ్చును. మీరుసహాయం చేయవలసినవారు కొంతమందికి సహాయం చేయలేకపోవచ్చును. కాని రాష్ట్రానికి ప్రజలకు ఉపయోగపడేమార్గం ఇది. ఇతర దేశాలలో అమలులోఉన్న పద్ధతి ఇది. ఈ పద్ధతినిఅయినా చేస్తారా అని అడుగుతున్నాను.

* శ్రీ బి. సత్యనారాయణరావు (మధిర) : అధ్యక్షా, ఈనాడు మనము చర్చించేది ముఖ్యమైన సమస్య. కార్మిక శ్రేయస్సు మీదనే దేశాభ్యుదయము కూడా ఆధారపడి ఉన్నది. వ్యవసాయకంగా ఆంధ్ర రాష్ట్రం చాలా ముందంజ వేసినది అని యావద్భారతంలో చెప్పుకుంటారు. పారిశ్రామికంగాకూడా మన రాష్ట్రం అదేవిధంగా అభివృద్ధి చెందవలె. అది చాలా అవసరం. హైద్రాబాదు రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం పరిశ్రమలమీద కొంత ద్రవ్యాన్ని వెచ్చించి కొంత అనుభవాన్ని గడించింది. ఆంధ్రరాష్ట్రంలోకూడా ఇదేవిధంగా కొన్ని పరిశ్రమలమీద డబ్బు వెచ్చించబడినది. మనకు కలిగిన ఈ అనుభవాలను యధార్థ దృష్టితో పరిశీలించి మన రాష్ట్ర అభివృద్ధికొరకు ఉపయోగపరచుకుందాము అని నేను మనవి చేస్తున్నాను. పెట్టుబడి దృష్ట్యా చూచినట్లయితే ఈనాడు మనకు ఆదాయంవచ్చే పరిశ్రమలలో తరుగుగా ఉన్నది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఈనాడు జరిగే వ్యయం అధికంగానే ఉన్నది. నిజామాబాదు చక్కెరమిల్లు కానివ్వండి; క్రొత్తగూడెం బొగ్గుగనులు కానివ్వండి; ఎక్కడయినా ఖర్చు అధికంగానే కనిపిస్తోంది. క్రొత్తగూడెం బొగ్గుగనుల పరిశ్రమ విషయం పరిశీలిస్తే అక్కడ ప్రథమంలోనే **Industrial centres** లో కార్మిక క్షేత్రాలున్నచోట రాజకీయాల ప్రవేశం కొంతగలిగింది. క్రొత్తగూడెంలో నేను చూచినదానిని చెబుతున్నాను. ఆంధ్ర **labour** ఉండికూడా గోరక్‌పూర్ లేబరును పరిశ్రమ నిర్వహణకొరకు తీసుకు రావలసిన స్థితి ఈనాడు సంప్రాప్తమైనది. బహుశా రాజకీయ క్షేత్రాలుగా కార్మిక క్షేత్రాలు మారకుండా ఉంటే పరిశ్రమాభివృద్ధి తొందరగా జరుగడానికి సదుపాయాలు లభించేవి అని నేను భావిస్తున్నాను. కార్మిక సంక్షేమంకొరకు మనం కృషిచేయవలసినదే కాని, ఈ క్షేత్రాలలో మనం రాజకీయాలను ఎక్కువగా ప్రవేశపెడితే బహుశా మన పరిశ్రమలు దుర్వ్యయంతోనో ఎక్కువ వ్యయంతోనో నష్టపడడానికి అవకాశాలుంటాయి. నిజాం చక్కెరమిల్లు విషయం పరిశీలిస్తే 1952-53 లో 41 లక్షలు, 1953-54 లో 40 లక్షలైతే 1954-55 లో 32

లక్షలు మాత్రమే వచ్చినట్లు కనిపిస్తోంది. 1955-56 లో 42 లక్షలు వచ్చింది. ఒక సంవత్సరం 10 లక్షల రూపాయిల తరుగు మనకుకనిపిస్తోంది. ఇది విచిత్రంగా నేఉన్నది. దీనిని పరిశీలించవలసినదే. అది గతకాలం నాటిదైనా ఈనాటిదైనా ప్రభుత్వ పరిశ్రమ సింగరేణి కాలరీస్ బొగ్గు చాలా ముఖ్యమైనది. అక్కడ మంచి quality బొగ్గు లభిస్తుందని అక్కడ కార్మికులు చెబుతారు. పాతబావులు ఇల్లందులో ఉంటవి. ఇప్పటికి మంచిబొగ్గు ఉన్నది. కొన్ని వందల సంవత్సరాల వరకు బొగ్గు ఉత్పత్తి కావడానికి అక్కడ సదుపాయాలున్నాయి. క్రొత్తగా త్రవ్విన బావులలో మంచి బొగ్గు లభిస్తున్నది. మానేజిమెంటుమాత్రం ఎక్కువగా ఖర్చుచేస్తున్నదా అంటే ఆకాశాన్ని అంటుతున్న భవనాలను చూస్తేనే మనకు అర్థం అవుతుంది. బహుశా ఇంగ్లండువంటి దేశాలలో కట్టే భవనాలు వంటి చక్కని భవనాలు కట్టుకుని వారు ఉంటున్నారు. మంచిదే. ఆనాడు పరిశ్రమ అభివృద్ధికి ప్రథమంగా ఈ సోపానం పెట్టుకున్నారు. కార్మికశ్రేయస్సు దృష్ట్యా పరిశ్రమ అభివృద్ధిదృష్ట్యా ఖర్చు తక్కువచేసుకోవడం ఉచితమని మన అనుభవంలో తేలుతున్నది. పరిశ్రమల విషయమై ఆలోచించేటప్పుడు మనకు ముందు కావలసినది డబ్బు. ఒకవైపు taxation సమస్య వచ్చినపుడు ఏమీ చేయడం లేదని చెబుతున్నాము. రెండవవైపు పరిశ్రమలు లేవు, కార్మికులకు తగిన పనిలేదు అని చెబుతున్నాము. కొంత joint responsibility తీసుకుంటే బాగుంటుంది అని నేను భావిస్తున్నాను. తప్పకుండా taxation చేయవలసినదే. ఈనాటి పరిస్థితులలో కార్మికులు నిరుద్యోగులుగా ఉండడానికి వీలులేదు. వారి శ్రేయస్సుదృష్ట్యా పరిశ్రమలు అభివృద్ధిచెందాలి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే డబ్బుకావాలి. కొన్నిచోట్ల మనకు నష్టంవస్తున్నది. షేరులను diminish చేసి ఏదోవిధంగా సర్దుకోడానికి ప్రయత్నంచేయాలన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. నా అనుభవంలో షేర్లను తగ్గించడంకంటె ఎక్కువ పెట్టుబడిని పెట్టడమే మంచిది. లాభాలురానిచోట ఎక్కువ పెట్టుబడులను పెట్టి పరిశ్రమలన్నింటిని ప్రభుత్వ పక్షములో ఏర్పాటుచేయాలి. ఒక్కవిషయాన్ని నేను అంగీకరించలేను. దామోదర రెడ్డిగారు, విద్యాసాగర్ గారు అనుభవజ్ఞులే. వారి అనుభవాన్ని కాదనలేము. ఒక వ్యక్తిప్రభుత్వశాఖలలో సెక్రటరీగానో, డైరెక్టరుగానో నిర్వహణకొరకు నియమిస్తే ఆ పరిశ్రమను బాగుచేయ గలుగుతాడని నేనుఅనుకోను. ముఖ్యమైన పరిశ్రమలలో అటువంటివారిని కొంతమందిని పెట్టవచ్చును. ఉద్యోగస్థుల లోని నిపుణులు, అనుభవజ్ఞులయిన వారిని పరిశ్రమల గురించి తెలిసినవారిని, అనధికారులనుంచి అయినా తీసి పరిశ్రమలలో డైరెక్టర్లుగా పెట్టి నిర్వహణ చేయిస్తే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. ఏదో supervise చేస్తాము; లాభనష్టాల లెక్కలను వేస్తేనే చాలదు. భారతదేశంలోని మిగతా ప్రాంతాలలో ఏ రకంగా పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయో పరిశీలన చేయాలి. ఏ సదుపాయాలు కలిగించారో చూడాలి. అధికారులైనా అనధికారులైనా

వివక్షత లేకుండా యోగ్యులు, బుద్ధిమంతులు, integrity ఉన్నవారిని, పరిశ్రమల విషయాలను తెలిసినవారిని ప్రభుత్వం చేరదీసి వారి తెలివితేటలను వినియోగించుకుని పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయవలెను. ఏ దశలోనయినా పరిశ్రమలను హైదరాబాదు ప్రభుత్వం ప్రారంభంచేసినది. ఈనాడు కొన్ని పరిశ్రమలలో లాభాలు వస్తున్నాయి. కొన్నింటిలో నష్టాలు వస్తున్నాయి. పేర్లను తగ్గించే బదులు పరిశ్రమలలో ఎక్కువడబ్బు పెట్టాలని నేను మనవిచేస్తున్నాను.

రోడ్డు ట్రాన్సుపోర్టు విషయం చాలా ముఖ్యమైనది. ఆనాడు హైదరాబాదు ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసింది. రైల్వేలో అంతర్భాగంగా ఇది నడుస్తూ వుండేది. ఆనాడు పనిచేస్తున్నవారికి జీతాలు హెచ్చుగా వున్నాయి. ఆ హెచ్చుగావున్నవే ఈనాడు అమలులో వున్నాయి. వ్యవసాయ క్షేత్రంలో కాని, కుటీరపరిశ్రమలలో కాని, పెద్ద పరిశ్రమలలోగాని కో-ఆపరేటివ్ బేసిస్‌లో పనులు చేయాలని మనం వూహిస్తున్నాము. భావంమాత్రం చాలా పవిత్రమైనది. కలెక్టివ్ ఫార్మింగ్‌చేసిన దేశాలు వున్నాయి. చిన్నచిన్న ఫార్మింగ్‌చేసిన దేశాలు వున్నాయి. రష్యా గొప్పదేశం. అది కలెక్టివ్ ఫార్మింగ్‌నుండి ఇండివిడ్యుయల్ ఫార్మింగ్‌కు దిగజారి వస్తున్నది.

శ్రీ పి. సుందరయ్య : కలెక్టివ్ ఫార్మింగ్ నుంచి ఇండివిడ్యుయల్ ఫార్మింగ్‌లోనికి వస్తున్నారని ఎవరు చెప్పారు ?

శ్రీ బి. సత్యనారాయణరావు : మొన్ననే ఎగ్రికల్చరల్ డిమాండుమీద మాట్లాడేటప్పుడు కొందరు వ్యక్తులు చెప్పారు. అయినా వారు ఎక్కువ 'అథారిటీ' గా చెప్పగల్గుతారు. వ్యక్తులమీదనే కోఆపరేటివ్ సిస్టమ్ ఆధారపడుతుంది. కోఆపరేటివ్ మూవ్‌మెంట్‌లోకి దేవతలంటూ ఎవరురారు. వ్యక్తులే వుంటారు. ఈ వ్యక్తుల integrity మీదనే అది ఆధారపడుతుంది. గతంలో హైదరాబాద్ రాష్ట్రములో అనుభవాలు వున్నాయి. ఇప్పటికీ మనం గ్రామాలలో చూస్తూనే వున్నాము. కోఆపరేటివ్ మూవ్‌మెంటుకు చెందిన కుటీరపరిశ్రమలకు ఎంతద్రవ్యం లభించవలెనో అది లభించటము లేదు. గ్రామాలలో మేము గ్రెయిన్‌బాంక్స్ పెట్టాము. అది ఒక కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు. గ్రెయిన్ బాంక్స్ ఎవరిదగ్గర పెట్టామో అక్కడే గ్రెయిన్ అంతర్ధానమై పోయింది. ఈ విషయంలో మిత్రులు సుందరయ్యగారు నాతో ఏకీభవిస్తారు. ఖమ్మంలో 'టాకా' వుండేది. ఆ 'టాకా' ను కమ్యూనిస్టు మిత్రుడు నిర్వహిస్తూ వుండేవాడు. ఆయనపేరు జానకి రామయ్యగారు. 40,000 రు. టాకా డబ్బు దుర్వినియోగం అయినది. వేరే దుర్బుద్ధితో జరిగిందని, వారి పార్టీ ఆవిధంగా చెబుతుందని నేను భావించను. కోఆపరేటివ్ మూవ్‌మెంటుతో ఖమ్మం టాకా ద్రవ్యం తీసుకుపోయి ములుగుప్రాంతంలో దుర్వ్యయంచేసిన ఘట్టాలు

వున్నాయి. నా అనుభవాలేకావు. వారి అనుభవాలుకూడా నేను మనవి చేస్తున్నాను. మేమందరం కోఆపరేటివ్ మూవ్‌మెంటుకు వ్యతిరేకులం కాము. మా అందరిధ్యేయమే అది. కోఆపరేటివ్ మూవ్‌మెంట్‌ను build-up చేయాలనే మా ధ్యేయం హెచ్చుగా పట్టణాలలోని వ్యక్తులు ముందుకు వస్తే ఈ కోఆపరేటివ్ మూవ్‌మెంటు మీద మనం ఎదో స్వర్గాన్ని నిర్మాణం చేస్తామని అనుకొన్నాను. బహుశా అది మనకు పొసగదని నేను భావిస్తున్నాను. కోఆపరేటివ్ సిస్టమ్‌ద్వారా ఈ రూట్స్ను నడిపిస్తే మంచిది. లేకపోతే ప్రతి రూట్‌మీద వచ్చే ఆదాయముపై టాక్సేషన్ ఎక్కువ చేసినట్లయితే చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఈ హైదరాబాదులో జాతీయంచేసిన రోడ్డు ట్రాన్స్‌పోర్టును పరిశీలిస్తే దానిలో జరిగే కరప్షన్ గురించి తెలుస్తుంది. మనం సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇస్తున్నాము. ఒక కండక్టర్ ఒక సంవత్సరం కాగానే మళ్ళీ ఉద్యోగం చేయడు. అటువంటివి వున్నాయి. లేవని చెప్పటానికి వీలులేదు. మంచి ధ్యేయంతో జాతీయం చేశాము. ఈనాడు మనకు మంచి వూహాలే వున్నాయి. మానవుల యొక్క భావాలలో పవిత్రతను సంపూర్ణంగా ఒక్కనాడే తీసుకు రాగల్గుతామని మనం భావించకూడదు. సమష్టిబాధ్యతగా taxation policy ని ఆలోచించి taxes ను సక్రమంగా ఎక్కువచేసి, పరిశ్రమలనుఅభివృద్ధి చేయాలని ప్రభుత్వం వారికి మనవిచేస్తూ యింతటితో సెలవు తీసుకొంటున్నాను.

[Sri G. Venkata Swamy — (سرپور محفوظ) شری جی- وینکٹ سوامی
(Sirpur - Reserved)] — مسٹر اسپیکر سر — انڈسٹریز کو ترقی دینے کی خاطر جو ڈیمانڈ آنریبل چیف منسٹر صاحب نے اس هاوس مین پیش کیا هے مین اُس کو ولکم (welcome) کرتا هون - لیکن اسکے ساتهه هی ساتهه آج تك جو خامیان انڈسٹریز کے مینیجمنٹ (management) کے سلسله مین واقع هوئی هین یا جن کے آئنده واقع هونے کا امکان هے اُن کے متعلق بهی مین تهوڑا بهت کهنا ضروری سمجهتا هون - اگر ان خامیون کو دور نهین کیا گیا تو مجهے اندیشه هے که جسطرح سابقه گورنمنٹ مین شری بی- رام کرشناراؤ کے زمانے مین انڈسٹریز بجائے ترقی کرنے کے دن به دن گرتی گئین اُسیطرح آندهرا کی انڈسٹریز بهی بجائے همین فائده پهنچانے کے نقصان پهنچائینگی - آنریبل چیف منسٹر صاحب نے فرمایا که همین انڈسٹریز کی ترقی کے سلسله مین بهت کچهه کام کرنا هے - مجهے هی نهین بلکه آندهرا پردیش کے پورے عوام کو چیف منسٹر شری سنجیوا ریڈی سے توقع هے که اُن کے زمانے مین یهان کئی انڈسٹریز ترقی کرینگی - مین یهان سرپور اور سرسلك کے سلسله مین کچهه کهنا ضروری سمجهتا هون - وهان مزدوروں کے ساتهه جو نا انصافیان هوتی هین مین اُنسے واقف هون - کیونکه وهان مزدوروں کی یونین مین مجهے کام کرنے کا موقع ملا هے - مین وهان کی بهت ساری خامیون کو هاوس کے سامنے رکهه سکتا هون - برلا برادرس نے سنه ۱۹۵۳ع مین سرپور پیپر ملز کو حاصل

کیا۔اُس وقت وہ انڈسٹری اور اوس کی مشنری اچھے پیمانے پر چلنے کی حیثیت رکھتی تھی - اور اوس وقت برلا برادرس کو دینے کی کوئی ضرورت نہین تھی - نہین معلوم برلا برادرس کسطرح حیدرآباد مین اوس انڈسٹری کو حاصل کرنے مین کامیاب ہو گئے - اوس وقت اوس ملز سے ۱۴ سے ۱۸ ٹن کاغذ نکالا جاتا تھا - برلا برادرس نے اپنے ھاتھہ مین لینے کے بعد یہ دعوی کیا کہ اُس مین ۴۵ سے ۵۰ ٹن تک کاغذ نکالا جائیگا - حالانکہ واقعہ یہ ھے کہ اوس وقت حکومت کی جانب سے اس انڈسٹری کو چلانے کی اسکیم تیار کیگئی تھی - اور اوس کے تحت ایك نیا مشین بھی لایا گیا تھا - وہ مشین ۳۰ تا ۴۰ ٹن کاغذ تیار کرنیکی قوت رکھتی تھی - گویا اس مشین کے آنے کے بعد وھان ۴۵ تا ۵۰ ٹن کاغذ تیار ھو سکتا تھا - لیکن یہ دعوی کیا جارھا ھے کہ محض برلا برادرس کے آنے کی وجہہ سے وھان کی پیداوار مین اضافہ ھوا ھے، حالانکہ ایسا نہین ھے بلکہ نیا مشین لانے کی وجہہ سے پیداوار بڑھی ھے - اسکے علاوہ سنہ ۱۹۵۳ع مین جب یہ انڈسٹری برلا برادرس کے حوالے کیگئی تو اُس وقت اُسکی مشنری کی حالت اچھی تھی - لیکن آج اگر کسی اکسپرٹ کو وھان بھیجا جائے تو معلوم ھوگا کہ وھان کے پلانٹس کی حالت اتنی ردی ھو گئی ھے کہ سوائے اون کو (مینیجمنٹ کو) سزا دینے کے اور کوئی صورت نہین ھے - چیف انسپکٹر آف بوائلرس، شری مورتی نے انسپکشن کرنیکے بعد یہ رائے ظاھر کی کہ چند ھی سال کے اندر یہ ساری مشنری تباہ ھو جائیگی - برلا برادرس کا مقصد صرف اوس انڈسٹری سے زیادہ پراڈکشن حاصل کرنا اور پیسہ کمانا ھے - وھان کی مشنری کو اچھی حالت مین رکھنا اُن کا مقصد نہین ھے - ان حالات مین، مین حکومت سے خواھش کرتا ھوں کہ ایسی انڈسٹری کی حفاظت کرنیکی جانب حکومت زیادہ توجہہ دے - برلا برادرس آج اوس سے لاکھون روپیہ کمارھے ھین حکومت کو چاھئے کہ اس جانب بھی توجہہ دے -

اس کے بعد مین سرسلك فیکٹری کے متعلق تھوڑا سا عرض کرونگا - یہ فیکٹری سارے ایشیا مین اپنی نوعیت کی ایك ھے - لیکن وھان کے مزدوروں کی حالت بہت خراب ھے - آئے دن وھان ایکسیڈنٹس (accidents) ھوتے رھتے ھین - اور خطرناك اکسیڈنٹس ھوتے ھین - بعض وقت تو مزدوروں کا سر کٹ کر ایك طرف جاتا ھے اور ھاتھہ پاؤں ایك طرف جاتے ھین - وھان ایك پلانٹ جس سے گیاس پیدا کی جاتی ھے وہ اتنا خطرناك پلانٹ ھے کہ اگر خدانخواستہ عدم نگرانی کی وجہہ سے پھٹ جائے تو اوس کے دھماکے سے سارا کاغذ نگر برباد ھو جائیگا - کیونکہ اُس مین خاص قسم کے کیمیکلس (chemicals) وغیرہ تیار ھوتے ھین - اگر اوسکی دیکھہ بھال نہ کی جائے تو سارا کاغذ نگر برباد ھو جائیگا - برلا برادرس اسطرح اُس انڈسٹری کو چلا رھے ھین کہ ساری مشنری تباہ ھو رھی ھے - مین حکومت سے خواھش کرونگا کہ وہ انڈسٹری کو فوراً اپنے ھاتھہ مین لے لے - اس کے علاوہ وہ ایك پیئنگ انڈسٹری (paying industry) ھے - جس پر توجہہ دینے کی سخت

ضرورت ہے ۔ اس میں شك نہین کہ ہمارا ملك اگریکلچرل ملك ہے لیکن حکومت ہند نے یہ اعلان کیا ہے کہ دوسرے پانچ سالہ منصوبہ میں انڈسٹریز کی طرف زیادہ توجہہ دیجائیگی ۔ اس وقت برلا برادرس کی جانب (۳۱،۲۹) لاکھہ روپیہ اون ہیں ۔ (loan) جس وقت انہون نے اس انڈسٹری کو حاصل کیا تھا تو اوس وقت انہون نے وعدہ کیا تھا کہ جو بھی لون ہے وہ ایك یا دو سال مین واپس کردیا جائیگا ۔ لیکن افسوس ہے کہ اب تك انہون نے صرف تھوڑا سا روپیہ حکومت کو واپس کیا ہے ۔ اسلئے مین موجودہ چیف منسٹر صاحب سے خواہش کرونگا کہ اس وقت جو بھی رقم برلا برادرس کے ذمہ ہے آسکو شیر کیپٹل (share capital) مین تبدیل کرکے اس انڈسٹری کو نیشنلایز (nationalise) کیجئیے ۔ ایك اور ہتیاچار بھی کاغذنگر مین مزدورون کے ساتھہ کیا جارہا ہے جس کے متعلق مین حکومت کو آگاہ کرنا ضروری سمجھتا ہون ۔ وہان ایك ایك وقت مین سات سات سو مزدورون کو ٹرین مین بھر کر لایا جاتا ہے ۔ اگر گستاخی نہ ہو تو یہ کہونگا کہ کاغذ نگر ساوتھہ آفریکا بنا ہوا ہے ۔ جسطرح ساوتھہ افریکا مین نیگروز (Negroes) کے ساتھہ برتاو کیا جاتا ہے ویسا ہی برتاو کاغذ نگر مین مزدورون کے ساتھہ کیا جاتا ہے ۔ ایسی صورت مین ان انڈسٹریز کو ان لوگون کے ہاتھہ مین کیون دیا جا رہا ہے ۔ اگر حکومت ان انڈسٹریز کو اپنے ہاتھہ مین لیکر چلائے تو حکومت کو لاکھون روپیہ کا فائدہ ہوسکتا ہے ۔ اسکے علاوہ وہان کے ٹیکنیکل لوگون سے یعنی انجینیرس وغیرہ سے اگریمنٹ (agreement) لیا جاتا ہے کہ وہ نوکری سے نہین نکلینگے ۔ جو لوگ ایسا اگریمنٹ کرنے پر تیار نہین ہین اون سے رزگنیشن (resignation) دینے کے لئے کہا جاتا ہے ۔ کئی لوگون کو اس طرح نکالا گیا ہے ۔ وہان ایك ایك مارواڑی ایك ایك سال مین چھہ سو روپیہ کی ترقی کرتا ہے لیکن ایك ورکر کو سالانہ دس روپیہ بھی زیادہ نہین دئیے جاتے ۔ اگر ایسے لوگون کے ہاتھہ مین انڈسٹریز رہین تو ہمارے ملك کو کسطرح فائدہ پہونچ سکتا ہے ۔ انڈسٹریل کورٹ مین کیس چلانے کے لئے ایك مہنہ مین ایك لاکھہ روپیہ خرچ کرتے ہین لیکن بونس کے لئے خرچ کرنا نہین چاہتے ۔ یہی حال آلوین اور اسبسٹاس کا ہے ۔ آلوین مین حکومت کے (۵۴) فیصد شیرس ہین مین چیف منسٹر صاحب سے درخواست کرونگا کہ حکومت ان انڈسٹریز کو اپنے ہاتھہ مین لیکر چلائے ۔ اسبسٹاس مین حکومت کے (۶۴) فیصد شیرس ہین ۔ شوگر فیکٹری بھی تقریباً حکومت کی ہی ہے ۔ اس کو بھی حکومت اپنے ہاتھہ مین لے لے ۔ تب ہی ہم سکنڈ فائیو ایر پلان مین انڈسٹریز کو آگے بڑھا سکتے ہین ۔ ایك اور بات کہنا مین ضروری سمجھتا ہون ۔ گورنمنٹ آف انڈیا نے فیصلہ کیا ہے کہ ورکرس کے ریپرزنٹیٹیوز (representatives) کو ڈائرکٹرس بنایا جائے ۔ چیف منسٹر صاحب سے ورکرس یہ آشا رکھتے ہین کہ وہ اس سلسلہ مین ایك قدم آگے بڑھائینگے ۔ اگر اس طرح کا قدم اٹھایا جائیگا تو ورکرس بھی چیکنگ (checking) رکھہ سکینگے کہ کہان کہان مسمینیجمنٹ (mismanagement) ہورہا ہے، کہان کہان لاکھوں روپیہ غبن ہو رہا ہے، کہان کہان مینیجمنٹ اپنے

فائدہ کے لئے حکومت کا نقصان کر رہا ہے۔ مین حکومت سے خواہش کرونگا کہ میرے اس سجیشن پر غور کیا جائے۔ تاج گلاس فیکٹری کا مسئلہ بھی ایك بہت بڑا مسئلہ بنا ہوا ہے۔ وہاں ایك زمانہ سے لاکھون روپیہ کہایا جارہا ہے۔ حکومت کی جانب سے اوسکو لاکھون روپیہ لون دیا گیا۔ زمانہ بدل چکا ہے لیکن اُن لوگون کی پرانی عادت بدلی نہین۔ کم از کم اس دور میں تو اوس عادت کو بدل جانا چاہئیے آخر میں، میں حکومت سے خواہش کرونگا کہ میں نے جو سجیشنس دئے ہین اون کو قبول فرمائیے۔ آخر مین اسپیکر صاحب کا شکریہ ادا کرتا ہون کہ انہون نے مجھے بات کرنے کا موقع دیا ہے۔

**Smt. Kusum Gajapathi Raju* (*Gajapathinagaram-General*): With your permission, I would like to go a little bit into the time before the formation of the Andhra Pradesh. The Telugu-speaking areas were divided into two parts in the country-what was formerly Andhra and what was formerly Telangana. They came together for the cultural resurgence of Telugu culture; but there can be no such cultural resurgence without a sufficiently good economic rehabilitation of the working classes - instead of the present show we have and pomp right at the top, paid for by the starving tax-payers.

The former Andhra State was predominantly agricultural. We had no industries, Sir, worth speaking of, and, consequently, we had no cities. Hyderabad supplied the great necessity of the former Andhra Province. Our Ministers came here and they found that Hyderabad was a very nice place to fatten themselves and their dependents and friends on the industrial potential here. Now, unlike the former Andhra Province, the former Telangana was industrialised. True, the Nizam who would not be considered an industrial magnate-many of us regarded him as a man with a sort of 18th century ideas brought into the 20th century—but, even so, he did have some kind of industries, possibly to keep himself going on and to help certain vested interests around him like Mr. Laik Ali and the gentleman who built the Gandhi Bhawan for the benefit of the Congress Party today.

The Ministor for Planning & Development (*Sri V. B. Raju*): Historically, a very incorrect fact.

Smt. Kusum Gajapathi Raju: I do not think so.

The only industrial concern which is run by the Government making some kind of profit today is the Nizam Sugar Mills; but I shall come to that later. The face value of the shares in Government industries may be in hundreds but their market value is just about Re. 0-4-0 or Re. 0-5-0. Obviously, the market value for ministry also is no higher than Re. 0-4-0 or Re. 0-5-0. So far as the Nizam Sugar Factory, I would compare it with the Vuyyur factory. The Nizam Sugar Factory has a crushing capacity which is about

twice as much as that of the Vuyyur factory, but yet the profits shown are 42 lakhs as against 32 lakhs of the Vuyyur factory. The Congress Government is of course the heir to the Nizam and, like their predecessors, they also believe in having their own vested interests,—not necessarily local,— around them, to keep them going on. They seem to have developed fancy for Marwari capitalists in this country. The special favourite, I think, is the Birla group. They have enlisted the help of the Birla group in managing a number of their industries here. Now, I would like to know whether the help of the Birlas was enlisted because the Government finds itself incompetent to run the industries, and what exac:ly are the terms of agreement between the Government, the nominal managing agents, and the Birla Group. I would like the details to be laid on the Table of the House immediately. I was listening to what the Chief Minister had said about his wanting co-operation etc. Since he seems to be so much interested in the industrialization of this State, I would be very glad indeed if he places this agreement on the Table of the House immediately. There is also the Taj Glass Factory. It seems to be rather a famous thing in this place. They had a loan from the State Finance Corporation of about 20 lakhs. The loan has not been repaid. They have made it clear that they have no intention of repaying the loan ; and, on the other hand, they have made a demand of another 20 lakhs. Now what exactly is the inducement they have offered to the Government to put in the extra 20 lakhs and what are the terms of the agreement there? Allwyns which seems to be another firm in which the Government is taking interest have a short decline in their share value. They are 40 percent of their original value. Why? With such great interest being evinced in industrialization, I do not see why the share values of the supposedly Government-managed firms go down so steeply. The Singareni Collieries are supposed to have a very fine quality of coal and they are supposed to be almost in a monopolistic position in the south and in a position to supply coal all over; and, yet why is it that their profits are so low. Government said the overhead charges are high. Is it possible to get another type of management other than Mr. Jagtiani who might be able to pull down the overhead costs? All these questions are rather serious when it comes to the modern State and the Ministers want to help in the industrialization. But I do not see they are doing anything about it. They seem to encourage and bolster Birlas and lesser Birlas and seem to be unable to manage without them altogether.

I would therefore demand the appointment of a Committee in this House to enquire into all these state-managed industries, and I would also demand that the reports of Kasturibai Lalbhai Committee, the Wadia Committee and the Daghe Enquiry Committee be laid on the Table of the House.

Thank you, Sir.

*శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి (అనపర్తి) : అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయకంగా ఆహార పదార్థాలకు సంబంధించినంతవరకు surplus State గా భావించ బడుతున్నది. పాడి పంటలు, మొదలగు సహజ సంపదలు కూడా ఉన్నాయి. అయినప్పటికి మన రాష్ట్రంయొక్క సరాసరి ఆదాయం భారత దేశం మొత్తం సరాసరి ఆదాయం కంటె చాల తక్కువగా ఉన్నది. మన per capita income 236 రూపాయలు మాత్రమే. భారతదేశంలో సరాసరి ఆదాయం 281 రూపాయలు ఉన్నవి. ఆంధ్ర రాష్ట్రం సహజ సంపదలు గలిగిన రాష్ట్రం. ఆహార పదార్థాల కొరతలేని రాష్ట్రం అయినప్పటికి ఎందుచేత తలసరి ఆదాయం ఇంత తక్కువ అవుతున్నది అని చూచినట్లయితే "పారిశ్రామికంగా దేశం అభివృద్ధి కాకపోయినట్లయితే వ్యవసాయకంగా ఎంత ముందుకు పోయినప్పటికీ తలసరి ఆదాయం పెరగదు" అని తక్షణమే అర్థమవుతుంది. జనాభా చూచినట్లయితే 3 కోట్లకు మించి ఉన్నది. అందులో కోటి మంది మాత్రమే పని చేస్తున్నారు. అంటే economic గా active గా ఉన్నవాళ్లు ఒక కోటి మంది అయితే పనిలేకుండా ఉన్న వాళ్లు 2 కోట్ల మంది. పనిచేసే ప్రతి ఒక్క మనిషిమీద ఇద్దరు మనుష్యులు ఆధార పడుతున్నారన్నమాట. ఇటువంటి పరిస్థితులలో ఎప్పటికి మనం full employment సంపాందించుకో గలుగుతాము ? తలసరి ఆదాయం ఎలా పెంచగలుగుతామని ఆలోచించినట్లయితే వ్యవసాయకంగానే కాకుండా పారిశ్రామికంగా కూడా మనం అభివృద్ధి చెందవలసి ఉంటుంది.

మొదటి పంచవర్ష ప్రణాళికలో భారి పరిశ్రమల కొరకు చేసినది ఏమీ లేదు. Andhra Paper Mills, Ceramic Factory వంటి ఒకటి, రెండు, భారీ పరిశ్రమలు మాత్రం కనపడుతున్నాయి. అవి కూడా ఈ మధ్య వరకు ఏమీ లాభదాయకంగా లేవు. ఇప్పుడిప్పుడే లాభాలు సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. భారీ పరిశ్రమలు, లఘు పరిశ్రమలు అభివృద్ధి చెందితేనేగాని మన ఆదాయం పెరగదు. అందరికి పని కల్పించలేము అని తెలుస్తూనే ఉన్నది. రెండవ పంచవర్ష ప్రణాళికలో అనేక ఫ్యాక్టరీలు పెట్టాలని సంకల్పించాము. Sugar Factory ల గురించి అనేక మందికి licences ఇవ్వబడినాయి. సిమెంటు ఫ్యాక్టరీలగురించి కూడా కొంతమందికి licences ఇవ్వబడ్డాయి. Sugar Factorys లో share ధనాన్ని పోగుచేయడానికి చాలమంది ఎంతో ఉత్సాహంగా ముందుకు వచ్చినప్పటికి అవి పోగు పడడంలేదు. కారణం ఏమిటో తెలియడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం మరికొంత శ్రద్ధ వహించి share ధనాన్ని తగ్గించో, మరొక విధంగానో సహాయపడక పోయినట్లయితే ఆ ఫ్యాక్టరీలైనా రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో వస్తాయన్నే ఆశ లేకుండా పోతుంది.

రెండో పెద్ద వృత్తి చేనేత Weavers ఉన్నారు Handlooms ఉన్నాయి. ఈ handlooms పరిస్థితి కూడా అంత ప్రోత్సాహకరంగా లేదు. Subsidy లు ఇస్తూనే ఉన్నాము. కాని అవి చాలీచాలకుండా ఉన్నాయి. వారి కుటుంబాలు గడవడమే లేదు. ఇంకా ఎక్కువ చేయవలసిన అవసరం కూడా కనపడుతున్నట. ఇట్లా ఎప్పుడూ సబ్సిడీలు ఇచ్చుకుంటూ పోవలసిందేనా ? దీనికి ఏమి మార్గం లేదా ? నాకు ఒకటి తోస్తోంది. Power looms ను introduce చేయండి. ప్రస్తుతానికి weavers అంతా oppose చేస్తారు. దానికి సందేహంలేదు. కాని కొంతకాలం పోయేటప్పటికి power looms వల్ల వాళ్ల ఆదాయం పెరుగుతుంది. వాళ్ళ వృత్తికూడా పెరుగుతుంది. ఎక్కువ బట్ట export అయినప్పటికి కూడా ధర పడిపోదు. వాళ్ళకు ఎక్కువ ఆదాయం వస్తుంది. పని జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం దీనిని గురించి brave steps తీసుకోవలసి ఉంటుందని, తాత్కాలికంగా వచ్చే అడ్డంకులను లెక్క చేయకూడదని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఆంధ్ర పేపర్ మిల్లులో ఇప్పుడు strike జరుగుతున్నది. అందువల్ల production ఆగిపోతున్నది. మనకు ఒక పేపరుమిల్లు ఉన్నది. దానికి లాభాలు తక్కువగా వస్తున్నాయి. మానేజిమెంటులో శక్తి లేకపోవడం, tactical గా deal చేయలేకపోవడం, ఈ strike కు కారణమనుకొంటున్నాను. అక్కడి కార్మికులకు 6 రూ. లు ఎక్కువ యిస్తామనే ఆశ కల్పించారు. వారికి నచ్చచెప్పే వారెవరు లేకపోవడంవలన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం యిస్తానన్న 6 రు.లు బుద్ధిపూర్వకంకానే యివ్వడం లేదనే ఆలోచన వారిలో కలిగింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందా, లేదా అనే విషయం ఆలోచించకుండా ముందుగా హామీ యిచ్చినందువల్ల ఆ కార్మికులు దానినే పట్టుకుని "6 రూ. లు యిస్తామని చెప్పి ప్రభుత్వం మళ్ళా వెనక్కు పోయింది" అని గోల చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వంవారు ఈ విషయాలన్నింటినీ ఆలోచించి వారిని సానుభూతితో చూచి, strike ను అంత మొందించక పోయినట్లయితే production దెబ్బతింటుంది, నష్టం వస్తుంది.

ఇక్కడ Road Transport జాతీయం చేయబడింది. చాలా నష్టం వస్తున్న సంగతి కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను ఈ విషయమై కొంచెం పరిశీలించినాను. నాకు తెల్సినంతవరకూ high salaries ఒక కారణంగా కనబడుతోంది. Inefficient management కూడా ఒక కారణంగా కనబడుతున్నది. హైదరాబాదు స్టేటు మూడుభాగాలుగా విడిపోయినప్పుడు 60, 40 నిష్పత్తిలో అక్కడ వున్న కార్మికులను, technical personnel నూ పంచినప్పుడు మనకు ఎక్కువమంది వస్తున్నారు. 40 కంటే ఎక్కువ పోలేదు. అందుచేత ఇది ఒక ముఖ్యకారణంగా కనబడుతోంది. Discriminate గా

మనకు spare parts అవసరముంటాయో, లేదో లేకయకుంటా కోటిరూపాయల విలువచేసే spare parts పాతబడిపోయినాయనే సంగతి ఇంతవరకూ తెలిసినదే. దీనిని గురించి సమగ్రమైన పరిశీలన చేయకపోతే నష్టం అట్లా వస్తూనే వుంటుంది. ఇకముందుకూడా ప్రభుత్వం nationalise చేసే సంస్థమీద నమ్మకం పోతుంది. నేషనలైజ్ సిద్ధాంతాన్నే వ్యతిరేకించడానికి మొదలుపెడతారు. కాబట్టి దీనిని అతిత్వరలో పరిష్కారం చేయవలసి వుంటుంది. ఇంకా ఇతర జిల్లాలలోకూడా మోటార్ రవాణాను nationalise చేయాలా, వద్దా అనే సమస్యలున్నాయి. ఏమైనప్పటికీ nationalised industries లో మనుషులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి వారిని అవతలకు పంపలేము కాబట్టి ఇంకా 1, 2 జిల్లాలను nationalise చేసి ఈ workers ను, technical personnel ను అక్కడకు పంపించినట్లయితే మనకు నష్టం లేకుండా, లాభదాయకంగా వుంటుందనుకొంటున్నాను.

*శ్రీమతి వై. సీతాకుమారి (భాన్సువాడ): ఈడిమాండును నేనుబలపరుస్తూ ఒకటి, రెండు సూచనలు చేస్తున్నాను. ఆసియాకంతకూ పెద్దపెద్ద పరిశ్రమలని పేర్కొనబడిన భారీపరిశ్రమలు తెలంగాణాలో ఉన్నాయి. అవి భారతదేశానికంతకూ చాలా గొప్పవిగా భావించబడుతున్నాయి. ఇప్పుడు అదృష్టవశాత్తూ మన ఆంధ్రులమంతా ఒకటిగా అయినాము. మన అందరికీ సరిపోయే పరిశ్రమలు మనకు ఉన్నాయి. వాటిని మనం బాగా పెంపొందేటట్లు చేసికొని, వాటిలో ఏమైనా లోపాలున్నట్లయితే వాటిని తొలగించుకొని అభివృద్ధి చేసుకోవలసి యున్నది. ఇప్పుడు అనేకమంది సభ్యులు చేసిన సూచనలప్రకారం కొద్ది రోజులలో మనదేశంలో వుండే పారిశ్రామికలోటు అంతాపోయి, మనం అందరికీ ఆదర్శవంతమైన జాతిగా పరిగణింపబడగలము. అందుకై మనం సర్వశక్తులనూ ఉపయోగించి, పరిశ్రమలనన్నింటినీ బాగా అభివృద్ధి చేసుకోవాలి. ఇంకా factories ను నెలకొల్పడానికి ప్రయత్నం చేయవలసి వుంటుంది. నిజామాబాద్ పంచదారమిల్లును గురించి చాలామంది సభ్యులు వారికి తెలిసిన విషయాలను, అందులోని లోపాలను చెప్పారు. దానినిగూర్చి నాకు తెలిసినలోపాలు కొన్ని చెబుతాను.

అక్కడ కొందరు పెద్దపెద్ద భూస్వాములు ఎక్కువ కోటాలను తీసికొని తమకులేని కోటాలను కూడా బీదరైతుల దగ్గరనుంచి తీసికొని వేరే ఎక్కువ ధరలకు అమ్ముతారట. ఇందువల్ల బీదరైతాంగానికి చాలా నష్టం కల్గుతున్నది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు note చేసికొని ప్రభుత్వం అక్కడ ఎవరిని నియమించినదో వారిని విచారించడానికి ప్రయత్నించవలసివుంటుంది. అక్కడ చాలా లోపాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ప్రతిచిన్న విషయాన్ని కూడా సవ్యంగా విచారించి ఈ చక్కెర ఫ్యాక్టరీని సౌభాగ్యవంతమైనదిగా రూపొందించవలసి ఉంటుంది.

ఇదివరకు నిజామాబాదు రైతులు వారి దగ్గరకు రాయబారాలు వెళ్ళి నారు. కొన్ని విషయాలు చెప్పారు. ఇప్పుడు మళ్ళా వెళ్ళడానికి సిద్ధంగా వున్నారు. Co-operative basis మీద నిజామాబాద్‌లో ఇంకొక చక్కెర మిల్లును నెలకొల్పాలని అనుకొంటున్నారు. అక్కడ వారికి తగినంత నీరు ఉన్నది. కావలసిన చెరుకుపంట అధికంగా ఉన్నది. రైతులదగ్గర చాలా ధనం ఉన్నది. కావలసినంత సొమ్ము shares వసూలు చేస్తామంటున్నారు. అదికూడఒక ముఖ్యమైన అవకాశంగా తీసికొని త్వరలోనే అక్కడ రెండవ చక్కెర ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతించవలసినదని ముఖ్యమంత్రిగారికి విన్నవిస్తూ ఈ డిమాండును బలపరుస్తూ నేను విరమిస్తున్నాను.

* శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు Table మీద పెట్టిన కాగితాలను చూచాము. వారు మొట్టమొదట చేసిన ఉపన్యాసం కూడా విన్నాము. కాని పరిశ్రమలవిధానంలో మన రాష్ట్రానికి ఒక నిర్దుష్టమైన పాలసీ లేదని తోస్తున్నది. భారతదేశానికంతకూ కూడ ఒక నిర్దుష్టమైన పాలసీ లేదని నా ఉద్దేశ్యం. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఒక రాష్ట్రానికీ, మరొక రాష్ట్రానికీ చాలా తేడాలున్నాయి. మన రాష్ట్రంలో మొత్తం investment చూచినట్లయితే 2% కంటె ఎక్కువలేదు. మిగిలిన అన్ని రాష్ట్రాలలోనూ అట్లాలేదు. organised labour చూచినట్లయితే 6% కంటె ఎక్కువలేదు. మిగతా రాష్ట్రాలలో ఇంకొక విధంగా ఉన్నది. Cottage industries 42% ఉన్నవి. ఈ స్వభావ గుణాలనుబట్టి మన రాష్ట్రానికి ఒక industrial policy ఏర్పరచుకోవడం చాలా అవసరమని తోస్తున్నది. అది ఏర్పరచు కొన్నప్పటికీ మన రాష్ట్రంలో వుండే ఖనిజ సంపదను ఉపయోగించనిదే లాభం లేదు. Management - labour relations ను బట్టికూడా వ్యాపారసంస్థలలో, పారిశ్రామిక సంస్థలలో ఉత్పత్తి పెంపొందుతూ ఉంటుంది. ఈ విషయాలన్ని దృష్టిలో పెట్టుకొని ఒక పాలసీని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇది ఎంత త్వరలో ఏర్పాటుచేస్తే అంత ఎక్కువ వెలుతురు వస్తుంది. అందుచేత ఈ విషయంలో ఆలస్యముచేయకుండా ఒక నిర్దుష్టమైన పాలసీ స్టేట్‌మెంట్‌ను తయారుచేయాలని కోరుతున్నాను. ఈ పరిశ్రమలను గురించి కొన్ని పునాది విషయాలు తెల్సుకొనడానికి నేను 4 రోజులనుంచి ప్రయత్నిస్తున్నాను. మనకున్నటువంటి సాహిత్యం పత్రికలలోనూ, Economic Bureau, Statistical Bureau యిలాంటి వాటిల్లో ఉన్నాయి. కాని అందులో చాలా ముఖ్యమైన పుస్తకములు దొరుకుటలేదు. ముఖ్యంగా మనరాష్ట్రంలో ఉన్నటువంటి industrial rated capacity ఎంత? ఏఏ పరిశ్రమలలో ఎంతెంత ఉత్పత్తి క్షమత ఉన్నది? ఇందులో ఎంతమూలపడి ఉన్నది, ఎంతవరకు ఉపయోగంలో ఉన్నది అనే విషయాలు తెలుసుకొనడానికి books అందుబాటులో లేవు. స్వరాజ్యం వచ్చినతరువాత 1947 వ సం॥నుంచీ

**Sri A. V. Bhanoji Rao (Vishakapatnam)*: Mr. Speaker, Sir, We have been given a note on the industries that are established in Telangana, which is now Andhra Pradesh. Out of the industries that are established in this area, there are 40 industries where Government have taken shares or given loans. We find that some of the major industries are running successfully while some are running at a loss. Now, the question is: Are we going back to dig the history as to why these industries were established and why they failed or are we going to see how best those industries which are not paying can be e ctified, if possible?

For any industry to succeed, there are certain fundamantals to be observed. One is, you must have demand in a particular area for that particular industry. The second is that raw material should be available along with transport. The third is while you plan for setting up of an industry you have to see how much that particular industry costs and at the same time what would be the results that would be available when the factory was completed. Most of the industries and I have got a peculiar aptitude to study them, not that I am an industrialist - that are started in various places, as far as I can see, have failed because of the above fundamentals beingn

not observed and also due to short - sightedness. I shall give an instance. A factory is built up at an estimated cost of say 50 lakhs of rnpees. They calculate 50 lakhs as requirmg for construction and create about 6 lakhs towards reserve working fund. But when actually the factory is completed, it may cost about 60 lakhs by which time the reserve fund will also have been swallowed by the construction itself so much so when the factory starts working, they are short of reserve fund or working capital. Then, of course, this industry will have to approach the various Banks or other sources to seek money. Thereby, this industry will be in a very very precarious condition. What I submit is, in the beginning itself, if these fundamentals are observed and a certain amount say one third of the capital cost of the industry is laid by for unforeseen expansions and for the working capital, you can rest assured that most of the industries will not come into this bad situation.

As a matter of fact, Sir, there are two or three factories, and the Chief Minister, of course, knows about it, which are very paying in Andhra Pradesh and which went into others' hands for the simple reason that they have not laid by any reserve fund for the working of these factories so much so that the people who had invested money in the beginning had to surrender their claims either by sale or by lease. This is due to the fact that they did not have the foresight as to how any industry is to be run.

Well, let us not go into the merits and demerits whether these industries are run successfully or badly. But I would suggest to the hon. Chief Minister that a Committee might be formed to go into the question whether the industries that have now failed can be resurrected and made to pay. This expert Committee must consist not of experts on theory; they must be well-versed with such industries in other Provinces where they are run successfully. They will be able to tell us what are the defects in these industries and how they can be rectified. So, it is my opinion that an Industrial Advisory Committee consisting of experts and industrialists who have got experience in the line should be appointed to give advice to the Government in the right way.

Another thing which I would like to bring to the notice of the hon. Chief Minister is this : We have got many resources in Telangana - various ores, coal, iron ore, even gold and such other things. There is lot of mineral wealth in this area. I would bring to the notice of the hon. Chief Minister that a geological survey was conducted by Prof. Mahadevan, Professor in the Andhra University. I had talked with him and, he said, when he was in Hyderabad service he had surveyed some of the areas and found that there were very rich minerals in Hyderabad State. I would suggest that another Committee might be constituted by asking for the lending of the services of Prof:

Mahadevan for an year or two and putting him in charge of this Committee. This Committee could investigate minutely what are the resources of mine in the whole area and suggest whether it was possible to put up any factories and if so where they could be located. In my opinion, it is possible to build up very big industries in our State by exploring the mineral wealth of Telangana.

Lastly, Sir, I would like to refer to one aspect which is common in every industry. Hon. members know about the shipyard at Vizagapatnam. When it was started by the Scindias, they were unable to put up the necessary finance. They financed nearly 4½ crores of rupees and started it; but the further amount necessary, they could not finance because this is an industry which will never pay for 100 years to come. There are industries like that. Even if we read the British history, we will find that it took them 150 years to make industries like this self-sufficient. What did the State do? The State used to come to the aid of the firms. That was the case in United States and in Ireland. In every country, there are such industries which will not pay in the near future but will take some century before they could pay themselves. When labour troubles started in the Vizagapatnam shipyard, I happened to meet the labour leaders and explained to them that it was a national industry which was in its infancy and that this industry could not be expected to give any dividend at any time. I told them that it was only for the benefit of whole of India that this industry was started and it was the duty of the labour to cooperate with the Government as far as possible, because they were paid very good emoluments and looked after very nicely. If in every five months, they began to make demands from this industry, which did not pay a single pie in 50 years or even 100 years, I told them, they should be patriotic enough to see that it was developed to the utmost. But I don't think it had any effect on them. Take for instance, countries like Germany and Japan. We know how industries were flourishing in those countries before the second World War and how they were smashed to bits. There was nothing left in both the countries after the war. But now we see how those countries have rehabilitated the industries and how the whole resources have been developed. I am told that even the lowest man contributed his share for the cause of the country and rebuilt the industries. I would stress that it is the duty of the labour, nay, it is the duty of everyone to put forth his best efforts to see that the country thrives in the industiral field in every way. I would appeal to the labour leaders that unless they co-operate fully to make for the success of our industries, they could not thrive, as they ought to.

Thank you, Sir.

Mr. Speaker: As there is very little time, I would request hon. Member Sri V. K. Naik to make his speech a very brief one.

There is only one hour left and I have to give time for the hon. Leader of the Opposition and for the hon. Chief Minister.

Sri N. Sanjeeva Reddi: I would suggest that he might simply read the headings of what he wants to speak. (Laughter)

**Sri V. K. Naik (Sultanbazar):* Mr. Speaker Sir, in fact, I would simply concentrate on mere headings, as suggested by the hon. Chief Minister. In the speech which the hon. Chief Minister has delivered today, he has just laid the facts as the hon. Finance Minister did, while tracing the financial position of the State in hie Budget speech. He has just given us the bare facts of the working of the factories, as they exist today in Andhra Pradesh. There are policies which have to be relatively co-ordinated for the small-scales large-scale, medium-scale and heavy industries along with cottag, tndustries. What I would suggest is, it would do no good to recapi-iulate why these industries failed and what they would have paid us if there had been a good administrator or a good administrative machinery at the Managing Director's level or at the industrial level or at the Government's level. They are there, as it is. Let us pull together; let us call for the facts. I think, in the facts given to us, some additional facts should be mentioned. For instance, regarding the loans advanced, not a single item has been shown to us. I feel, in the industries which have been mentioned in the Note, there is nothing wrong with Sirsilk, Sirpur Paper Mills, the sugar and the coal industries, the Praga Tools and such of the paying industries, as had been stated by the first speaker. The Government of India are going to advance money and no doubt we shall be earning something more with the money they are going to advance and with the technical advice that they would give, I am sure, after persuasion, the Government of India will not fail in their duty not only to advance money and take over the management but also not to share in the profits that would accrue to the Andhra Government. For instance, what is the American Government or other nations doing for India? They have been advancing loans and giving technical hands. But are they, for that matter, taking a share in the profits just because they have advanced money? Not at all. I feel, if we prevail on the Government of India that some money might be advanced for Singareni Collieries and some money for the Praga Tools, they would come forward to help us. These are the best industries in Andhra Pradesh and we do need them. Without them, our progress will be held up. In policy matters, I feel, we should apply a judicial mind. If these industries are governed by technical hands and are given due finance, they will be a great asset to Andhra Pradesh.

There is another thing. Just now, an hon. Member has said that there is much to be done in the field of small-scale industries. True, it is. There is no technical advisory committee for them; there is no

sufficient finance to them; even the Andhra Pradesh Finance Corporation which has got 2 crores only to advance would not advance any loan to the small-scale industries, and they have to go to the banks; they have no marketing areas for them; and they have no co-operative societies which could bring their products to the markets. We are dealing with co-operative societies. Our small-scale industries must have some kind of Co-operative Sales Societies whereby they could take their products, and which could give them good market. Similarly, I think there should be technical advice as is given by the Government of India. For accounting, for financing and for technical advice, the Government of India have set up certain committees; similar Committees, I should suggest, should also be set up here for small-scale industries. I request the Andhra Pradesh Government should think over these problems forthwith and do something for the small-scale industries too.

There being no time I would not develop much on other points, but I would certainly develop on one point, and that is, the nationalisation of the transport industry. It has been said that transport has failed in Telangana. It has been argued that the earnings of the transport department are only 7 lakhs, whereas the erstwhile Madras has earned much by way of transport. But, let us remember, we are charging 4 percent interest on the transport material we have. Taking the same argument as it is, viz., that we have failed and our income is less, could that be an argument that, because it is only 7 lakhs, let us not have nationalisation of transport. What I mean to say is that 8 lakhs have been spared for interest at 4 percent, whereas, at Madras. it is only 1¼ percent. Look at 1¼ percent there on 25 lakhs, and 7 lakhs net profits and 8 lakhs towards interest here. Even if we add these 8 lakhs,- remove one lakh from there and have 7 lakhs, it will be 14 lakhs. Even admitting that we will have only 14 lakhs and they are having 25 lakhs as is shown in the transport memorandum, it is not 600 buses that we are running; we are running only 329 buses. We are running only 106 in the city. Does all this mean to say that for the last 20 years we have loss? Did not we return the capital to the Government? Did we not earn money on it. Would it be a bad policy? It cannot be. Nationalisation has always paid, and nationalisation, with all its defects, has good capacity, as I could show.

The depreciation fund, as it is, is 134 lakhs. The betterment fund is 34 lakhs. That is to say, the Andhra Government has now to their credit side 168 lakhs against 2 crores. Can you not take up the same extension to the other parts of Andhra Pradesh and ask the R. T. D. people to invest the 168 lakhs or some portion of that amount and gradually build up transport areas and earn moneys for Andhra Pradesh. I think. we could do it. If, well informd, I feel

that the 4 percent interest could be reduced to 1¼ percent for the transport industry as is done in Madras. The Finance Minister has said that the city of Hyderabad has a loss of 5 to 6 lakhs. Would you compare the city of Hyderabad with the city of Madras? That is a sea-port; it has population coming from outside. With the incentives given here. the erstwhile Hyderabad Government have started this industry and it has returned the capital 10 times to what it has been doing. I feel the Chief Minister will enquire into the affairs of the Department to see whether they have given a true picture in the budget as to whether there is no scope at all for any improvements. The city may be having certain losses; I do not deny that. The City has loss,—why? There are a lot of rickshaw-pullers and too much traffic is being taken; there is only one-side traffic for offices, colleges and students and there is no return traffic to them. In these circumstances, we cannot compare Hyderabad to Madras and say that we have loss. In the R. T. D. there is no loss at all.

While giving our memorandum to the S. R. Commission,—I was a member of the Committee here,— I know definitely it was stated that Telangana is a viable unit and that Telangana could stand on its own legs with the income from the R. T. D. There was a good profit for R. T. D., and I still feel that if the 4 percent interest is reduced to 1¼ percent and if the betterment fund and the depreciation fund which is......

Sri N. Sanjeeva Reddi: My hon. friend is forgetting that the rates here are much higher...than in other areas.

Sri V. K. Naik: I mean, the passenger rates are higher.

Sri N. Sanjeeva Reddi : My hon. friend is forgetting that aspect. He is not mentioning that point at all. Therefore, if he has any answer, please let him give it. In spite of higher rates, they are still getting lower income.

Sri V. K. Naik: I am only aiming at one point, that the lower income of 7 lakhs is that calculated at 8 lakhs of rupees on interest which is apportioned separately.

Sri N. Sanjeeva Reddi: Inspite of higher rates, we are getting only that.

Sri V. K. Naik: I think if I am given an opportunity I could explain that point. But I want to impress upon the Government that the R. T. D. is not a loss, and it is not in such considerably deplorable condition. It could stand on its own legs. The Government could develop that industry. That is the point that I want to impress upon.

Lastly, I am afraid whether it would be an opportune point, but I would suggest that we should start State Trading Corporation somewhere. We should not be afraid whether we shall have persons of integrity and persons of efficiency or not. But I do not want the type of State Trading Corporation as is there in the Government of India now. The Government of India, of course, with 40 rupees cement bags from A.I.C.C. is supplying with multiple cost price. Such a type of State Trading Corporation, I would not advise; but I would advise certainly a State Trading Corporation with persons of efficiency and with persons of integrity; and much of middlemen's commission and much of the middlemen's profits, I think, the State can earn. This is a point which could be developed at length. For warehouses, supply houses, - for all these purposes, we can try a scheme.

With these few words, I congratulate the Chief Minister for having given us a true picture of the industries and I thank the Speaker for having given me sufficient time and an opportunity to speak.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, మనరాష్ట్రమునకు పరిశ్రమలశాఖకు సంబంధించిన పద్దుమీద ప్రభుత్వము చాలాడబ్బు అడుగుతున్నట్లుగా కనబడుతున్నది. కాని వాస్తవముగాచూస్తే యంత్రపరిశ్రమలమీద అవి చిన్నపరిశ్రమలు కానివ్వండి, పెద్దపరిశ్రమలు కానివ్వండి, ప్రభుత్వముఖర్చుచేసే డబ్బుఅంతాకూడ ఒకకోటి రూపాయలకు మించిలేదు. మిగిలినవి, ఖాదీ, లేకపోతే యితర చిన్న చిన్న చేతిపరిశ్రమలు, యంత్రసహాయము లేకుండ కేవలము చేతులతో చేసే పరిశ్రమలు అన్నింటిమీదనే ఖర్చుచేయడము జరుగుతున్నది కాని, నిజముగా యంత్రపరిశ్రమలను, ఆధునికపరిశ్రమలను అభివృద్ధిచేసుకోవటానికి మాత్రము పెట్టుబడిఖాతానుంచిగాని, రెవిన్యూఖాతానుంచిగాని ఒకకోటిరూపాయలకు మించి ఖర్చుచేయడములేదు. పరిశ్రమలకు ఉపయోగపడే విద్యుచ్ఛక్తినికూడ లెక్కచూచుకున్నప్పటికినీ, యీసంవత్సరమునకు నాలుగు, అయిదుకోట్ల రూపాయలకంటె ఖర్చుచేయడములేదు. మొత్తముమీద యీరాష్ట్రములో 90 కోట్ల రూపాయలు రెవిన్యూఖాతానుంచి ఖర్చుచేస్తున్నపటికినీ పరిశ్రమలు అన్నీ అభివృద్ధిచేయటానికి విద్యుచ్ఛక్తితోసహా కలుపుకున్నప్పటికినీ అయిదు కోట్లకంటె ఖర్చుచేయడములేదంటే మనము పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకొనిపోవటానికి ఖర్చుచేసేసొమ్ము ఏమాత్రముచాలదని, దానికి కావలసిన విధముగా ఏర్పాటుచేయాలనే విషయము ప్రభుత్వము గుర్తించే ఉంటుంది. కాని దానిని ఒకపర్యాయము యీశాసనసభ వేదికనుంచికూడ చెప్పడము అవసరము గనుక నేను యీ విషయము మంత్రివర్గానికి చెబుతున్నాను.

దానికి కావలసిన డబ్బు ఎక్కడనుంచి వస్తుందనే పెద్ద ప్రశ్నను ప్రతి పర్యాయము అడుగుతున్నారు. దానికి కూడా కొన్ని సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. ప్రధానంగా, ఎక్కువ ఆదాయం వచ్చేటటువంటి పెద్ద పెద్ద పరిశ్రమలను ఏ కొద్ది మంది వ్యక్తుల చేతులలోనో ఉంచకుండా ప్రభుత్వమే వాటిని నడిపేటట్లయితే ఆదాయం పెరగే దానికి అవకాశం ఉన్నది. పేద ప్రజలమీద అనేకమైన పరోక్ష పన్నులు విధించుకుంటూ రావడం వల్ల ఎక్కువ డబ్బు సంపాదించుకోగలము అని అనుకోవడం పొరపాటు. భారీ పరిశ్రమ యొక్క నిర్మాణంవల్ల ప్రభుత్వ ఆదాయం పెరిగే దానికి అవకాశం ఉన్నది. అయితే ఇది మన అనుభవంలో జరుగుతున్నదా? లేదా? అని ఆలోచిద్దాము. ఒక్కొక్కటిగా తీసుకొందాము. రాజమండ్రి paper మిల్లును ప్రభుత్వమే నడుపుతున్నది. మొన్నటిదాకా అది లాభకరంగా లేదు. ఈ సంవత్సరం మాత్రం 90 వేల రూపాయలదాకా లాభం వచ్చేటట్లు లెక్కలు కనపడుతున్నవని చెప్పారు. రాజమండ్రి ఒక్కటే కాదు. తెలంగాణాలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టి నడిపే పరిశ్రమలలో ఎక్కువ భాగం దివాళా పరిశ్రమలుగానే ఉన్నాయి. గాని లాభం వచ్చేవిగా కనపడుటలేదు. పరిశ్రమలను జాతీయం చేసినట్లయితే అసలు పెట్టుబడే మాయమైపోవడం తప్ప లాభం లేదనే వాదన తీసుకొని వస్తున్నారు. అదేరీతిగా road రవాణా సందర్భంలో కూడా వస్తున్నది. లాభాలు ఇప్పుడు వచ్చేదాని కన్నా ఎక్కువ రాకపోవడానికి, అసలు నష్టం వచ్చేదానికి కారణాలు ఏమిటో కొంచెం లోతుగానే చెప్పాలనుకుంటున్నాను. 'రాజమండ్రి paper mills లో ఉన్న కార్మికులకు ఇతర ప్రభుత్వోద్యోగస్థులకు ఇచ్చే రీతిగా, కరువు భత్యం 6 రూపాయలు ఇవ్వాలనుకొన్నాము కాని కేంద్ర ప్రభుత్వం ఏ రీతిగాను సహాయం చేసేదిలేదు. వారు ఇచ్చేటటువంటి grant దీనికి వర్తించదు. అందువల్ల వెనకాముందు ఆడుతున్నామని' అన్నారు. కాని మంత్రిగారిని మరొక పర్యాయం చూడమని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఆదాయం వచ్చింది గనుక, ఒక నెలజీతం బోనసుగా ఇస్తే workers లో ఉత్సాహం కలిగి ఇంకా బాగా పని చేయడానికి అవకాశం ఉంటుంది. ఏ రకంగా చూచినా రాజమండ్రిలో కార్మికులకు ఇచ్చేజీతాలు చాల తక్కువగా ఉన్నాయి. రోజుకు అర్ధరూపాయికన్న ఎక్కువ లేదు. కరువుభత్యంతో కూడా 30 రూపాయలకు మించిలేదు. కేంద్ర ప్రభుత్వం మనకు అన్ని విషయాలలో మొండిచెయ్యి చూపుతున్నదనే సంగతి మంత్రిగారుకూడా అంగీకరిస్తారు. వారు కూడా చాల పర్యాయాలు చెప్పారు. రాజమండ్రి paper mill కార్మికులకు 6 రూపాయలు కరువుభత్యం ఇచ్చినట్లయితే 50 వేలకన్నా ఎక్కువకాదు. అప్పటికి కూడా లాభం ఉంటుంది. ఈ విధంగా ఇచ్చినట్లయితే కార్మికులు మరింత ఉత్సాహంగా పనిచేసి ఎక్కువ లాభాలు తెచ్చేందుకు అవకాశం ఉంది కనుక దానిని తిరిగి మరొక పర్యాయం ఆలోచించమని కోరుతున్నాను.

R. T. D లో 7 లక్షల రూపాయలు లాభంమాత్రమె వస్తోందని దానిని వ్యాపింపచేస్తే ఉపయోగం ఉండదని అన్నారు. ఈ సంవత్సరం Budget లెక్కలలో తెలంగాణా ప్రాంతంలో 7 లక్షలు వస్తోందని చూపించినారు. 1955-56 accounts లో 13 లక్షల చిల్లర వచ్చిందన్నారు. ఈ 13 లక్షల రూపాయలు హైదరాబాదు అంతలోనూ కాదు. తెలంగాణా ప్రాంతానికి మాత్రమే సంబంధించినవని అనుకొంటాను. శ్రీ వాసుదేవనాయక్ గారు చెప్పినట్లు 8 లక్షల రూపాయలు interest, 12 లక్షలు depreciation fund క్రింద మొత్తం 20 లక్షల రూపాయలు ఇచ్చి, పైగా లాభాలుగా 1955-56 లో 13 లక్షల రూపాయలు ఇస్తే, 1957-58 లో 7 లక్షలు మాత్రమే ఇచ్చేదానికి కారణంఏమిటి? ఇప్పుడు క్రొత్తగా జీతాలు ఎక్కువ చేసినది ఏమీలేదు. కార్మికులకు మద్రాసులోకన్న బోంబేలోకన్న ఎక్కువజీతాలు ఇస్తున్నాం, అందువల్ల ఆదాయం తగ్గిపోయింది అని చెప్పడం సరైన కారణంకాదు. ఇప్పుడు ఇంతపెద్ద gap పడడానికి కారణాలు ఏమిటో నాకు తెలిసినవి మీముందు పెడతాను.

మద్రాసులో 25 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు. మద్రాసు transport వివరాలునాదగ్గరలేవుగాని నిన్ననే మద్రాసుశాసనసభలో దానికి సంబంధించిన మంత్రిగారు దానిని ప్రతిపాదిస్తూ "5 లక్షల రూపాయలు మాత్రమే ఆదాయంవస్తుందని మేము అంచనా వేశాము. ఇది తక్కువ అని శాసనసభ్యులు విమర్శించవచ్చు. దానికి కారణం క్రొత్తబస్సులు కొనాల్సి వచ్చింది" అని ఏవో కొన్ని కారణాలు చెప్పారు. అవి ఒకదానికొకటి పరస్పర విరుద్ధంగాఉన్నాయి. క్రొత్తబస్సులు అనేది capital expenditure లో వస్తుంది. కాని వాళ్ళు రెవిన్యూపద్దులోనే క్రొత్తబస్సులు కొనేపద్ధతి పెట్టుకొన్నారేమో budget పూర్తిగాచూస్తేనేకాని చెప్పలేను. 25 లక్షల రూపాయలు అని వారు చెపుతున్నారు. కాని దానికి సంబంధించిన మంత్రిమాత్రం 5 లక్షలనే అంటున్నారు. మద్రాసులో విపరీతంగా లాభాలు వస్తున్నాయని చెప్పడము మాత్రముసరికాదు. ఇంతకన్న ఎక్కువ లాభాలు తీసేదానికి వీలుంటే దానికి తగిన మార్గాలు ఆలోచించాలి.

"Nationalise చేస్తే, Agency ప్రాంతాలను వదలివేసి తక్కిన ఆంధ్ర ప్రాంతంలో 7 పైసలకు మించి వసూలు చేయడంలేదు. ఇక్కడ 10 పైసలకు (పాతపైసలు) పైగా వసూలుచేస్తున్నప్పుడు అక్కడకూడా ఈరేటునుపెట్టి లాభాలు తీయడం సరైనది" అని ముఖ్యమంత్రిగారు అన్నారు. జాతీయం చేయాలని కోరినపుడు అక్కడకూడా 10 పైసలు చేస్తేనే లాభకరంగా ఉంటుందని చెప్పడం సరైనదికాదు. Interest, depreciation కాక 5 కోట్ల 10 లక్షల రూపాయల లాభమే R. T. D. ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది.

25 ఏండ్లకు 5 కోట్లైనా, ఇంతకన్న ఎక్కువ సంపాదించడానికి వీలులేదా అంటే ఉండవచ్చు. లాభాలు సంపాదించలేకపోవడానికి కారణాలు వేరేఉండ వచ్చునుగాని జాతీయంచేసి ప్రభుత్వం నడపడంవల్లనే ఇంతతక్కువవచ్చింది అంటే, అదిమన అసమర్థతగా భావించాల్సిందేతప్ప ఇంకేమికాదనే నేను చెప్పాల్సివస్తున్నది. తెలంగాణా ప్రాంతంలో depreciation fund లో 134 లక్షలు, betterment fund లో 33 లక్షలు మొత్తం 168 లక్షలదాకా ఉంటోంది, తెలంగాణాప్రాంతంలో ఉన్నటువంటి R. T. D. కి interest ఇచ్చుకోవలసిన పెట్టుబడి 2 కోట్లు అయినప్పుడు depreciation fund, betterment fund రెండూ కలిపి 168 లక్షలు ఉండడం ఏరకంగా న్యాయం అయినదో చెప్పాలి.

ఒక bus చెడిపోతే దానిని తిరిగి running condition లో పెట్టడానికి, replace చేయడానికి 168 లక్షలు నిలవపెట్టుకొని కూర్చున్నామంటే అది నిజంగా depreciation fund కాదు. ఎప్పుడైనా emergency వస్తే అది పాడు ఉవుతు ఉంటే దానిని బాగుచేసుకొనే దానికోసం మాత్రమే కావలసిఉంటుంది. అందుచే depreciation కోసం ఎక్కువ కేటాయిస్తున్నారు. ముందు జాగ్రత్త కోసం ఒక వేళ కేటాయించినా 168 లక్షలు ఉన్నప్పుడు దానిని కూడా లాభాలలో ఒక భాగంక్రిందనే చూడాల్సిఉంటుందనేది కూడా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంటుంది. అయితే నష్టం వచ్చేదానికి కారణాలు ఏమిటి ? ఇంతకన్న ఎక్కువ లాభాలుతీసేదానికి వీలులేదా అంటే, వీలు ఉన్నదనే అంటున్నాను.

Management లో ఉద్యోగస్థుల జీతాలు ఎక్కువ అంటున్నారు. చిన్న చిన్న ఉద్యోగస్థులకు జీతాలు ఎక్కువ అని నేను అనుకోవడంలేదు. 1952 కు ముందు Central Pay Commisson వారు Dearness allowance ఇచ్చినప్పటికి తరువాత ఏమి ఎక్కువ చేయలేదు. 1953 లో సమ్మె జరిగినపుడు కొన్ని సౌకర్యాలను గురించి ఆలోచిస్తామన్నారు. వాటిని 4ఏండ్లనుంచి కూడా చేయలేదు. చిన్న చిన్న ఉద్యోగస్థులకు సంబంధించినంతవరకు జీతాలు ఎక్కువగా లేవు. వారికిచ్చే జీతాలువల్లనే లాభాలు అంతా పడిపోతోందని నేను అనుకోవడం లేదు. పెద్ద ఉద్యోగస్థుల విషయం చూచుకొన్నట్లయితే అన్ని department లలో ఎక్కువ పరీతిగా ఉన్నదో ఇక్కడ కూడా అట్లాగే ఉన్నది. Secretaries కు 1800 రూపాయలదాకా ఇచ్చినట్లే R. T. D Managers కు కూడా 1800రు లున్నాయి.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు : కండక్టరుకు 140 రూపాయలు ఇస్తున్నారు.

శ్రీ పి. సుందరయ్య : కండక్టరుకు 140 రూపాయలు ఇవ్వడం ఎక్కువ కాదనే నేను అనుకొంటున్నాను. Central Pay Commission ఇచ్చిన ప్రకారం

ఇవ్వడం న్యాయం అని చెబుతున్నాను. అది ఎక్కువ అని అనుకొనేవాళ్ళు అంతకన్న ఎక్కువ ఉన్నవాళ్ళకు ముందు తగ్గించండి.

ఒక గౌ॥ సభ్యుడు : 140 రు. లు జీతము కండక్టరుకు లేదు.

శ్రీ పి. సుందరయ్య : ఒక వేళఉన్నాకూడా న్యాయం అనే నాయొక్క వాదన. 40 రూపాయలు ఇచ్చి Driver ను Mechanic ను పనిచేయమని చెపితే ఆ Mechanic ఏరకంగా చేస్తాడో, దాని ఫలితం అందరం కూడా అనుభవిస్తూనే ఉన్నాము.

మనకు ఇక్కడ workshops ఉన్నాయి. విభజన అయినతరువాతకూడా హైదరాబాదులో ఆధునికమైన workshops ఉన్నాయి. వాటిని పూర్తిగా వినియోగించడానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదా? ఇదివరకుకంటె 50% బస్సులు తక్కువగా ఉన్నాయి. ఆ workshops ను పూర్తిగా వినియోగించడానికి ప్రయత్నం చేయడంలేదని చెప్పవలసి వుంటుంది. చిన్నచిన్న machines spare parts మనమే తయారు చేయడానికి పూనుకొన్నట్లయితే మన ఖర్చులు చాలవరకు తగ్గుతాయి. ఉదాహరణకు టైరులు, వల్కనైజింగ్ గురించి చెబుతాను. వల్కనైజింగ్ మెషీన్ 25 వేల రు. లకు వస్తుందని నాకు జ్ఞాపకం. 25 వేలు కాకపోయినా, 2, 3 లక్షలయినాసరే ఖర్చుపెట్టి త్వరలో పని చేయించినట్లయితే మన ఖర్చును తగ్గించడానికి వీలుంటుంది. ఈనాడు tyres కు గాను 20, లేక 30 లక్షలు రూపాయలు కేటాయించడం జరుగుతోంది. క్రొత్త టైరులు అమ్ముకోడానికి వ్రాస్తున్నారేమో తణిఖీచేశారా ? బస్సులకోసం కేటాయించిన 2 కోట్ల రు లో stores లో 20 లేక 30 లక్షల రు. లు tyres కోసం సరిగా వినియోగిస్తున్నారా లేదా అనే సంగతికూడా ఆలోచించవలసి వుంటుంది. Stores కొంటున్నారు.సాధారణంగా stores purchasesలో దుర్వినియోగం అవుతుంది. వారు అవసరమైన వాటినే సక్రమంగా కొంటున్నారా, లేదా అనేది తనిఖీచేశారా ? ఎంత దుర్వినియోగం జరుగుతోంది ? డబ్బు ఎన్ని విధాల దుర్వినియోగ మవుతున్నది ? మేము check-up చేస్తున్నాము. Check-up చేస్తే ఈనాడు 60, 70 బస్సులకుకూడా spare parts లేవని అవి డిపోలలో పెట్టి నెలలకొలదీ ఉంచడం జరుగుతున్నది. ఒక ప్రక్కన సరుకులు stores లో మురిగి పోతున్నాయి. రెండవవైపున అవసరమైన stores దొరకడం లేదు. ఇలాంటి అరాచకం store purchases లో ఉన్నది. దానినంతా సరిగా check-up చేస్తే R. T. D. ని ఇంకా బాగా నడపవచ్చు. Distillation plant కు మట్టిగోడలు కట్టినారు. దానికోసం 6 లక్షల రూపాయలు ఖర్చుచేశారు. అది ఎప్పుడైనా ఉపయోగించారా ? Central Research Laboratories కు యిస్తామంటే పనికిమాలినది కట్టారనో, ఇది ఉపయోగం లేదనో మేము తీసుకోడా

నికి వీలులేదు అని వారు అంటున్నారు. ఏమైనాసరే 6 లక్షల రూపాయలు **distillation plant** కొరకు ఖర్చుపెడుతున్నారు. దానికి వడ్డీ కట్టుకోవాలి. దాని ఖర్చుల క్రిందనే చాలా పోతోంది. లాభాలు తగ్గాయంటే తగ్గక ఏమి జరుగుతుంది ?

కరీంనగర్ జిల్లాలో కార్మికులకు ఇండ్ల సౌకర్యాలు కలుగజేస్తామన్నారు. చెరువులో ఇండ్లు కట్టినారు. ఇండ్లలోకి నీరు వస్తున్నదని వారు బాధలు పడుతున్నారు. అయితే దానికి నీరు రాకుండా గోడలు కడతామని **plan** వేసి లక్షరూపాయలు ఖర్చుచేస్తామంటున్నారు. అసలు చెరువులో ఎవరు కట్టమన్నారు ? మళ్ళీ నీరు రాకుండా చేయడానికి ఇంకొక లక్ష రూపాయలు ఖర్చుపెట్టి గోడలు కడతామంటున్నారు. ఈ విధంగా చేస్తుంటే లాభాలు ఎట్లా వస్తాయి ? అందువల్ల దీనినికూడా **check-up** చేయవలసి వుంటుంది. ఇవన్నీ సక్రమంగాచేసే ఎక్కువ ఆదాయం వచ్చేందుకు మార్గాలున్నాయి. **Leakages** ఎక్కడ ఉన్నాయో పరిశీలించాలి.

బస్సులలో కొంతమంది ప్రయాణీకులనుండి కండక్టరులు **ticket charges** వసూలు చేయుట లేదని చాలామంది చెబుతున్నారు. అది నిజమేనా? దానిని **check-up** చేయడానికి మార్గాలున్నాయా, లేవా అనే విషయాలన్నింటినీ ఆలోచించాలి. **Check-up** చేయడానికి కార్మికుల సహాయం తీసుకోవాలి. కార్మిక సంఘాలను పిలిచి వారితో సంప్రదించి కృషిచేసినట్లయితే మనకు పరిష్కార మార్గాలు కనబడుతాయి. తక్కువజీతాలలో పనిచేసేవారికి **bonus** రూపంగాగాని, ఇంకోరీతిగాగాని జీతాలు పెంచినట్లయితే వారు జాగ్రత్తగా పనిచేయడానికి అవకాశాలుంటాయి. వారిలో ఎవరైనా కొద్దిమంది వ్యక్తిగతంగా పొరపాటు చేస్తున్నట్లయితే అటువంటి పొరపాట్లను ఇకముందు అరికట్టడానికికూడా వీలుంటుంది. ప్రభుత్వంవారు తెలంగాణాపరిశ్రమలను వెంటనే తీసుకోబోతున్నారు. పరిశ్రమలలో డబ్బు మింగేసినట్లుగా ఈరోడ్డు రవాణా శాఖలో డబ్బు మింగినట్లు ఇంతవరకూ కనబడలేదు. లాభాలు తక్కువ వచ్చాయంటున్నారు. గాని నష్టాలు వచ్చినట్లు ఎక్కడా చూపించుటలేదు. ఇటువంటి రోడ్డు/రవాణా విధానాన్ని మన ఆంధ్రప్రదేశ్ అంతటా వర్తింపజేయాలి. "మా దగ్గర డబ్బులేదు" అంటే ఉపయోగంలేదు. డబ్బు రావడానికి ఇదికూడా ఒకమార్గమే. మనకు కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలలో సరాసరి పెద్ద రోడ్లు చాలా ఉన్నాయి. ఇచ్చట వెంటనే రోడ్డు ట్రాన్సుపోర్టు బస్సులు నడువవచ్చు. మరి కొన్నింటికి వంతెనలు కట్టబోతున్నారు. గోదావరికి వంతెన కట్టవలసివస్తే ఆలస్యమవుతుంది. కాని ఆ నదిఅవతల వేరేడిపోపెడితే, ఆ పనికొంచెం కష్టమైనా, **R. T. D.** సర్వీసును నడపడానికి వీలుంటుంది. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ ఇక్కడ 10 పైసలు ఉంటే అక్కడకూడ 10 పైసలే

ఉండాలని చెప్పారు. ఇక్కడ 10 పైసలనుంచి యింకా తగ్గించాలని చెప్పాము. అక్కడ కార్మికుల కిచ్చే సౌకర్యాల సంగతి, ఇక్కడ కార్మికుల కిచ్చే సౌకర్యాలసంగతి ఆలోచించాలి. ఇక్కడ బస్సులు చక్కగా, హాయిగా ప్రయాణం చేయడానికి వీలుగా ఉంటాయి. అక్కడి బస్సులు ఏవిధంగా వుంటాయో ఆలోచించాలి. ఎక్కడో ప్రధానమైన బందరు, బెజవాడలవంటి రోడ్లు తప్ప మిగిలిన ప్రదేశాలలో బస్సులలో ఏవిధంగా over crowded గా వుండి, ఇబ్బందులుంటున్నాయో చూడాలి. ఇక్కడడబ్బు ఎక్కువగా ఖర్చుఅయి నప్పటికినీ, ప్రజలకు, కార్మికులకు ఎక్కువ సౌకర్యాలు కల్గుతున్నాయి. ప్రభుత్వానికికూడా ఆదాయం వస్తున్నది. అందువల్ల అక్కడకూడా ప్రభుత్వం వారే తీసికొని నడిపినట్లయితే ప్రయివేటు బస్సుల యజమానులు తీసికొనే లాభాలు, మనం జాగ్రత్తగా నడిపినట్లయితే మనకే వచ్చేందుకు వీలుంటుంది. కార్మికులకుకూడా సౌకర్యాలు కలగజేయడానికి అవకాశాలుంటాయి. ఇది జయ ప్రదమైన విధానం. కార్మికసంఘాలసహకారముప్రజల,సహకారము, ప్రభుత్వం వారు పొందినట్లయితే ప్రభుత్వ డబ్బు ఎవరూ మిగకుండా జాగ్రతపెట్టడానికి వీలుంటుంది. ఇది మేము చేయలేము. Public Sector లో గాని, ప్రయివేటు రంగంలోగాని నడిపినట్లయితే లోటువస్తుంది, ఆవిధంగా మొదలు పెట్టి నట్లయితే మనకు ఏమీ ప్రయోజనం ఉండదు, అంతా corruption క్రిందనే పోతుందని. అనుకుంటుంటే ప్రభుత్వానికేమీ చేతకాదనుకొని, ఎవరి లాభాల కోసం వారు పనిచేసుకొనే స్థితికి రావలసివుంటుంది. ఇట్లా అయితే ప్రభుత్వం మీద ప్రజలు, ప్రజలమీద ప్రభుత్వం నమ్మకం, ఆశ వదలుకోవడం క్రిందికే వస్తుంది. అందువల్ల ఎక్కడ లోపాలున్నాయో తెలుసుకొని, వాటినిజాతీయం చేసి కార్మికులు దాంట్లో శ్రద్ధతీసికొనేటట్లు, ప్రజలు శ్రద్ధతీసికొనేటట్లు చేసి, ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చేటట్లుగా చేసుకోవలసి వున్నది. ఈ దృష్టితో మనం ఆలోచించాలి.

ముఖ్యమంత్రిగారు తెలంగాణాలోని పరిశ్రమలను గురించి యిచ్చిన అంకెలను నేను జాగ్రతగా పరిశీలించి చూచాను. అందులో అన్ని ఫ్యాక్టరీల సంగతి నేను తీసుకోవడంలేదు. రెండు, మూడు ఫ్యాక్టరీలను తీసుకొంటున్నారు. హైద్రాబాదులోవున్న అల్లావుద్దీన్ కంపెనీ,ఆల్విన్ మెటల్ వర్క్సు,యాజ్ బెస్టాస్, కెమికల్ ఫెర్టిలైజర్స్, ఈ మూడు ఫ్యాక్టరీలనుమాత్రమే తీసుకొంటున్నాము. వాటిలో 85 లక్షల రూపాయల పెట్టుబడి అయితే, 52 లక్షల రూపాయలు paid-up capital అయితే 27 లక్షల రూపాయలు ప్రభుత్వం యిస్తుంది. వీనికి ఇచ్చిన అప్పులుకూడా కలపినట్లయితే ప్రభుత్వం ఇంకా ఎక్కువ యిస్తున్నది. షేర్సు కాకుండా అప్పుగా ఇస్తున్నారు. అప్పు ఇచ్చినప్పుడు shares మీద control రావడానికిగాని, దానిని నడపడానికిగాని ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం

లేదు. హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్సు తీసికొన్నట్లయితే 52 లక్షల రూపాయల పెట్టుబడి, **paid-up capital** అయితే 54 లక్షల రు. లు నష్టము అయితే దానిని బిర్లా బ్రదర్సు స్వాధీనం చేసికొన్న తరువాత వారు ఎంత సంపాదించి లోటును పూడ్చినారో నాకు వివరాలు తెలియవు. మొత్తానికి ఇప్పటికి 54 లక్షల రూ. ల లోటు ఉన్నది. ఈ లోటు అంతా కార్మికులకు జీతాలు పెంచడంవల్లనే వచ్చిందంటూరా? మనకు స్పష్టంగా కనబడుతున్న ఇతర కారణాలను బట్టి చూచినట్లయితే "యజమానులు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి కృషిచేయుట లేదు. ప్రభుత్వంచేత ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టించి వీలయినంతవరకు డబ్బు మింగేయడానికి ప్రయత్నిస్తున్నారు. డబ్బు మింగేసిన మనిషి కనబడకుండా పారిపోయిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఈనాడు **share** ధనం విలువ తగ్గించండి. ప్రభుత్వం యిచ్చిన అప్పునంతా, ఇతరులిచ్చిన షేరు ధనమంతా పోయింది. ఈ డబ్బు మింగేసిన మనిషిమాత్రం కనబడకుండాపోయాడు. చిన్నచిన్న వాటాలిచ్చినవారియొక్క మిగిలినడబ్బునంతా గుటకాయస్వాహా చేసే పద్ధతికి వచ్చారు. ఆవిధంగా వున్నది అల్లా వుద్దీన్ కంపెనీపని. ఆ డబ్బును తిరిగి వసూలుచేసేమార్గం ఉందా, లేదా అనేది మనం ఆలోచించాలి. వచ్చే అవకాశం ఉన్నదని నేననుకొంటున్నాను.

ప్రభుత్వంవారి చట్టం ప్రకారం ఏమైనా ఇబ్బందులున్నట్లయితే...దానిని గురించి **enquiry** చేసి బాధ్యులయినవారిని **prosecute** చేయాలి. పరిశ్రమలు నడిపేటప్పుడు ముడిసరుకులు లేకపోతే లేక, తయారుచేసిన సరుకు అమ్ముడు కాకపోతే నష్టం వస్తుంది. కాని పెట్టిన పెట్టుబడికంటె ఎక్కువగా నష్టం ఉన్నదంటే లెక్కల ప్రకారమే డబ్బు మింగేసినట్లు స్పష్టంగా కనబడుతున్నది. దానికి బాధ్యులైనవారిని పట్టుకొని 5 ఏండ్లో, 10 ఏండ్లో శిక్షవిధించినట్లయితే ఇకముందు ఏ యాజమాన్యంకూడా ఈరకంగా ప్రభుత్వం డబ్బు, ప్రజలడబ్బు, వాటాదారుల డబ్బు మింగి వేయడానికి అవకాశముండదు. దానివిషయమై ప్రభుత్వం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి.

ఇప్పుడు లాభకరంగా నడుస్తున్న **Sirsilk, Sirpur Paper Mills** విషయం చూడండి. **Sirsilk** లో 294 లక్షల రూ. లు **paid up capital** ఉన్నది. ప్రభుత్వం 88 లక్షల రూ. ల దాకా పెట్టుబడి పెట్టింది. 3 కోట్ల 25 లక్షల రూ. లు అప్పుగా యిచ్చింది. **Hyderabad Construction Company managing agency** క్రింద 1946 **June** నుండి 1953 దాకా వారే నడిపారు. నేటికి మొత్తం నష్టం 27 లక్షల రూపాయలని ప్రభుత్వం అంటున్నది. 3 ఏళ్ళనుండి బిర్లా బ్రదర్సు దాన్ని నడుపుతున్నారు. ఈ మూడేళ్ళుగా డివిడెండు మాత్రం ఏమీ లేదు అన్నారు, పాతలోటు మాత్రం ఎంతపూడ్చారో తెలియడంలేదు. అందులో ఒక సంవత్సరం లాభం వచ్చింది. కొంత పూడ్చాం అని చెబుతున్నారు. 27 లక్షల

రూపాయలే కాదు నష్టం. ఈ Hyderabad Construction Company manage చేస్తున్నప్పుడు యింకా 10 లక్షలు అయినా అదనంగా వుండి తీరుతుందని నా ఉద్దేశ్యం. Sirsilk విషయమే గాక Sirpur paper mill విషయం చూస్తే, 30 జూన్, 1955 సంవత్సరాంతమునకు 22 లక్షల 72 వేల రూ. లు లాభం వచ్చింది అన్నారు. ఆ సంవత్సరానికి బిర్లావారు manage చేసేటప్పటికి ఒక్క సంవత్సరములోనే 22 లక్షల దాదాపు లాభం వచ్చినదంటే, అది నమ్మశక్యంగా లేదు. కాని English లో యిచ్చిన note లో 'Year ending 30th, June 1955, అని వుంది. అంటే ఆ సం. 22 లక్షలు రూ. లని మామూలుగా అర్థమవుతుంది.

ఈసంవత్సరంమాత్రం లాభంవచ్చింది అంటే, అంతకుముందు నష్టంవచ్చేది అని అనుకోవాలి. నష్టంరాకుండా లాభం వస్తూంటే Hyderabad Construction Company బిర్లా బ్రదర్సుకు ఎందుకు యిచ్చారో నాకు అర్థం కావడం లేదు. నష్టం వచ్చేట్లుగావుంటే, ప్రభుత్వం నెత్తిన పడేయాలనో, పారిపోవాలనో, ఈ పద్ధతులు అవలంబిస్తారుగాని, లాభం వచ్చినప్పుడు వదులుకొనేవారు ఎవరూ ఉండరు. ఈ Hyderabad Construction Cmpany వాళ్ళు ఎన్నో లక్షలు రు॥లు అప్పుచేసి అవతల బిర్లా బ్రదర్స్‌కు యిస్తే ఆ అప్పు అప్పుగానే వుంటుంది. మన దగ్గర యిచ్చిన note లో 1953, 1954, 1955 లలో లాభం వచ్చిందని చూపిస్తు వచ్చారు. ఇక్కడ ఆరకంగా డబ్బు మ్రింగడం జరిగింది. ఎంతనష్టంవస్తే బిర్లాబ్రదర్సుకు యిచ్చి వెళ్ళిందీ వివరాలు లేవు. ఈ బోధన్ షుగర్ ఫ్యాక్టరీకి Hyderabad Construction Company వారు Managing Agency గా వుంటున్నారు. ఈ Hyderabad Construction Company యొక్క పెట్టుబడి చూచినట్లయితే authorised capital ఒక కోటి 71 లక్షలు paid up capital 39 లక్షల 40 వేలు. దీంట్లో ప్రభుత్వం పెట్టింది 17 లక్షల 50 వేలు. ఇచ్చిన లెక్కలలో 20 లక్షల రూ॥లు అని వుంది. కాని calculation లో కొన్ని పొరపాట్లు జరిగినట్లున్నాయి. Percentage మాత్రం 50% అని వుంది. అందువల్ల యిచ్చిన మొత్తాన్ని పేర్చునుబట్టి వేస్తే 17 లక్షల 50 వేలు వస్తుంది. ఐతే అందులో 20 వేలు ordinary shares, 20 వేలు preference shares వున్నవి. ఈ ordinary shares లో voting powerవుంది. Ordinary shares లో 360తప్ప మిగిలినవన్నీ బాబుఖాన్ అండ్ సన్సు వారితరఫున కొనుక్కున్నారు. ప్రభుత్వం 360 shares మాత్రమే ordinary shares కొని, మిగిలినవన్నీ preference shares కొన్నది. వాళ్ళు పెట్టిన 39 లక్షల 49 వేల రూ॥లు paid up capital లో దాదాపు ప్రభుత్వంయొక్క share ధనం అయినప్పటికి, voting హక్కు లేకుండా అన్ని preference shares మాత్రమే ప్రభుత్వం కొనేసింది. ప్రభుత్వం డబ్బు పెట్టి Construction Company అనే పేరుతో వారి డబ్బు కొద్దిగాపెట్టి ప్రభుత్వం చేత ఎక్కువడబ్బు పెట్టించి, దాంట్లో వోటింగు హక్కు లేకుండా,

Hyderabad Construction Comapny ని తమ చేతిలో పెట్టుకొన్నారు. వ్యక్తి గతంగా యింకా చిక్కులు వస్తవని, ఈ Construction Company పేరుతో managing agency గా అనేక factories కు ఈబాబుఖాన్ వస్తున్నట్లు ప్రభుత్వం యిచ్చిన note ను బట్టి, ఈ లెక్కలనుబట్టి తెలుస్తున్నది. Sirsilk విషయం కూడా ఆ విధంగానే చేశారు. అదేవిధంగా Nizam Sagar (interruption) నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సాగర్ కాదనుకోండి, అది సాగర్ ప్రక్కన ఉంటున్నదికూడా. ఆవిధంగానే సాగర్ లోకూడా కొంతడబ్బు కలిపారనుకోండి. ఈ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయం చూచినప్పుడు, మంత్రిగారు గత 4 సం॥లుగా 110 లక్షల రు॥లు లాభంవస్తున్నదని 1కోటి 46ల.లక్షల రులు. పెట్టినపెట్టుబడి, ఈ సం. లోపలే దానికిమించి వచ్చిందని, చెప్పారు. ఆ విధంగా సంతృప్తిపడితే లాభంలేదు, అక్కడ యింకా అదనంగా లాభాలు వచ్చే అవకాశాలుకూడా ఉన్నవి. ఇందులో ముఖ్యంగా అక్కడిరైతులకు న్యాయమైనధర వస్తున్నదా లేదా, కార్మికులకు న్యాయమైనకూలి వస్తున్నదా లేదా అనే విషయం ముందు పరిశీలించవలసి యున్నది. తరువాత control rates ను బట్టి అమ్ముతుంటే, కనీసం ప్రభుత్వానికి రావలసినది ప్రభుత్వానికి రాకుండా ఎవరో యితరవ్యక్తుల చేతుల్లోకి ఈ డబ్బు పోయేపద్ధతి ఉన్నప్పుడు దానిని వెంటనే అరికట్టవలసి యున్నది. ఆ రీతిగా చూచుకున్నప్పుడు ప్రభుత్వం డబ్బుపెట్టి, Hyderabad Construction Company పేరుతో బాబుఖాన్‌ను managing agent గా పెట్టి, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ యిచ్చి, net profit లో 8% ఆయనకు 2% Government Managing Agency commission క్రింద సుమారు 40 లక్షల రూ. లు చొప్పున net profit క్రింద 160 లక్షల రూ॥లు సుమారుగా వస్తే, దాంట్లో 14 లక్షల రూ॥ లు బాబుఖాన్ అండ్ సన్స్ కు ఎందుకు యివ్వవలసివచ్చింది? ఇది ఏ రకంగా ప్రభుత్వానికి లాభం ? దీనివల్ల చెరకు పండించే రైతులకు, కార్మికులకు ఏమైనా లాభం కలిగిందా ? Sirsilk, Sirpur Paper Mill, Hyderabad Construction Company వీటి చరిత్ర అంతా చూచినప్పుడు, డబ్బును విచ్చలవిడిగా ఖర్చుపెట్టి, లాభాలు తీసుకొని మింగేసేవాళ్లచేతికి ఇచ్చినట్లున్నది. ఇప్పుడైనా మనకు వీలుకలిగినప్పుడు అదంతా సరిగా పద్ధతిలోపెట్టి పరిస్థితులను చక్కబరచాలి. ఇంతకుముందు జరిగిపోయిందేదో జరిగింది, ఇక ముందు అలా జరగడానికివీల్లేదు, పాత పాపాలకు యిప్పుడు మేము శిక్షవేయము అన్నట్లుగా కాకుండా ప్రభుత్వానికి, ప్రజలకు నష్టంకలిగించిన ఇటువంటి పెద్ద పెద్ద కోటీశ్వరులమీద ప్రభుత్వం ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొనడానికి వెనుకంజ వేయరాదు. ఒకవేళ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఆపడానికి ఏ I. C. S Officer నో వేసినా, లక్షలు పెట్టేటప్పటికి ఎవరైనా సరే ఆశపడతారు. అందరూ ఆశపడతారని నేను చెప్పడంలేదు, కాని అటువంటి వారుకూడా ఉన్నారు. కనుక ప్రభుత్వం వారు ఈ విధంగా డబ్బు మింగేసిన వారిమీద ప్రత్యేకమైన చర్య

తీసుకోవలసియున్నది. ఇక ఈ రకంగా managing agency సాగించి, 8% net commission యిస్తూ, బోదన్ షుగర్ ఫ్యాక్టరీ...

శ్రీ యన్. సంజీవరెడ్డి : అది అతనికి కాదండి, Construction Company కి పోతుంది. అందులో Government కు కూడా shares వున్నవి. అది per - sonnel company కాదు.

శ్రీ పి. సుందరయ్య : అందువల్లనే నేను ఈ Construction Company యొక్క భాగవతమంతా చెప్పాను. అందులో ప్రభుత్వానికి కొంత వాటా యివ్వవచ్చుననుకోండి. Preference rate 4% యివ్వవచ్చు. ఈ పద్ధతిగానే వ్యక్తిగతంగా పేరు చెబితే బాగుండదని ఈ Hyderabad Construction Company పేరును అడ్డంగా పెట్టుకొని, ఈ పనులు జరుగుతున్నవని నేను మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఇక తాజ్ గ్లాసు ఫ్యాక్టరీ ఉన్నది. ప్రభుత్వం దీనిలో 9 లక్షలు పెట్టుబడి పెట్టినది. 22 లక్షల రూ. లు అప్పు పెట్టినది. 47 లక్షల రూ. లు దానికి నష్టం వచ్చింది. పెట్టుబడికన్న మించిన నష్టం వచ్చి కూర్చున్నది. ఇది పనిచేస్తే వచ్చిన నష్టమా? ఎవరైనా మింగి వేయకపోతే ఇంత నష్టం వస్తుందా ? అనేక రకమైన పరిశ్రమలున్నాయి. యీ పరిస్థితులలో బోధను ఫ్యాక్టరీలో అవినీతి జరిగినదని చాలా గందరగోళం జరిగి చాలా కంప్లయింట్సు వస్తే అక్కడొక కేసు పెట్టడం జరిగింది. అది ధనవంతుల మీదనే పెట్టడం జరిగింది. కాని, యీ సంవత్సరం మార్చి 25 వ తారీఖున ఆ కేసు ఏ రామగోపాలరెడ్డిగారి మీద, ఇంకా కొంత మందిమీద పెట్టబడిందో అది ఎందుకనో విరమించుకోవడం జరిగింది. ధనవంతుల మీద కేసు పెట్టడమే అరుదు. ఐతే కేసు పెట్టిన తరువాత కోర్టులకు వెళ్ళిన తరువాత అతడు నిరపరాధని కోర్టుముందు రుజువు చేసుకొన వచ్చునుగదా. ఈ లోపున ప్రభుత్వం అంత తొందరపడి ఎందుకు విరమించుకోవలసి వచ్చింది? ఆ రకంగా విరమించుకొని యీ ధనవంతులపైన ఎంత పెద్ద మంత్రివర్గం వచ్చినా సరే, యీ మంత్రులు కూడ యీ ధనవంతుల చేతులలో ఉండాలనే వాతావరణం ఎందుకు ఏర్పడవలసివచ్చింది ? నిరపరాధి ఐనట్లయితే కోర్టులలో రుజువు చేసుకోడానికి అతనికి తాహతు తక్కువా ? కాని అలా చేయడం జరిగింది. మరల యీ సంవత్సరం 20 వేల టన్నుల చెరకు యీ ఫ్యాక్టరీకి సప్లయి చేయుటకు యీ రామగోపాలరెడ్డి గారికి పరిమిట్లు ఇవ్వడమెందుకు ? అక్కడ అనేకమంది రైతులు సాగుచేస్తూంటే రైతులకు సరాసరి పర్మిట్సు ఎందుకియకూడదు? సుగరు కంట్రోలు ఆర్డరు ప్రకారం ఆంధ్ర ప్రాంతములో చేస్తున్నట్లుగానే తెలంగాణాలోకూడ ప్రభుత్వానికి ఉన్న 15 వేల యకరములలోని చెరుకేకాక యింకా అదనంగా కావలసి వచ్చినట్లయితే రైతుకో,

గ్రామానికో ఇంత అని చెప్పి ఎందుకు కోటాలు యిచ్చి పర్మిట్లు ఇవ్వకూడదు ? యీ రీతిగా ధనవంతులకే లాభకరమయిన పద్ధతిలో అక్కడ జరిగినది. ఈ విషయములన్నిటిని మనం జాగ్రత్తగా చూచుకున్నప్పుడు యీ పరిశ్రమలను ఏ విధంగా అడ్మినిస్ట్రేట్ చేస్తామో ఉన్నవాటిని ఏ విధంగా బాగుచేసుకుంటామో ఆలోచించుకోవలసి ఉన్నది. కేవలం సంతృప్తిపడి ఊరుకుంటే చాలదు. ఇంకా లోతుగా విచారించి దానికి బాధ్యులైనవారి ఆస్తులనుంచి నష్టములను రాబట్టుకునే ప్రయత్నం చేయాలి. అట్లా రాబట్టుకోలేకపోయినా డబ్బు యీరీతిగా మింగివేసి దాచుకుని ప్రభుత్వానికి దొరకకపోయినట్లయితే తగిన శిక్ష విధించాలని జయిళ్ళకు పంపాలని చెబుతున్నాను. పరిశ్రమలు సక్రమంగా నిర్వహించబడడానికి కావలసిన చర్యలు ప్రభుత్వం తీసుకున్నప్పుడే ఎప్పటికయినా యీ పరిశ్రమలు బాగుపడతాయి. ప్రభుత్వం లాభకరంగా పరిశ్రమలను నడుపుటకు సిద్ధమయినప్పుడు ప్రజలు సహకారం చేస్తారు. ఈ పరిశ్రమలు, మన పరిశ్రమలని లాభాలు సంపాదించాలని, సహాయం చేస్తారే గాని లేకపోతే యిదంతా ఎవరిష్టమువచ్చినట్లు వారు కాజేసేదానికి వచ్చిన పరిశ్రమలని అనుకుంటే మాత్రం ప్రజలు సహకారం చేయడం కష్టమవుతుంది. పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవలెనంటే ప్రజలనుండి ఎక్కువ సహకారం తప్పక లభ్యం కావాలి. కార్మికులతో మాకున్న సంబంధాలవరకు మేము సహకారం చేసేదానికి తయారుగా ఉన్నాము. ఈ రకంగా ప్రభుత్వం చేసేదానికి సిద్ధంగా ఉన్నట్లయితే, మన ఆంధ్ర ప్రదేశానికిగల ఆర్థిక స్తోమతును ఆధారం చేసుకునే యీ పరిశ్రమలన్ను అభివృద్ధి చేయగలమంటే నాకు నమ్మకంలేదు. కేవలం మనవైపునుంచే కాకుండా, మనకాళ్లమీద మనమే నిలబడడంకాకుండా కేంద్ర ప్రభుత్వంకూడ మనకు యీ విషయంలో తోడ్పడాలి. మన జనాభానుబట్టి మన పరిస్థితులనుబట్టి మనం భారతదేశంలో భాగంగా ఉన్నందుకు మనకు రావలసిన భాగాన్ని, కేంద్రంవారు మనకివ్వాలి. కేంద్రం నుంచి మనకు న్యాయంగా రావలసిన వాటాను తిసుకుని వచ్చుటకు తగిన చర్య తీసుకున్నప్పుడే మన పరిశ్రమలలో వృద్ధి ఉంటుందిగాని లేకుంటే ఉండదు.

రెండవ పంచవర్ష ప్రణాళికకు గాను పబ్లికు సెక్టారులో నాల్గువేల ఎనిమిదివందల కోట్ల రూ.లు కేటాయించడం జరిగింది. ఇంతేకాక ప్రయివేటు రంగంలో 2,300 కోట్ల రూ.లు ఖర్చుపెట్టడం జరుగుతుంది. ఐతే ఇప్పుడు ద్రవ్యోల్బణంవల్ల ఈ మొత్తాలు పెరిగితే పెరగవచ్చు. మొదటనుకున్నట్లుగా మొత్తం 4,800 కోట్లలో ఆంధ్రరాష్ట్రానికి కేంద్రంవారు అమలు పరచదలచిన స్కీములక్రింద, రాష్ట్రప్రభుత్వ స్కీముల క్రింద మన జనాభా దామాషా ప్రకారం 400 కోట్ల రూ.లు రావలసి ఉంటుంది. ఐతే మన రాష్ట్ర స్కీముల క్రింద 175 కోట్లు కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశంలో అమలుపరచే స్కీముల

నిమిత్తం రైల్వే డబులు లైన్సు వేయడం, షిప్ బిల్డింగు యార్డు నిర్మించడం వగైరాలకు 27 కోట్లో 30 కోట్లో మించి లేదు. ఏ పరిస్థితిలోను 200, లేదా 210 కోట్లకు మించడంలేదు. మిగిలిన 200 కోట్ల రూ.లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా 'మీరు పన్నులు వేసుకోండి ; అన్నీ చేసుకోండంటే' ఎలా సాధ్య మవుతుంది ? మన వాటా క్రింద జనాభాను బట్టి వెనుకబడిఉన్నాము కనుక యింకా అదనంగా ఇవ్వాలి. ఇతర రాష్ట్రములతోపాటు జనాభాను బట్టి మన కింకా 200 కోట్ల రూ. లు అదనంగా రావలసిఉంటుంది. మన దేశాన్ని అభివృద్ధి చేసేటప్పుడు ప్రయివేటు రంగానికి కూడా 2,300 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి అనుమతివ్వడం జరిగింది. దానికి ప్రభుత్వం లైసెన్సులిస్తుంది. దానిలో కూడా మనకు 200 కోట్ల రూ. ల వరకు రావలసిఉంటుంది. యీ రోజు ఆంధ్ర రాష్ట్రంలో బిర్లాలు లేకపోవచ్చు. కోటీశ్వరులు లేకపోవచ్చు. ఐతే యీ 200 కోట్ల రూ. లకు పరిశ్రమలను ఈ కోటీశ్వర్లు ఏ బొంబాయి లోనో ఏ కలకత్తా లోనో పెడతామంటే కేంద్ర ప్రభుత్వం ఊరుకున్నట్లయితే అది దేశాన్ని ముందుకు తీసుకునిపోవుటకు మార్గంగా ఉండదు. 600 కోట్ల రూ. లు యీ 2వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ లో ఖర్చుపెట్టవలసి ఉంటే యే 250 కోట్ల రూ. లను మాత్రమే ఖర్చుపెట్టడం జరుగుతుంది. అంటే పబ్లికు రంగంలో దాదాపు 200 కోట్లు, ప్రయివేటు రంగంలో దాదాపు 50 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడం జరుగుతుంది. ఇంతకుమించి, ఖర్చుపెట్టడం సాధ్యం గాదు. మిగిలిన 350 కోట్లు మన ఆంధ్రప్రదేశలో యీ 5 ఏళ్లలో ఖర్చు పెట్టవలసినది ఖర్చుపెట్టకుండా ఇతర రాష్ట్రములలో ఇంకొకరీతిగా ఖర్చుపెట్ట బడవచ్చు. ఇటువంటి పరిస్థితులలో మన పరిశ్రమలు అభివృద్ధిచెందడం సాధ్యం కాదు. రైల్వే మార్గములను వేయమంటే సాధ్యంకాదన్నారు. ఎలక్ట్రిసిటి మెటీరియల్సు ఫ్యాక్టరిని పెట్టమంటే దానిని భోపాలుకు ఇచ్చారు. ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ పెట్టమంటె బొగ్గు, గిగ్గు ఎప్పుడో తయారవుతుందని నైవెల్లికి తీసుకుని పోయారు. బొగ్గున్నచోట ముందుగా ఫ్యాక్టరిని పెట్టి నైవెల్లిలో బొగ్గు తయారైన తరువాత అక్కడ వేరొక ఫ్యాక్టరీని పెట్టడానికి కృషిచేయాల గాని ఇంకా రెండేళ్ళకు బొగ్గు వస్తుందని దానితరువాత అక్కడ ఫ్యాక్టరీ పెడతామని అనడం సమంజసంకాదు. ఐరను అండు స్టీలు ఫ్యాక్టరీల విషయంలో కూడ మనకు సాయం జరగలేదు. 4 వ స్టీలు ఫ్యాక్టరీ ఇదివరకే బీహారుకు వాగ్దానం చేశామన్నారు. 5 వ స్టీలు ఫ్యాక్టరీ 3 వ పంచవర్ష ప్రణాళికలో వస్తుందోరాదో కాని 4 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆలోచిస్తామని చెపుతున్నారు. 2 కోట్ల రూ.లు మాత్రమే అయ్యే కార్బొనైజేషను ఫ్యాక్టరి విషయంకూడ ఆలోచిస్తామనే అంటున్నారు. స్టీలు ఫాబ్రికేషను ఫ్యాక్టరినైనా విశాఖపట్నంలో పెట్టదలచుకోలేదు. ఎక్కడెక్కడ స్టీలుఫ్యాక్టరీలు పెట్టుకుంటే అక్కడే వీటిని కూడా పెడతామంటున్నారు. డీసెల్ ఇంజను ఫ్యాక్టరీ విషయం

ఎప్పుడో ఆలోచిస్తామంటున్నారు. ఈ ఆలోచనలతోనే సరిపోతున్నది. ఈ ప్రణాళిక వేయబడినప్పుడు ఆంధ్ర శాసనసభలోను, హైదరాబాదు శాసనసభలోను మనం 300 కోట్లకంటే హెచ్చు అడుగుతూవచ్చాము. ఆఖరకది 100 కోట్లకు దిగినది. దానిలో కూడ కోతల తరువాత కోతలు జరుగుతున్నాయి. ఇకముందు విద్యుచ్ఛక్తికి ఎక్కువ డబ్బు కేటాయించకపోతే గ్రామసీమలలోను పరిశ్రమలలో కూడ ఏ విధమయిన అభివృద్ధి జరగడానికి వీలులేదు. ఈ విధంగా మనకు పరిశ్రమల నిమిత్తం హెచ్చుడబ్బియకపోయినను మన ఇరిగేషను స్కీములకు, విద్య, ఆరోగ్య పథకములకు ఆమేరకు హెచ్చుడబ్బు కేటాయించలేదు. పరిశ్రమలు యీ రోజు దేశంలో అభివృద్ధిచెందాలి. ఒకప్రాంతంలో పరిశ్రమలిప్పుడభివృద్ధిచెందినా అచ్చటినుండి ఇకముందువచ్చేఆదాయంతో వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమ లేర్పాటు చేసుకోవచ్చు. జంషడ్పూరులో ఉక్కు ఫ్యాక్టరీ ఉన్నది. రూర్ కేలాలో, భిలాయిలో, బొగ్గు, యినుము ఫ్యాక్టరీలు పెడితేపెట్టవచ్చు. బొగ్గు, యినుము ఎక్కడబడితే అక్కడకు తెచ్చుకోవచ్చు. ఐతే ఆంధ్రప్రదేశకు సంబంధించినంతవరకు ఇరిగేషను ప్రాజెక్టులకు గాని, తదితర ప్రాజెక్టులకు గాని మనకు ఇంకా రావలసిన 350 కోట్ల రు. లను వినియోగించవలసియున్నది. మన ఇరిగేషను స్కీమ్సుకు, మన వాటరు సప్లయి స్కీమ్సుకు, మన ఎడ్యుకేషను స్కీమ్సుకు, మన హెల్తు స్కీమ్సుకు యీ 350 కోట్ల రు. లను కనీసం 200కోట్లనైనా ఇచ్చేదానికి కేంద్రం బాధ్యత తీసుకోకుండా ఆంధ్రరాష్ట్రం గతి అధోగతిలోనే ఉండవలసినదనేరీతిగా చేయడం న్యాయంగాదు. ఇలాచేసి మేము ఇతర రాష్ట్రాలకు సాయంచేస్తామంటే రిజినలు తత్వం రెచ్చగొట్టినట్లవుతుంది. యీ ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్నది మన ఆంధ్రప్రజలుగాదు. ఆంధ్రదేశంలోఉన్న ఏపార్టీగాని ప్రాంతీయతత్వాన్ని ప్రోత్సహించదు. తమిళనాడులో ద్రవిడమున్నేత్ర ఖజగంవారు తమిళనాడు భారతదేశంనుండి విడిపోవలెనని కొంతమంది అక్కడ కేకలువేస్తున్నారు. గాని ఆంధ్రదేశంలో ఎవరూగూడ ఇంతవరకు కేకలువేయడంలేదు. ఇకముందుకూడ వేయరనే నాకు దృఢమైన విశ్వాసం ఉన్నది. కేంద్రప్రభుత్వం అనలంబిస్తున్న యీ విధానాన్ని వ్యతిరేకంగా, యేదోపార్టీసమస్యగా భావించకుండా, మన ఆంధ్రప్రదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే మనప్రజలు కనీస జీవితమయినా గడపాలన్నట్లయితే కనీససౌకర్యాలు వారికకలగాలంటే వెనుకబడిన ప్రాంతంకనుక అదనంగా మనకు డబ్బుఇచ్చేవిషయమలాఉంచి కడకు మన జనాభానుబట్టయినాసరే మనకు రావలసిన కోటానుకోట్లు కేంద్రప్రభుత్వం దగ్గరనుంచి సాధించేదానికోసం అన్నిపార్టీలు కృషిచేయవలసిన అవసరమున్నది. ముఖ్యమంత్రిగారు యీనాడు కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఆయన వారి మంత్రివర్గం యీ బాధ్యతను తీసుకొనవలసిఉంటుంది. అస్సాము

వారు ఆయిలు రిఫయినరికోసం ఏరకంగా బ్రహ్మాండంగా కృషిచేశారో అదే రీతిగా యీరోజు మెజారిటీ అయిన కాంగ్రెసు మంత్రివర్గము ఆంధ్రదేశ పరిశ్రమాభివృద్ధికి తగినంత కృషిచేయాలి. ఆంధ్రప్రజలందరు - ధనవంతులు, మధ్యతరగతివారు, పేదప్రజలు, అందరు ఇట్టి-ప్రయత్నానికి సహాయంచేస్తారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో మనకు నిర్ణయించినకోటాలు పనికిరావని గట్టిగామనం దెబ్బలాడినప్పుడే మిగిలిన పనులన్ని చేసుకొనడానికి, పారిశ్రామికంగా మనం ముందుకుపోవడానికి వీలవుతుంది. ఆ రీతిగా మంత్రివర్గం తగినచర్యలు తీసుకుంటుందని ఆశిస్తూ ఇంతటితో శలవుతీసుకుంటున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, మీరు అనుమతించినా నేను చెప్ప గలిగిన విషయమేమి కన్పడలేదు. అందులో సుందరయ్యగారు మాట్లాడిన తరువాత నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం కన్పడలేదు. వారు నేను ఇద్దరూ కూడ పార్లమెంటులో ఉండేవారము. ఏదో కారణాలవల్ల ఇద్దరము ఇక్కడికి రావలసివచ్చింది. అది దురదృష్టమనుకుంటున్నాను. పోనీ నేను ఇక్కడకు వచ్చినా వారయినా పార్లమెంటులో ఉండి ఈ speech అక్కడ చేసి ఉంటే అద్భుతంగా ఉండేది అని కూర్చొని ఆలోచిస్తూ ఉన్నాను. వారు చెప్పినదానిలో దేనితోనయినా నేను disagree అయితేకదా ! వారి అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. కాని వారు చెప్పినంత గట్టిగా నేను చెప్పడం కష్టంగా యుంటుంది. అన్ని పార్టీలతో కలసి అందరి సహకారము తీసుకొమ్మనిఅన్నారు. ఈ మధ్యనే పార్లమెంటు సభ్యులందరినీ పిలిచాను. అక్కడ పార్టీ భేదము చేయలేదు. అన్ని పార్టీలవారినీ-కమ్యూనిస్టులను, సోషలిస్టులను, P. D. F. వారిని,- అందరిని పిలిచాను. ఇక్కడ సుందరయ్యగారు ఏమి చెప్పారో, ఆ విషయాలన్నీ నేనూ చెప్పాను వారితో. మా position ఈ విధంగాఉంది. మీరేదయినా ఢిల్లీలో గట్టిగా వాదించి సహాయం చేయమని చెప్పాను. సుందరయ్యగారు opposition లో ఉండడంవల్ల ఉత్సాహంగా, ఉద్రేకంగా మాట్లాడడానికి వీలు అవుతుంది. కాని నేను ఏదయినా step by step అడగడానికి, కొంచెము వొత్తి అడగడానికి మాత్రం వీలవుతుంది. ఈ రకంగా వొత్తిడి చేస్తామని వారుకూడా సూచించలేదు. అడగడం మాత్రం గట్టిగా అడిగారు. వారికి సమాధానం చెప్పు తున్నాను. వారు చెప్పినదానితో నేను అంగీకరిస్తున్నాను. ఇక industries విషయమై, 3, 4, తీసుకొని చాలాసేపు మాట్లాడినారు. నేను నిన్న supply చేసిన notes లో ఉన్నదే వారు ప్రత్యేకంగా విడదీసి, విడదీసి కాస్త గట్టిగా చెప్పారు. అంతే, అందువల్ల కాదనేది ఏమీలేదు. నేను ఆలెక్కలన్నీ ఇచ్చాను. Share capital ఎంత, అప్పు ఇచ్చింది ఎంత, మునిగిపోయింది ఎంత, నష్టం వచ్చిందెంత, ఇదంతా ఇచ్చాను. దీనినే వారు విడదీసి, విడదీసి గట్టిగాచెప్పారు. కాబట్టి నేను కాదనేదిమాత్రం ఏమీలేదు. అయితే enquiry కొరకు పాత

వాళ్ళందరిని arrest చేయించమని అన్నారు. అది చట్టము ఒప్పుకొంటుందా, అది సాధ్యమౌతుందా అనేది పరిశీలన చేయాలి. ఆ ఒక్క point లో తప్ప నష్టం వచ్చిందనేది ఒప్పుకొంటున్నాను. ఎప్పుడో 10 ఏళ్ళు, 20 ఏళ్ళుగా వచ్చినవన్నీ ఇప్పుడు మనము ఆ లెక్కలు తనిఖీచేయించి ఇప్పుడు వాళ్ళను arrest చేయడం అనేది legal గా గాని, constitutional గా గాని ఎంతవరకు సరియైన పద్ధతో, ప్రజాభిప్రాయం ఏ విధంగా ఉందో, ఇదంతా జాగ్రత్తగా పరిశీలించవలసి యుంటుంది. అంటే వాళ్ళను ఏదో రక్షించాలనే ఉద్దేశం కాదు. ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. అవన్నీ చూడాలి. తరువాత సుందరయ్యగారు అక్కడంతా నష్టం వచ్చింది, తప్పులు ఉన్నాయి,' మోసంచేశారు, తినిపోయారు అని చెప్పారు. సరే అదంతా జరిగిపోయింది, కాదనడంలేదు. కాని ఇప్పుడు ఏమి చేస్తాము దానిని బాగుపర్చడానికి ? ఈ విషయంలో ఏదైనా సలహాలు వస్తాయేమోనని చూచాను. కాని వారికికూడ నాయంతటి అనుభవమే ఉన్నది; industries వగైరాలలో. ఏదో మేము రాజకీయంగా agitate చేసిన వారమే గాని ఇదివరకు పరిశ్రమలలో నాకు గాని, వారికి గాని అనుభవము లేదు. నాకు ఎంత తెలుసునో, వారికి కూడా అంతే తెలుసును. ఎవరినైన అడిగే తెలుసుకోవాలి. నేను honest గా చెప్పుతున్నాను. నేను ఒక్క point కూడ దాచి పెట్టుకోవాలని లేదు. ఇంకేదైనా మీకు తెలియని విషయాలుంటే, నన్ను అడిగితే నేను చెప్పుతాను నాకు తెలిసినంతవరకు. అందులో దాచిపెట్టుకోవలసిన విషయాలేమి లేవు. ఇప్పుడు నష్టము వచ్చిందాన్ని ఎట్లా సర్దుకొందాము అనే ఆదుర్దా, ఆపేక్ష తప్ప, ఈ property అంతా కాంగ్రెస్ పార్టీదో లేక ప్రభుత్వమువారిదోనని కాదు. I want to take the opposition particularly into confidence. ఇదేదో బజారులో కేకలు పెడితే, ఈ నష్టం తీరుతుందని కాదు. ఎవరి బుర్రకు ఏమి తోస్తుందో, మంచి సలహా ఏమైనా ఇస్తారేమో అనే ఉద్దేశం తప్ప మరేం కాదు. దీంట్లో తప్పులు ఉన్నాయి, లేవని కాదు. ఆ తప్పులు ఎట్లా పోగొట్టాలి, ఏ రకంగా చేస్తే పరిస్థితి బాగుపడుతుంది అనేది ఆలోచించాలి. Constructive గా ఎవరు ఏలాంటి suggestion ఇవ్వలేదు. ప్రభుత్వానికి ఈ సలహా యిస్తున్నాను. ఈ share capital తగ్గించో లేక loan ఇచ్చో ఈ విధంగా ఏదైనా సలహా ఇస్తుందని చూచాను.

శ్రీ పి. సుందరయ్య : ఒక్క రోజే share capital తగ్గించడానికి నేను అంగీకరించను. ఆ విధంగా నేను వెంటనే commit కాదలచుకోలేదు.

Sri. N. Sanjeeva Reddy : That is exactly my difficulty.

శ్రీ పి. సుందరయ్య : దానికి పరీతిగా చెయ్యాలి అనేదానికి ఇంకా ఎక్కువ facts తీసుకొని, ఎక్కువ study చేయకుండానే, వెంటనే constructive suggestions ఇవ్వడం సరికాదు.

శ్రీ యన్. సంజీవరెడ్డి : That is exactly my difficulty also. అదే నేను తేల్చుకోలేకుండా ఉన్నాను. దీనికి ఏమిచేయాలి అని సరియైన సలహాలు ఇచ్చేందుకుగాను, ఒక Advisory Committee వేసుకొందామని అనుకొంటున్నాను. నేను decision తీసుకోలేకపోతున్నాను. Share capital తగ్గించాలని అంటున్నారు. లేకపోతే క్రొత్త capital రాదు, ఎవరూడబ్బుఇవ్వరు. ఇవ్వకపోతే నష్టము ఇట్లాగే జరుగుతూ ఉంటుంది. క్రొత్త share capital కావాలి, లేదా ప్రభుత్వము కొన్నిలక్షలు పెట్టేస్థితిలో ఉండాలి. ఈవిధంగా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కాబట్టి నేనుకూడా మీరుఉన్న ఇబ్బందిలోనే ఉన్నాను. Study చేయడమే కాదు, I want your advice and guidance. ఇక్కడ ఈ అసెంబ్లీలో ఎవరైనా సరియైన సలహాలు ఇస్తారనికూడా నేను అనుకోలేదు. I mean I didn't anticipate, or I didn't expect here and now. అందుకనే ఒక Advisory Committee వేసుకొన్ని, అందులో ఒకరిద్దరిని శాసనసభ్యులను, 4, 5 గురిని industrialists ను, ఇంకా labour కు సంబంధించినవారిని ఒకరిద్దరిని, ఇంకా ఉద్యోగస్థులను కొంతమందిని, వీరందరినికలిపి ఒక Advisory Committee క్రింద వేసుకొని వారిసలహా ననుసరించి చేస్తామనుకొన్నాను. మనచేత సరిపోయ్యేటటువంటివి మనమే సరిచేసుకొంటూ, ఇంకా ఇబ్బందిగా తోచేటటువంటివాటికి కమిటీవేయదలచుకొన్నానని ముందుగానే చెప్పినాను. అంతకుతప్ప నాకేమి తోచలేదు.

ఇక సుందరయ్యగారు బోధన్ Sugar Factory గురించి చెప్పారు. 8 percent బాబూఖాన్‌కు ఇస్తున్నారు, ఇదేమిటి, అన్నారు. construction లో కూడ మనకు shares ఉన్నాయి. ఆ 8 percent లో 2 లక్షలో, 3 లక్షలో 30 లక్షలో Construction Company కి ఇస్తే మనకు ఎన్ని shares వాళ్ళ దాంట్లో ఉన్నాయో అంతభాగము మనకువస్తుంది దాంట్లో. Construction Company లో majority మనదే కాబట్టి ఇదేదో బాబూఖాన్‌కు వ్యక్తిగతంగా ఇస్తున్నాము అని కాదు. అది మాత్రం పొరబాటు. కొద్దిగా అతనికి డబ్బు పోతున్నమాట నిజమే. ఆయన ఎన్నేళ్ళబట్టో అక్కడ ఉంటున్నాడు, ఎప్పటినుంచో పనిచేస్తున్నాడు. ఆయన గడువు 1960 తో ఐపోతుంది. ఆయన ఒకదినం చెప్పినాడు. "ఎక్కడనో బొంబాయిలో docks లో పడిపోయినటువంటి engines అన్నీ, చెడిపోయి, ruin అయిపోయేటటువంటి stage లో నేను interfere అయి Construction Company పెట్టాను. లాభమో నష్టమో ఇన్నాళ్ళు నడిపాను. Insolvency కి పోకుండా ఉపాయంగా నడుపుకొంటూ వచ్చాను, ఈ రెండేళ్లలో నన్ను అవమర్యాద చేస్తే వచ్చిన లాభమేమిటి" అని ఆయన అన్నారు. దానికి నేను బదులుచెప్పాను. "మనకు కావలసిందల్లా కంపెనీ సక్రమంగా నడవాలి, దాని డబ్బు దుర్విని

యోగం కాకూడదు. మన అందరి intention అదేకదా! అంటే supervision effective గా ఉండాలి. న్యాయంగా కూలీలకుగానీ, రైతులకుగాని, agents కు గాని ఇవ్వవలసింది ఇవ్వాలి. అదంతా చూచుకోడానికే కదా నేను అడిగేది. నిన్ను అవమర్యాదపరచాలని గాని లేక ఇంకెవరినో అవమర్యాదపరచాలనికాని కాదు. నీవు మంచివాడవో చెడ్డవాడవో నాకు తెలియదు. I do not want to level baseless charges. కాని అనుమానమేదో దేశంలో ఉన్నది. ఏదో అక్కడ మునిగిపోయింది, లక్షల కొలది నష్టమైపోయిందనే అనుమానము ఉన్నది. ఆ విధంగా బజార్లో అందరు మాట్లాడుకొంటున్నారు, అదికాదు అని చెప్పగలిగే తాహతు నాకులేదు. Because I do not have supervision. ఏదో మా డైరెక్టర్లు ఎప్పుడో ఒకమారుపోయి గంటసేపు అక్కడ కూర్చొని వచ్చినంతమాత్రాన వారికి విషయాలు తెలియడం లేదు, కనుక effective control ప్రభుత్వానికి ఉండేటట్లు మా ఉద్యోగస్థుని ఒకరిని appoint చేస్తే, ఆయనకు authority ఇవ్వడానికి ఒప్పుకొంటావా నీవు, దానికి ఒప్పుకొంటే మాకేమీ ఆక్షేపణలేదు. ఎట్లా డబ్బు ఖర్చు అవుతున్నది, ఎక్కడ ఏమి అవుతూంది. ప్రతిదీ మా ప్రభుత్వ ప్రతినిధిద్వారా జరిగేటట్లు ఉంటే మాకేమి అభ్యంతరంలేదు, Construction Company కి ఇస్తూఉండేటటువంటి percentage కి కాదు మేము భయపడుతూ ఉండేది. దేశంలో ఈ విధంగా అనుమానము ఉంది, ప్రజాభిప్రాయము ఈ రీతిగా ఉన్నది, దానిని కాదనలేని పరిస్థితిలో ఉన్నాము. దాన్ని కాదనేటట్లుగా మేము ఉండాలి కనుక దీనిని మీరు అంగీకరిస్తే మాకేమి ఆక్షేపణలేదని" అన్నాను. 1957 లో ఆయనకు నోటీసు ఇచ్చాము, ఆయన 1958 వరకు ఉంటారు. ఇక one year. ఆయన నాతో వ్యక్తిగతంగా "నేను అంగీకరిస్తానని" అన్నారు. తరువాత Cabinet లో కూడా decision తీసుకొని ఈ విషయం ఆయనకు communicate చేశారు. అంగీకరిస్తాడనే అనుకొంటాను. లేకపోతే, one year notice ఉండనే ఉంది. మన ఉద్యోగస్థులుఅక్కడ ఉంటే, ప్రతి item ఆయన చూచుకొంటూ Government కు వెంటనే రిపోర్టు పంపుతూఉంటే కొద్దిగా బాగుపడుతుందనే ఉద్దేశంతో ఈ విధంగా ఏర్పాటుచేశాము.

తరువాత సిర్ సిల్కు, సిర్పూరు పేపరు గురించి వారుచెప్పారు. అక్కడ మనకు majority shares లేవు. ఎట్లో మారిపోయినాయి అవి. ఆయన దగ్గర నుంచి అల్లాఉద్దీన్ దగ్గరకు మారడం, మళ్ళీ ఆయన దగ్గరనుంచి ఇంకొకరికి మారడం జరిగింది. మొదట బాబూఖాన్ దగ్గరే, Construction Company దగ్గరనే ఉన్నాయి. తరువాత వారికి మార్చినారు. మరల బిర్లాన్ కు మారిపోయినాయి. వారు వచ్చినతరువాత production increase అయిందంటే దానికి మన మిత్రుడు వెంకటస్వామి మాట్లాడుతూ క్రొత్త engine వేసినారుకాబట్టి increase

అయిందని చెప్పారు. కారణము అదే కావచ్చు. అంటే production increase అయింది. అందువల్లనే రు. 39, 40 లక్షలు, దానిని వర్కింగ్ ఆర్డరులో పెట్టుటకు అప్పు తెచ్చినారు. అప్పు తీరకుండా ఉన్నది. డివిడెండ్సు యివ్వలేదు. బిర్లావారు అభివృద్ధి చేయాలనుకుంటే యింకా ఎక్కువ capital పెట్టి ప్రయత్నిస్తే ఎక్కువ లాభం రావచ్చునని నా ఉద్దేశం. ఈరోజులలో షుగర్ మిల్సు, పేపర్ మిల్సులో నష్టంరావడం ఎక్కడావినలేదు. రాజమండ్రి పేపర్ మిల్స్‌లోనే లాభంవస్తోంది. యిక్కడ లాభం రావటం పెద్దవిశేషం కాదు.

వెంకటస్వామిగారు ఒక సలహాయిచ్చారు. సిర్‌సిల్క్, సిర్పూరు మిల్స్ మీద అప్పుగావున్న మొత్తమును షేర్సుక్రింద మార్చి, ఎందుకు మనప్రభుత్వము అందులో మెజారిటీ అనిపించుకోకూడదని అన్నారు. అప్పు రూపముగా వున్న మొత్తము షేర్సుగా మార్చుటకు అంత సులభంగా అవుతుందో లేదో నేను వెంటనే చెప్పజాలను. అది examine చేయుటకు అనువైన పాయింటు. అది examine చేయిస్తాను. ఆవిధంగా convert చేసిన తరువాత majority shares మన వద్ద వున్నప్పుడు యింకా share capital increase చేయడమా, లేక యింకా అదనంగా అప్పు యివ్వడమా అనేది ఆలోచించవలసియుంటుంది.

మెటల్‌వర్క్సు గురించి సుందరయ్యగారు ఈ 'నోట్' లో ఉన్న అంకెలే repeat చేశారు. దానిని ఎట్లా వర్కింగ్ ఆర్డరులో పెట్టవలెననేదే ఒకవిషయం.

అన్నింటి కంటే, సుందరయ్యగారు మాట్లాడుతూ R. T. D. గురించి కొన్ని అంకెలు యిచ్చారు. వారు చెప్పిన ఒకదానితో నేను అంగీకరిస్తాను. ఇందులో రు. 130 లక్షల రూపాయలు వున్నవని, దానితో ప్రభుత్వం రూట్సు ఎందుకు extend చేయకూడదని అన్నారు. ఆ మొత్తం ఎందుకు వున్నదంటే, పదిపండ్ల కొకసారి బస్సులు మార్చుటకు, కొత్తవి కొనుటకు రిజర్వుఫండ్ తీసి వుంచుతున్నారని తెలిసింది. ఆ ప్రకారంగా బస్సులను మార్చి వుంటే యీ మొత్తం వుండేదికాదు. కొన్ని బస్సులు 12, 15 పండ్లుగా తిరుగుతున్నాయి కాబట్టే యిది మిగిలింది. ఇది గాక యింకా 30, 40 లక్షలు వున్నదని చూపించారు. అది amenities కొరకు అనగా బస్‌స్టాండ్సు కొరకు, workers స్కూల్సుకు, మొదలైన సౌకర్యములు కల్పించుటకు తీసివుంచారు. దానిని extention కు, nationalisation కు వాడుకొనుటకు న్యాయంకాదనుకొంటాను. పోతే, ఈ 140 లక్షలు కృష్ణా, గుంటూరు, కర్నూలు మొదలైన జిల్లాలలో అనువైన ప్రాంతాలలో routes-extension కు వాడుకొనుటకు వీలున్నదేమో పరిశీలనచేయాలి. ఇప్పుడు ఆ routes లో బస్సులు ఉన్నవి. వాటి period పూర్తి కాకుండా, వారికి compensation యివ్వకుండా terminate చేయవచ్చునా ? అనేటటువంటి విషయాలు సభ్యుల సలహా దృష్టిలోవుంచుకొని, పరిశీలనచేయమని చెపుతాను.

R. T. D. మీద వచ్చే లాభాన్ని గురించి కొందరు చెప్పారు. మద్రాసు సిటీ సర్వీసుతో మన సిటీ సర్వీసు పోల్చుకొని లాభంలేదు. మద్రాసులో సిటీ సర్వీసుమాత్రమే నేషనలైజ్‌చేశారు. జిల్లాలలో చేయలేదు. ఇక్కడ తెలంగాణా ప్రాంతమంతా nationalisation క్రింద వున్నది. మద్రాసు సిటీ సర్వీసు మీద వచ్చిన ఆదాయంతో వారు ఈ సంవత్సరంలో కొన్ని కొత్తబస్సులు కొంటున్నారు. మద్రాసులో కన్న యిక్కడ సిటీ సర్వీసువల్ల 10 పైసలు పెట్టినా, తక్కువ ఆదాయం వస్తోంది. జిల్లాలలో లాభం వస్తున్నది. దానితో యిక్కడ సిటీలో వస్తున్న నష్టాన్ని పూర్తిచేసుకోవలసివస్తోంది. ఇది పరిశీలన చేయాలి. నేషనలైజేషన్‌కు ఆటంకంగా నేను యీ argument ను build up చేయుటలేదు. Nationalisation is a fundamental thing. ఇది నేను ఉద్యోగ స్థులతో మాట్లాడాను. వారు చెప్పినది తృప్తికరంగా లేదు. నాయక్‌గారు మాట్లాడుతూ కూడ యిక్కడ ఎక్కువ రేట్సు వుండి, మద్రాసుకంటే ఎక్కువ ఆదాయం ఎందుకు రావటంలేదో explain చేయలేదు. ఏదో యిక్కడ (ట్రెజరీ రేటు) 4%, అక్కడ 1⅓% వుందన్నారు. ఏదయినా ఒకటే. ఇక్కడ జీతాలు ఎక్కువ, amenities ఎక్కువ అంటే అది అంత తృప్తికరంగాలేదు. అందుచేత, ఈ పరిస్థితిని పూర్తిగా పరిశీలనచేసి కొద్ది నెలల్లో ఒక decision తీసుకోవాలి. ఆ డబ్బు వాడుకొని యింకా రెండు జిల్లాలకు extend చేయటానికి వీలవుతుం దేమో ఒక కమిటీనైనా వేసిచూస్తాము. We shall take some decision about it.

భానోజీరావుగారు మాట్లాడుతూ, జియలాజికల్ సర్వేకి, మహదేవన్ గారితో ఒక కమిటీని వేయమన్నారు. ఈ బాధ్యత కేంద్రప్రభుత్వానిది. మనది కాదు. కేంద్రప్రభుత్వము చేయవలసినదానికి మనము డబ్బు ఖర్చు ఎందుకు చేయాలి ? కేంద్రప్రభుత్వముపై వత్తిడి తెచ్చి వారిచేత యీ పని చేయించు కొనుటకు ప్రయత్నం చేయాలి. మహదేవన్‌గారితో ఒక కమిటీని వేసి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆ సర్వేపని చేయించుకొనుటకు ప్రయత్నం చేస్తే బాగుం టుంది.

భానోజీరావుగారు పరిశ్రమల గురించి ఒక విషయంమాత్రం realisticగా చెప్పారు. "Without going into the history let us rectify it," అన్నట్లుగా చెప్పారు. పరిశ్రమలయొక్క వెనకటి చరిత్రలోకి, పుట్టుపూర్వోత్తరాలలోకి వెళ్ళకుండా, వాటియొక్క ప్రస్తుత పరిస్థితిని అవగాహన చేసుకొని ముందు ఏ విధముగా అభివృద్ధి చేయవలెనో ఆలోచించవలెనని వారు సలహాయిచ్చారు. ఈ పరిశ్రమలలోని అవకతవకలకు కారకులెవరు, ఎవరిని అరెస్టుచేయాలి, ఎవరిని జైలుకు పంపాలి, అనే తర్జన భర్జనలలోకి పోకుండా, వాటిని అభివృద్ధి చేసే మార్గం ఆలోచించమన్నారు. నిజంగా ఆయన realist. వట్టి రాజకీయవేత్త

కాదు. ప్రపంచ అనుభవం కలిగినవారు. ఏ విధంగా బాగుచేసుకోవలెనో ఆలోచించాలని వారు చెప్పారు.

నరసింహామూర్తిగారు కోనసీమ పీచును గురించి మాట్లాడినారు. వెంకటరావుగారుకూడ పలుమారులు మాట్లాడుతూ వుంటారు. ఇది కొత్త విషయం కాదు. Cottage Industries అక్కడక్కడా ఏర్పడినాయి. Fail అయినవని వెంకటరావుగారు చెపుతున్నారు. ఎందుకనో, ఏ లోపాలున్నవో చూడాలి.

అంజయ్యగారు మాట్లాడుతూ, పూర్వం Industrialists అంతా "Ministers are in our pockets" అని అనుకునే వారని చెప్పారు. అంత సులభంగా ఎట్లా అనుకునేవార్లో, Ministers వారి pockets లోకి ఎట్లా పోయేవారో చాలా ఆశ్చర్యం. దీనికి ఏమి సమాధానం చెప్పాలి ? డబ్బుకు అంత వెలవుందని అనుకోలేదు. ఏదైనా యింకా నాలుగు కారులు ఎక్కువ పెట్టుకోవచ్చును. డబ్బుతో అందరినీ జేబులో వేసుకుంటారని, అది అంత సులభము అనుకొనుట పొరపాటు. ఇప్పుడు అలాంటి పొరపాట్లు జరగవని చెపుతున్నాను. వారిని ఉపయోగించుకొని మనం పరిశ్రమలను బాగుచేసుకోటానికి వీలుంటే వాళ్లను ఉంచుకొందాము. లేకపోతే పొమ్మందాము; పోతారు. మనం ఆంధ్రదేశాన్ని బిర్లావారికి దత్తత ఇచ్చినామా ? ప్రజలను ఇండస్ట్రీస్‌ను వారికి దత్తత ఇచ్చినామా ? వారు బాగుచేస్తారనే ఉద్దేశంతో 3,4 సంవత్సరాల క్రితం వారిని ఆహ్వానించి ఇచ్చినాము.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసీపట్నం-జనరల్) : కేరళలో కూడ, మొన్న బిర్లావారిని ఆహ్వానం చేసినట్లు విన్నాము. ఎంతవరకు నిజం ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఎవరైనా అహ్వానించవచ్చు. అందులో తప్పేమీ లేదు. కేరళలోనూ ఆహ్వానించవచ్చు. వారు కూడా ఆహ్వానించారు. మాట్లాడుతున్నారు. పరిశ్రమలు పెట్టమన్నారు. అందులో ఏమీ తప్పులేదు. అంతటితోనే ఎవరూ, ఎవరి జేబులోకి పోయేది లేదు. వారిద్వారా మన పరిశ్రమలు బాగుపడేటట్లుగా వారిని ఉపయోగించు కొందాము. లేదా వారు వచ్చి దోచుకొంటున్నారని నిజంగా ప్రజలలో అభిప్రాయం ఏర్పడితే, పొమ్మందాం. వారు వస్తూనే ఎవరి జేబుల్లోకో పోయినారనిగాని, వారు వస్తూనే బద్ధవైరులై దోచుకు పోవటానికి వచ్చారనిగాని అనుకోవటం, యీ రెండూ మంచిదికాదు. వచ్చినంతమాత్రాన్నే "బిర్లాలు వచ్చారు, దోచుకుపోయారు" అనేది తప్పు. వస్తూనే వాళ్ళ జేబుల్లోకి పోయారని అనుకోవటమూ తప్పు. ఫెర్టిలైజర్ ఫ్యాక్టరో, ఏదో ఒక పరిశ్రమ పెట్టవలసిందిగా నేను అందరికీ అపీల్ చేస్తున్నాను కదా. ఎవరైనా పరిశ్రమలు పెట్టగలిగినవారు రావచ్చు. తప్పేమీలేదు. బిర్లా లాంటివారు, ధనవంతులు ఎవరైనా వస్తే, కేరళలో వారిని ఆహ్వానించినట్లు

మనమూ ఆహ్వానించవచ్చు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమలు అభివృద్ధి అయితే తప్ప లాభంలేదు.

తరువాత, అంజయ్యగారు తాజ్ గ్లాస్ ఫ్యాక్టరీగురించి చెప్పారు. నా కన్నా వారికి ఆ ఫ్యాక్టరీగురించి బాగా అనుభవం ఉన్నది. వారికి ఇప్పుడు ఇక్కడ సమాధానం చెప్పటంకన్నా, వారు నన్ను కాన్‌స్టాంట్‌గా మీట్ అవుతుంటారు కాబట్టి, ఎట్లా చేస్తే ఇంకా అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందో నిదానంగా మాట్లాడుకోవచ్చును. అందుకు వారు సూచనలు ఇవ్వవచ్చును. రత్నసభాపతిగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. ఎవరో రామగోపాలరెడ్డి రెండున్నర లక్షలు తిన్నారన్నారు. ఆ కేసును ఎందుకు విత్‌డ్రా చేసుకొన్నారని, వారు అడిగారు. మొదట వారు అడిగారు. తర్వాత అదే సుందరయ్యగారు రిపీట్ చేశారనుకోండి. నాకు ఇది తెలియదు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌లో ఇందుకు సంబంధించిన విషయాలున్నాయేమో, ఫైల్సన్నీ వెతకమన్నాను. ఎక్కడైనా ఉన్నదేమో చూడమని ప్రొద్దున్నే ఫోన్‌చేశాను. వారు "ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు ఇది సంబంధంలేదు" అన్నారు. పోనీ; హోమ్ డిపార్టుమెంటులో అయినా ఉంటుంది, వెతకండి ఎక్కడుందో, అన్నాను. సభ్యులు చెప్పింది నిజమే. అయితే వారు రెండున్నర లక్షలు తిన్నారో లేదో, అది నిజమో కాదో, నాకు తెలియదు. Don't commit me to that. వారిపైన ఎవరో కంప్లయింట్ చేశారు, కేసు పెట్టారు. ఎవరో మిస్టర్ యక్స్ "ఇతను దుర్మార్గం చేశాడు" అని కంప్లయింట్ చేశారు. మిస్టర్ వై, జడ్ సాక్షులు. ఏంరాజీపడ్డారో ఏమో, అందరూ తిరిగిపోయారు. వాళ్ళమధ్య ఏంజరిగిందో ఏమో, కంప్లయినెంట్, సాక్షులు అందరూకూడ "కాదది, ఆయన ధర్మాత్ముడు, సత్యహరిశ్చంద్రుడు, పూజ్యుడు" అని అంటే, ప్రభుత్వం మధ్యలో ఏమిచేయాలి ? మమ్మల్ని అలాంటి హెల్ప్‌లెస్ పొజిషన్‌లో పెట్టారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కోర్టులున్నాయికదా, సాక్ష్యములేకపోతే కోర్టులే కొట్టేస్తాయి. ప్రభుత్వమే కేసు ఎందుకు విత్‌డ్రా చేసింది ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఇది కంప్లయినెంట్ కూడ కాదని అంటున్నాడు. సంజీవరెడ్డి వెంకటేశ్వర్లుని తన్నాడు అని ఒకరు కేసు పెడతారు. కాని వెంకటేశ్వర్లే తన్నలేదని చెబుతాడు. అప్పుడు కోర్టుకు ఎట్లా వెళ్లేది ? కోర్టులో ఏమని చెప్పేది ?

శ్రీ బి. రత్నసభాపతి : కంప్లయింట్ చేసింది ప్రభుత్వము. ప్రాసిక్యూషన్ లాన్‌చేసింది ప్రభుత్వము. అక్కడనుండి కోర్టుకుపోయింది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నాకు తెలిసిన ఇన్‌ఫర్మేషన్ చెబుతున్నాను. ఇంతకన్నా ఎక్కువ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే తర్వాత అడగండి. నేను ఇప్పుడే

ఇన్‌ఫర్మేషన్ తెప్పించాను. ఏంజరిగిందో ఏమిటో ఇంకా నాకు తెలియలేదు. దీనికి సంబంధించిన విషయాలు వెతకమని హోమ్ డిపార్టుమెంటుకు తెలియజేశాను. ఇప్పుడు నా వద్ద ఉన్న ఇన్‌ఫర్మేషన్ బట్టి చెబుతున్నాను. ఇంకా ఎక్కువ అడిగితే నా వద్దరలేదు. అంతకన్నా ఇంకా ఇన్‌ఫర్మేషన్ కావాలంటే తర్వాత షార్ట్ నోటీస్ క్వశ్చన్ వేసి అడగండి. ఇంకా ఇన్‌ఫర్మేషన్ తెప్పించి ఇస్తాను. మీకేదైనా కావాలంటే నాకు చెప్పండి. ఈ విధంగా జరుగుతోందని నాకు తెల్పండి. I am prepared to take it. ఈ విషయంలో నాకేమీ ఆక్షేపణ లేదని చెప్పాను. నిదానంగా ఏ డిపార్టుమెంటులో ఉన్నదో తెలుసుకొని ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తా. మీతోపాటు నేను తెలుసుకొంటాను.

మగవాళ్లు కొంచెం కఠినంగా మాట్లాడుతారు, ఆడవారు కుసుమంగా, కోమలంగా మాట్లాడి మంచి సలహాలు ఇస్తారని అనుకొంటూ, ఆడవాళ్ళు మాట్లాడితే జాగ్రత్తగా వింటూఉండేవాడిని. సీతాకుమారిగారు, శాంతాబాయి గారు మొదలైనవారందరూ చక్కగామాట్లాడారు. స్పీకరుగారు వారికి చాలా టైము ఇస్తారు. కాని వారు పుచ్చుకోరు. వారు చెప్పగలిగిన రెండువిషయాలు చెప్పి కూర్చుంటారు. అదే స్పీకరుగారికున్న ఇబ్బంది. వారికి టైము ఇస్తాము, చెప్పండని అంటే, వారు రెండు నిమిషాలే చెప్పి కూర్చుంటారు. అంటే తుది పాయింట్ చెబుతున్నారన్నమాట. ఆడవాళ్లు టైమ్‌వేస్టు చేయరు. ఆడవాళ్లకు చాలా జాగ్రత్త. మాట్లాడటము కూడా జాగ్రత్తగా మాట్లాడినారు. వారు జాగ్రత్త మనుష్యులు.

"ఇన్నాళ్ళురాక, యీనాడు కుసుం గజపతిరాజుగారు వచ్చారు, నేనెంత అదృష్టవంతుణ్ణి" అని అనుకొన్నా. వారు యీనాడు రావటం నా అదృష్టం అనుకొన్నా. వారు రావటమేకాదు, మాట్లాడనుకూడ మాట్లాడారు. ఇంకా అదృష్టమనుకొన్నాను. "ప్రభుత్వానికి ఇంత వెల, 4అణాల వెల" అంటూ ఏదో చెప్పారువారు. నేను వెనక్కితిరిగి చూసుకొన్నా. "2 1 4 మంది మా పార్టీలో ఉన్నామే. (యీ ప్రభుత్వానికి నాలుగణాల వెల కూడా లేదట !) మేము నాలుగణాలకు ఎప్పుడు దిగితిమా" అని ఆలోచిస్తున్నా. ప్రొద్దుటినుంచీ ఆలోచిస్తున్నా. ఎప్పటినుంచి తగ్గిందిది ? వారు వచ్చినప్పటినుంచి తగ్గిందా ? ముందేతగ్గిందా ? అని ఆలోచిస్తున్నాను. మగవాళ్ళకు కొంచెం పిచ్చిఉంటుంది, ఆడవాళ్ళకు బాగా తెలివి ఉంటుంది, అనుకొన్నాను. ఏమైనా వారు వచ్చి సలహా ఇచ్చారు. నేను సంతోషపడ్డాను. వారు చక్కగా మాట్లాడారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, సార్, మగవాళ్ళకు పిచ్చిఉంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. తమరు కూడా అంగీకరిస్తారా ? అది ఆర్డర్‌లో ఉందని. తమరు అభిప్రాయపడు

తున్నారా ? అదిలేదని నేను అభిప్రాయపడుతున్నాను. అందుచేత అది విత్‌డ్రా చేసుకోవాలని వారిని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : పాయింట్ అఫ్ ఆర్డర్ ఇందులో ఏమీలేదు. ఇది ఒక రిమార్కు. ఐనప్పటికి, చాలామంది మగవాళ్ళకు పిచ్చివుందని నాకూ తెలుసు. (నవ్వు)

రెవిన్యూ మంత్రి (శ్రీ కె. వెంకటరావు) : ఈ హౌస్‌లో మగవాళ్ళందరికీ శ్రీరామమూర్తిగారు ప్రతినిధులాఏమిటి ? (నవ్వు)

శ్రీ బి. శ్రీరామమూర్తి : చాలామంది మగవాళ్ళకు పిచ్చిఉన్నదని తమకు తెలుసునన్నారు. ఇప్పుడు మాకు ఆ విషయం మొదటిసారిగా తెలుసుకోవటానికి అవకాశం కలిగిందని నేను అభిప్రాయపడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చాలామందికి ఉన్నది. కాని ఇక్కడమాత్రం మన కంతా ఎగ్‌జంప్షన్. మనకెవ్వరికీ పిచ్చిలేదు. (నవ్వు)

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నేను చాలా సంతోషపడ్డాను. ఇవాళ కుసుం గజపతిరాజుగారు రావటం, మాట్లాటము చాలా సంతోషము. వారు ప్రతి సెషన్‌కు ఒకటి రెండు రోజులైనా వచ్చి వెడతారని ఆశిస్తున్నాను. వారు వచ్చేదానికి వారి సోషలిస్టు పార్టీవారు ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను.

ఈ డిమాండ్లమీద చాలామంది మాట్లాడారు. సంతోషం. శాంతాబాయి గారు కాటేజ్ ఇండస్ట్రీస్ కావాలని హిందీలో మాట్లాడారు. వారుఅన్ని భాష లలో మాట్లాడగలరు. కాని మేము ఇంగ్లీషులోనో, తెలుగులోనో బదులు చెప్పగలము. వారు ఇండస్ట్రీస్ మంజూరు చేయమన్నారు. "జరూర్ మంజూర్ కరూంగా" అని హిందీలో వారికి జవాబు చెబుతున్నా. వారు ఒక స్కీము ఇవ్వాలి, "మేము ఇంతమంది ఆడవాళ్ళము ఉన్నాము, ఇక్కడ యీ కాటేజ్ ఇండస్ట్రీస్ పెడుతున్నాము. మీరు ఇంత ఇవ్వండి" అని అడిగితే ఆ స్కీమును తప్పకుండా ఎగ్జామిన్ చేయించి మీరు పెట్టిన స్కీముకు బడ్జెటులో డబ్బు లేకపోయినా, శాంక్షన్ చేయిస్తానని మాత్రం చెబుతున్నాను.

ఇంక నేను ఎక్కువకాలం తీసుకోదలచలేదు. నిన్న ఒక నోట్ నేను మీకు ఇవ్వనట్లయితే, ఇప్పుడు అందులో ఉన్నదంతా రిపీట్ చేయవలసివచ్చేది. పర్పస్‌లెస్‌గా టైము వేస్ట్ చేయడ మెందుకని నిన్న నోట్ మీకు అంద జేశాను. ఇంకా మీకు ఎడిషనల్ ఇన్‌ఫర్మేషన్ కావాలంటే మీరు నన్ను ఎప్పుడైనా అడగవచ్చు. నా దగ్గరకు రండి. నాకు కో-ఆపరేషన్ ఇవ్వండి. ఏవైనా లోపాలు జరుగుతూంటే, నా వద్దకు వచ్చి చెప్పండి. లోపాలు చెప్ప టమే కాదు. ఇంకా వాటిని బెటర్ లైన్స్‌లో పెట్టేదానికికూడా మీరు సూచ

నలు చేయవచ్చు. మీరెవరయినా నా దగ్గరకు వస్తే, మీ సహకారం స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నాను. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, యీ ఇండస్ట్రీస్ ఒక డిఫికల్టు సబ్జక్ట్ అని మాత్రమే చెబుతున్నాను. ఇదివరకు నేను మద్రాసు రాష్ట్రంలోను, ఆంధ్రరాష్ట్రంలోను ప్రొహిబిషన్ మొదలుకొని హోమ్ పి. డబ్ల్యు. డి. వగైరా అన్నీ తీసుకొని పనిచేశాను. కాని ఇండస్ట్రీస్ డిపార్టు మెంటు అంత సులభమైనదికాదని తెలుస్తోంది. ఇది టాకిల్ చేయవలసిన సబ్జక్ట్. ఇది కష్టమైన సబ్జక్టుకాబట్టే, దీనికొరకు ఎక్కువకాలం వినియోగించాలని నా ఉద్దేశం. సత్యనారాయణగారు మాట్లాడుతూ, "ఇండస్ట్రీస్‌కు ప్రత్యేకమంత్రి ఉంటే బాగుండేది. అది చీఫ్‌మినిస్టర్ తీసుకోకుండా ఉంటే బాగుండేది" అని అన్నారు. కాని దీనిని నేను తీసుకోవటం మంచిదేనని ఢిల్లీలోనిమినిస్టర్స్ కూడా భావించారు. కాని యీ రెండింటిలో ఏది మంచిదో నాకు తెలియటం లేదు. వారు మంచిది అంటే పుచ్చుకొన్నాను. ఇప్పుడు మీరు కాదంటే, ఇంకొకరి కిద్దామని ఆలోచిస్తున్నాను. ఎవరికిద్దామన్నా, ప్రతి మినిస్టర్‌కు చాలా పోర్ట్ ఫోలియోస్ ఉన్నాయి. ప్రతి మినిస్టరుపైన ఎక్కువ బర్డెనే ఉంది.

శ్రీ కె. యల్. నరసింహారావు : సంజీవయ్యగారికి, రంగారెడ్డిగారికి తక్కువ ఉన్నాయండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : వారికీ చాలానే ఉన్నాయి. సంజీవయ్యగారికి లేబర్ ఉన్నది. లేబర్ మినిస్టర్‌కు మీరు పని ఇస్తారు కదా. మీరు అనుకోవాలె గాని, లేబర్ మినిస్టర్‌కు ఊపిరి ఆడనిస్తారా ? అంతగా కాకపోతే ఇంకా ఓ నలుగురు మంత్రులను తీసుకొందాము (నవ్వు) నలుగురు కాకపోతే ఓ 20 మందిని వేసుకొందాము, తప్పులేదు. (నవ్వు)

కాని ఇప్పుడలాంటి ఇబ్బంది ఏమీ కలుగలేదు. ఇప్పుడు వారిని వేసుకో నందువల్ల ఏమీ ఇబ్బంది కలుగలేదు.

ఈనాడు చాలా బేలెన్స్‌డ్ స్పీచెస్ జరిగాయి. అందరికీ అభినందనలు. శాసన సభ్యులంతాకూడా నన్ను పలుమార్లు కలుసుకొని తమ సలహాలు చెప్ప వచ్చు. లోపాలు తెలియజేయవచ్చు. ఎవరయినా, యీ శాసనసభలోనే, డిమాండ్ల సందర్భంలోనే మాట్లాడాలని కాకుండా, తోచిన సలహాలు నాకు తెలియజేయండి. దయచేసి ఆ విధంగా నాకు తెలియజేస్తూంటే మరీమరీ థాంక్స్ చెబుతాను. అందరు తగిన సూచనలు అందజేసినందుకు అభినంద నలు తెలయజేస్తున్నాను. వారందరూ యీ కట్‌మోషన్స్‌ను విత్‌డ్రాచేసుకొని యీ డిమాండ్లను ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

గరివిడిగనులవారికి Special train ప్రతిరోజూ కావాలన్నారు. 30వాగన్ల కంటె ఎక్కువివ్వలేమని భారత ప్రభుత్వంవారన్నారు. ఆజూయాబై వేల టన్నులు

రైల్వే yards దగ్గర వుందనీ ఇంకా mines దగ్గర ఎంతో వుందనీ అదంతా clear up అయితే తప్ప మేమీ పని చేయలేమని వాళ్ళ contention. అందువల్లనే ఈ mines మూశారు. Latest భోగట్టా కూడా అంతే. పనివారింకా strike లోనే వున్నారు. కంపెనీవారు మాత్రం యేదో compensation యిస్తున్నారు. వాగన్ల సరఫరా ఎక్కువచేసే వీలు భారత ప్రభుత్వంవారికుందో లేదో చెప్పలేను! కంపెనీవారు మాత్రం labour కు compensation చెల్లిస్తున్నారు. పరిస్థితి ఈ రకంగా వుంది. ఇంతకంటె better information లేదు.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To criticise the failure of the Government to start new Industries in the Public Sector to industrialise Andhra Pradesh and also their action in handing over the existing Industries to the Private Management of the Capitalists.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To criticise the delay made by the Government to implement the terms of the conciliation regarding the dispute between the porcelain factory workers and the managements in Nellore district and in respect of the enhancement of the salaries of the labourers.

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To constitute State Trading Corporation to trade with other States or Countries in the products of this State which are now being sent by individuals.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To criticise the failure of the Government to take action on the petitions submitted by the Union against the removal of the

labourers working from the beginning at the Cement factory, Macherla and replacement of them by new workers.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To discuss the failure of the Government to amend the Act suitably so as to ensure quick settlement of disputes between the labour and the managements.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To discuss the maintenance of the technical experts for each and every concern of Industry.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To know the fuller details of the loans and subsidies given to the Cottage Industries and Medium Industries and other Industries.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise Government on its policy of affording huge loans to private industrialists at cheap rate of interest.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise the Industrial policy of the Government.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To criticise Government on its failure to nationalise the Bodhan Sugar Factory in which Government have 75% shares.)

The motion was negatived.

Sri V. B. Raju: Mr. Speaker, Sir, before the cut motions are put to vote, I suggest that the Chair may ask the members who have moved the cut motions whether they are prepared to withdraw and they can seek permission of the House to withdraw. I think that proposition may have to be put to the House first.

Mr. Speaker: I am not asking, because I am sure they are not withdrawing. If they get up and seek permission of the House for withdrawl, I have no objection. But they must get up.

Sri B. Ratnasabhapathy: I demand a division, Sir

The House then divided:

Ayes: 36; Noes: 96;

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To impress upon the Government to start a Cement factory at Vijayapuri, in the public sector.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To discuss the failure of the Government to take steps to start a Cigarette factory in the State.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for
Industries by Rs. 100

(To discuss the failure of the Government to take steps to start a Fertiliser factory in the State.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise Government's policy.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To discuss :

(1) The wrong industrial policy of handing over Government concerns to private management and the mismanagement of Government Industries, and

(2) Failure of Government to follow a policy of rapid industrialisation of Andhra Pradesh.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,63,49,200 for Industries by Rs. 100

(To criticise the practice of the Maistries of the Cement Factory, Macherla, not to maintain the muster rolls for labourers and also their failure to recognise seniority.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,63,49,200 under Demand No. XXIII - Industries."

The motion was adopted.

DEMAND NO. XXXIV - Road Transport Dept. — Rs. 1,85,37,500

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To criticise Government policy.)

The motion was negatived.

Mr. Speaker: The question is :

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To criticise Government in giving preferential treatment to some with regard to the issue of Bus Routes.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to increase the number of the State Buses.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss the inconvenience suffered by the passengers for want of proper seating arrangements in buses.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to take steps to entrust the Road Transport in Andhra area to a Transport Corporation formed with the share capital contributed by the bus owners and the Government jointly.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to raise the number of buses from Guntur, Narasaraopet & Vinukonda to Nagarjunasagar and from there to the said places in spite of the severe inadequacy felt with the increase of traffic on account of the construction of Nagarjunasagar.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to take any action on the petitions submitted regarding the inconvenience suffered by the public as a night halt for the buses between Vinukonda and Nagar-

juna-Konda and between Vinukonda and Nagarjuna-sagar are at the same place.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to provide more facilities for travel by increasing the number of buses between Macherla and Nagarjunasagar.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to sanction a new bus route between Macherla and Nagarjunakonda and run buses to provide better facilities of travel for the passengers.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the working of the Road Transport Department and the failure of the Government to nationalise the same throughout the State.

The motion was negatived.

Sri K. L. Narasimha Rao: I demand a division, Sir.

The House then divided:

Ayes: 36. Noes: 100.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to extend the Huzurnagar-Lingagiri bus service upto Yathavakilla.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 1,85,37,500 for
R. T. D. by Rs. 100

(To discuss the failure of the Government to increase the number of R. T. D. Buses in Nalgonda District, to nationalise the R.T.D. and the failure of the R. T. D. to introduce new bus routes in Telangana.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss (1) wastage and management of Road Transport Department in Andhra Pradesh (2) Not nationalising Road Transport in Andhra Region.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss Government's failure to construct a road linking up Gurla-Kalavacharla, Kotagandredu and Garikavalasa villages in Vizayanagaram taluq of Vizag District.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,85,37,500 for R. T. D. by Rs. 100

(To discuss Government's failure to construct a road from Lakkavarapukota to Alamanda in Srungavarapukota taluk, Vizag District via. Kotyada village.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,85,37,500 under Demand No. XXXIV — R.T.D."

The motion was adopted.

DEMAND No. X L — Capital Outlay on Industrial Development — Rs. 2,09,08,800

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,09,08,800 for Capital Outlay on Industrial Development by Rs. 100

(To impress upon the State Government to encourage certain industries where there is a possibility by giving to public sector a guarantee of certain percentage of Dividend and also providing adequate checking of the working.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 2,09,08,800 for
Capital Outlay on Industrial Development by Rs. 100

(To impress upon the Government to start a Cement Factory at Viziapuri in Public Sector with the permission of the Government of India.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 2,09,08,800 under Demand No. XL - Capital outlay and Industrial Development."

The motion was adopted.

DEMAND No. XLIV —Other State Works — Rs. 69,08,000

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 69,08,000 for
other State Works by Rs. 100

(To impress upon the Government to undertake the manufacture of at least 500 Telugu Typewriters in this year.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 69,08,000 under Demand No. XLIV - Other State Works."

The motion was adopted.

DEMAND NO. XLV — R. T. D. — Rs. 40,60,500

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 40,60,500 for
R. T. D. by Rs. 100

(To discuss the need for enough buses for transport of passengers in Telangana area and necessary facilities for the passengers.)

The motion was negatived.

Mr. Speaker: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 40,60,500 under Demand No. XLV-Road Transport Department."

The motion was adopted.

Mr. Speaker: The House now stands adjourned till 8-30 A.M., Saturday, the 27th July 1957.

The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 27th July 1957.